26-10Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 266, పేజీలు : 10+6 వెల : 6.50

మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు..

5లో

సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

ఎరువుల సబ్సిడీకి 22,303 కోట్లు

కేంద్ర కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25: ప్రధాని మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రివర్గం ఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో రైతులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో రబీ సీజన్‌లో రైతులకు చేకూర్చాల్సిన లబ్ధిపై మంత్రులు చర్చించారు. అనంతరం కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. ఇందులో రైతులకు ఏకంగా రూ.22,303 కోట్ల మేర ప్రయోజనం కల్పించే నిర్ణయం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులు సరసమైన ధరలకు నేల పోషకాలను పొందేలా చేయడం కోసం ప్రస్తుత రబీ సీజన్‌లో పి అండ్ కె ఎరువులపై రూ.22,303 కోట్ల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. రబీ పంట సీజన్‌లో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి వివిధ పోషకాల కోసం పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో డి అమ్మోనియం ఫాస్ఫేట్ పాత ధర రూ.1,350 చొప్పున విక్రయించబడుతుందని, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ధర తగ్గుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న కరవు పరిస్థితులు, రబీ సీజన్‌లో పంటవేసే పరిస్థితులు, ఇతర అంశాల్ని దృష్టిలోఉంచుకుని కేంద్రం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో అయిదు రాష్ట్రాలఎన్నికలు, వచ్చేఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో కేంద్రం రైతులకు సంబంధించి ఈ మధ్య వరుసగా కీలక నిర్ణయాలు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది.

నగరాలు, పట్టణాలకు మహార్దశ

● విశాఖతోపాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ● అందమైన పట్టణాలకు చిరునామా మన రాష్ట్రం ● సమస్యలకు సత్వర పరిష్కారం: సిఎం జగన్

విజయవాడ.అక్టోబరు 25.ప్రభాతవార్తప్రతినిధి: ఎపి అంటేనే అందమై నగరాలు,పట్టణాలకు నిలయంగా రాష్ట్రాన్నితీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.పర్యాటకులను ఆకర్షించే దిశలో ఆధ్యాత్మిక,చారిత్రక,పర్యావరణ విశిష్టత ఉన్న నదీ, సముద్రతీర నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై నిర్మాణాత్మక వ్యవస్ధ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందు కోసం సిఎం ఎంఎస్(ఎపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమల్లోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగరాల,పట్టణాల అభివృద్ధిలో భాగంగా ప్రతి అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటున్నామన్నారు. పర్యాటక అవసరతలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రోప్‌వేలు ఇతర యువతను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

విశాఖతో పాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను అందుబాటులోకి వస్తుందన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి,తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తిదృష్టి పెట్టాలన్నారు. నాడు,నేడు పదకం కింద మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రోడ్లు నిర్మాణం, మరమ్మత్తులు,నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు.విశాఖ మేట్రో పాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ,విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగనో మ్మహనరెడ్డి ఆదేశించారు.నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ద పెట్టాలన్నారు.పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్ద బడాలన్నారు. సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి పట్టణం, నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలక సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు ఆదేశాలుజారీ చేసారు.

ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంత ≫2

న్యాయాన్ని నిర్బంధించారు..

ఈ పోరాటం నా ఒక్కరిదేకాదు.. అందరిదీ

'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి

అగరాలనుండి 'నిజం గెలవాలి' కార్యక్రమం షురూ

చంద్రగిరి, అక్టోబరు 25 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్భంధించారంటూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి దుయ్యబట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరశిస్తూ తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద బుధవారం ఆమె నిర్వహించిన నిజం గెలవాలి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలు మాట్లాడడానికి రాలేదన్నారు. నిజం గెలవాలనే పోరాటం నాఒక్కరిదే కాదనీ, మనందరిదీ అన్నారు. ఈ పోరాటం మన రాష్ట్రం కోసం, మన కోసం, మన బిడ్డల కోసం, మన భావితరాల కోసమన డంతో మహిళల నుండి విశేష స్పందన లభించింది. ఎన్టీఆర్ అంటేనే క్రమశిక్షణ, నీతి నిజాయితీ, ప్రజల్లో దేవుడని గుర్తుకొస్తుందన్నారు. ఆయన అందించిన ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టును నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 3 వేల మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిరుపతిలో వరదల సమయంలో బాధిత 49 కుటుంబాలకు నిత్యవసరాలతో పాటు, లక్ష రూపాయలు వంతున చెక్‌లు ట్రస్ట్ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకనే చంద్రబాబును అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్భంధించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా దెబ్బతీయాలని చూస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వానికి తెలియడంలేదు చంద్రబాబు చాలా దృఢమైన మనస్సుతో ప్రజా శ్రేయస్సు కోసం మళ్లీ మన ముందుకు వస్తారని అన్నారు. క్యాడర్‌ను ఛిన్నాభిన్నం చేయాలనుకున్నారని ఎద్దేవా చేశారు.

ఎవరిపై ఎన్నికేసులుపెట్టినా, ఎంతమందిని జైలుకు పంపినా ఇకపై పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. పుంగనూరులో టిడిపి కార్యకర్తలు శ్రీకాకుళం నుండి చేపట్టిన సైకిల్ యాత్రను అడ్డుకుంటూ పార్టీ జెండాను, పసుపు చొక్కానుచించి వేయడం దారుణమన్నారు. అయితే చించిన వారికి తెలియదు టిడిపి కార్యకర్తలు ఎగసిపడే ఉత్సాహంతోమరింత ముందుగులు వేస్తారని అన్నారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రపంచ స్థాయిలో గుర్తించబడి గర్వకారణంగా నిలించిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి, హత్యలు, రేప్‌లు, పోలీసు కేసులు తప్ప మరేమీ లేవన్నారు. మహిళలకు రక్షణ కరువైయ్యిందనీ, మహిళలు రోడ్డుపై నడిచేందుకు సైతం భయపడుతున్నట్లు తెలిపారు. పుంగనూరులో రైతుల సమస్యలను ప్రశ్నిస్తే చంద్రబాబుపై హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమన్నారు. భారతదేశం అంటే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజాస్వామ్య దేశమనీ, మనకు మాట్లాడే హక్కు, నడిచే హక్కు, వ్రాసే హక్కు, రక్షణ హక్కులను గుర్తు చేయడంతో ప్రజలనుండి విశేష స్పందన లభించింది.

తెలుగువారంటే పౌరుషమని ఎన్టీఆర్ మనకు నేర్పించారనీ, ఈ ప్రభుత్వానికి ఆ గర్వం రుచి చూపిద్దామంటూ పిలుపునిచ్చారు. నిజం గెలవాలి, నిజమే గెలవాలీ అనే నినాదానికి క్యాడర్ నుండి విశేష స్పందన లభించింది. ఒకదశలో ఆమె మాట్లాడుతూ నారావారిపల్లిలోని ఇంటికివచ్చిన తనకు తమ కుటుంబంతో కలసి గడిపిన రోజులు గుర్తుకు వచ్చాయని అనడంతో కార్యక్ర ≫2

నాలుగున్నరేళ్లలో అసాధారణ అభివృద్ధి

అభివృద్ధి

మంత్రులు అంబటి, తానేటి వనిత

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల దాటిన సందర్భంలో ఏ రాష్ట్రంలో జరగనటు వంటి అభివృద్ధి గత నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, హోంశాఖా మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జలవనరుల మంత్రి అంబటి రాంబాబుతో కలిసి హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవనరులశాఖా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నాడు-నేడు కింద పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకునే స్కూల్స్‌ను అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదాఅని ప్రజలఆరోగ్యం కోసం వెల్‌నెస్ సెంటర్స్ నిర్మించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం అభివృద్ధి కాదా అని విమర్శించే వాళ్లను ప్రశ్నిస్తున్నా అని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్షతో, తమ పిల్లలను కూలి పనులకు కాకుండా స్కూల్స్‌కి ≫2

దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలలో ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరం దృశ్యం

రక్తమోడిన దేవరగట్టు

రింగు కర్రల సమరంలో ముగ్గురు మృతి, 84 మందికి గాయాలు

ఆలూరు/హొళగుంద,అక్టోబరు 25,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం పరిధిలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆదినుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా.. ఉత్కంఠ భరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాల మల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపు అనంతరం జైత్రయాత్ర సింహాసనం కట్టవద్ద కాస్తు రింగుకర్రలు,దివిటీలతో ఒకరినొకరు కొట్టుకున్న భక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడి నుండి బన్ని జైత్రయాత్ర జరుగుతుండగా దేవరగట్టు ప్రాంతం వద్ద ఉన్న చెట్టు కొమ్మలు విరిగి కిందపడడంతో మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందగా మాల గణేష్‌కు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు.

అలాగే తొక్కిసలాటలో మరొకరు మృతిచెందారు. బన్ని జైత్రయాత్రలో దాదాపు84మందికి గాయాలు కాగా వీరిలో ముగ్గురు మృతిచెందగా ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని మెరుగైన చికిత్స కోసం ఆదోని,ఆలూరు,కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అలాగే మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జరిగే బన్ని ఉత్సవంలో పోలీసులు 1100మంది వచ్చి అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నాలన్నీ విఫలమై భక్తులు సాంప్రదాయా ≫2



బుధవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

'పోలవరా'న్ని పరిశీలించిన

మంత్రి అంబటి

ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి

డయాఫ్రంవాల్‌పై కొనసాగుతున్న ప్రతిష్టంభన

పోలవరం, అక్టోబరు 25, ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్టులో ఎగువ,దిగువ కాపర్ డ్యాం నుండి గోదావరి నీరు సిపిజి ఎక్కువ రావడం వల్ల డయాఫ్రమ్ వాల్ సమీపంలో జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.బుధవారం పోలవరం ప్రాజెక్టులోని ఎగువ,దిగువ కాపర్ డ్యాం మధ్య జరుగుతున్న ఇసుక పుల్ ఫిలింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్‌కి సమాంతరంగా రిపేరు చేయడమా,కొత్తది నిర్మించడమా అనే దాని మీద కేంద్ర జల శక్తి నిర్ణయం తీసుకున్న తరువాత పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.దిగువ కాపర్ డ్యాంల మధ్య ఏరియాలో డి వాటర్ వర్క్స్ జరుగుతున్నాయని వాటర్ వర్క్స్ అనంతరం వైబ్రో కంపాక్ట్ కాంపౌండ్ మొదలవుతాయని మంత్రి చెప్పారు.

గత ప్రభుత్వంలో 41.15 కాంటూరు వరుకు వేసిన అంచనాలకు నేటికి ఖర్చు పెరిగిందని తెలిపారు. దీని ప్రకారం 31.625 కోట్లరూపాయలు సిడబ్ల్యుసి రివైజ్డ్ కాస్ట్‌కి కమిటికి బిల్లును పంపడం జరిగింద న్నారు. ఈ బిల్లును క్యాబినెట్లో ≫2

3 ప్రాంతాల్లో వైఎస్సార్సీ

బస్సుయాత్ర

ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమలలో నేడు ఆరంభం

విజయవాడలో లాంఛనంగా ప్రారంభం

పెత్తందారీతనంపై పేదల పోరాటమే ఈ యాత్ర: మంత్రులు

విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి: సామాజిక సాధికార యాత్ర పేరుతో అధికార పార్టీ ఈ నెల26 నుంచి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వైఎస్సార్సీ బస్సు యాత్రను నిర్వహిస్తోంది. ఈ యాత్రకు అన్ని ఏర్పాట్లును వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది.ఈ యాత్రను గురించి వివరిస్తూ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ వివరించారు. యాత్రలో అత్యంత ఆత్మవిశ్వాసంతో తమ మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు దగ్గర వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారు. వారి అవసరమైన ఇతర కార్యక్రమాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాంధ్రలో తెనాలి నుంచి రాయలసీమలో శింగనమల నుంచి బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు సిఎం జగన్ ప్రభుత్వం చేసిన మంచిని ఈ కార్యక్రమంద్వారా వివరిస్తారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడానికి విపక్షాలు కలిగించిన ఇబ్బందులు,వాటిని అధిగమించి అమలు చేసిన సిఎం జగన్‌ను పట్టుదల గురించి తెలియజేస్తారు.ప్రతి రోజు మూడు ప్రాంతాల్లోను మూడు సభలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, సమన్వయకర్త ఆధ్వర్యంలో బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. గురువారం నుంచి డిసెంబరు 31 వరకు మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని అందరు మంత్రులు, శాసనసభ్యులు, ఎంఎల్‌సీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు సిఎం జగన్ ఈ బస్సు యాత్రలకు సంబంధించి మార్గనిర్దేశనం చేసారు.

బస్సు యాత్ర ద్వారా మంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపీలు,ఇతర బాధ్యులు పభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలని సిఎం జగన్ అన్నారు.ఆయన మాటల్లో చెప్పాలంటే ఇది బస్సు యాత్ర ≫2

ఆ భూములు భద్రాద్రి రామునివే!

తిరిగి ఇవ్వాలంటున్న తెలంగాణ అధికారులు

హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూముల వివాదం మళ్లీ రాజుకుంటోంది. ఈ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోంది. ఈభూములు దేవస్థానానికే చెందుతాయని ఆలయ అధికారులు స్పష్టం చేస్తుండగా, ఎప్పటినుంచో తమ ఆధీనంలోనే ఉన్నందున వాటిపై అధికారం తమకే చెందుతుందని ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తమపట్నం గ్రామస్తులు పేర్కొంటున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటిపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలోని సర్వే నం.1 నుంచి 101 వరకు 886 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి రామాలయానికి కేవలం 3కి.మీ.ల పరిధిలో ఉండటంతో దేవాదాయ శాఖ అధికారులు వంద ఎకరాల్లో గోశాలల నిర్మాణం చేవట్టారు. గోశాలలు నిర్మిస్తున్న ప్రాంతంలో దాదాపు 20ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందంటూ ఇటీవల భద్రాచలం రామాలయం ఇఒ రమాదేవి ఆధ్వర్యంలో కొందరు అర్చకులు, ఉద్యోగులు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో భూమిలో సాగులో ఉన్న యూకలిప్టస్ మొక్కలను తొలగించేందుకు ప్రయత్నించిన ఇఒ, ఆలయ సిబ్బందిని పురుషోత్తమపట్నం గ్రామస్తులు అడ్డుకున్నారు.

దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణలో భద్రాచలం దేవాలయ సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈవివాదం ఇలా కొనసాగుతుండగానే ఇదే గ్రామానికి చెందిన కొంత ≫2

తెరుచుకున్న ప్రభుత్వ బడులు

విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి: దసరా సెలవులు ముగియడంతో ఎపిలో ప్రభుత్వ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. గత 11రోజులుపాటు ప్రభుత్వపాఠశాలలకు దసరా సెలవులు అమలు చేసారు.దసరా పండుగ మంగళ వారం ముగియడంతో నేడు పాఠశాలల తెరుచుకున్నాయి.ఈ సందర్భంలో పాఠశాలల్లో విద్యార్థుల హజరు నమోదుపై ప్రభుత్వం కీలకాదేశాలు జారీచేసింది.ఆన్‌లైన్ హజరు విధానానికి సంబంధించి తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను విడు దల చేసింది. విద్యార్థుల హజరును యాప్‌లో ఉదయం 9.30గంటల్లోపు పూర్తి చేయాలని ఆదేశించింది. ఉదయం 9గంటల అయ్యేసరికి ఉపాధ్యాయులు హజరు వేసేయాలి. ప్రత్యేక విధులకు దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు కచ్చితంగా వెళ్లిన ప్రదేశం నుంచి మళ్లీ హజరువేయాల్సి ఉంటుంది. సెలవు పెట్టకునే టీచర్లు ఉదయం 9గంటలకంటే ముందే యాప్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను పాటించక పోతే మెమో జారీ చేస్తారు.పాఠశాల యాప్‌ను నవీకరించినట్లు పాఠశాల విద్యా టిసెల్ వెల్ల డించింది.

26-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:28 AM Page 1

దేవరగట్టులో కర్రలతో కొట్టుకుంటున్న భక్తులు

రక్తమోడిన దేవరగట్టు

నికే ఎక్కువగా మొగ్గ చూపడం విశేషంగా మారింది. బన్ని ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఆయా గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. సదస్సులు మాత్రం పటాపంచలై చివరకు దేవరగట్టులో రక్తపాతం వరకు రావడం అనవాయితీగా మారింది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్ధాన్ని తలపించింది. మంగళవారం అర్ధరాత్రి దుర్రుగోపరాక్ అంటూ ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర బుధవారం తెల్లవారుజాము వరకు ఉత్కంఠభరితంగా సాగింది. అర్ధరాత్రి కాగడాలు,రింగుకర్రల శబ్దంతో మారుమోగిపోయింది. ఉత్సవాలు నిర్వహించే నేరణికి,నేరణికి తాండ,కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిత్రవట్టి,బిలేహాలు,విరుపాపురం,ఎల్లార్తి,సులువాయి,అరికెర,అరికెర తాండ,లింగంపల్లి,హోళగుందతో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్రా,కర్ణాటక మహారాష్ట్ర,తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షలకుపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. బన్ని ఉత్సవాల జైత్రయాత్ర తీవ్ర ఉత్కంఠంగా మారి భక్తుల కోలాహలం మధ్య సమీవృక్షం పాదాల కట్టమీద రాక్షసపడకు చేరుకుంది.

మణిమల్లాసుర రాక్షసులకు గొరవయ్యల తొడ నుండి రక్తాభిషేకం :

రాక్షసపడ వద్ద సాంప్రదాయబద్ధంగా జరుపుకునే ఖాండబీర గొరవయ్య కుడి తొడ నుండి తీసిన రక్తం సమర్పించడంతో మణిమల్లాసుర రాక్షసులు చల్లబడ్డారని భక్తులు తెలియజేశారు. అనంతరం అక్కడ నుండి తెల్లవారుజామున 6.30గంటల నుండి ఎదురు బవసన్నగుడి వరకు బన్ని జైత్రయాత్ర చేరుకుంది.

భవిష్యవాణి వినిపించిన గిరి మల్లయ్యస్వామి-ఆసక్తిగా ఎదురుచూసిన భక్తజనం :

దసరా బన్ని ఉత్సవాల్లో చెప్పుకోదగ్గ మరో విశేషం గిరి మల్లయ్య స్వామి భవిష్యవాణి. ఈ భవిష్యవాణిలో గొరవయ్యల కేరింతల నడుమ ఆలయ ప్రధాన అర్చకుడు గిరి మల్లయ్య స్వామి కన్నడ ప్రాంతీయ భాషలో గంగి వలదండిగే నింతా నాలుక్కభాగ మాడల మూరు ఆరు..ఆరు వర్ణ..ఆదితూ నాగనహళ్లి పత్తి రూ.7,700లు,జొన్నలు 4,100లు పలుకుతుందని భవిష్యవాణి చెప్పడంతో గిరి మల్లయ్య స్వామిని భక్తులు చప్పట్లతో అభినందించారు. అక్కడి నుండి తిరిగి బన్ని జైత్రయాత్ర మరింత ఆకర్షణగా నిలిచింది. వేకువజామున జరిగిన కర్రల సమరంలో మరికొందరు గాయాలపాలు కావడంతో వైద్య సిబ్బంది చికిత్స అందించారు. చివరకు బన్ని జైత్రయాత్ర సింహాసన కట్ట వద్ద స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించడంతో భక్తులు చప్పట్లతో జైత్రయాత్రను విరమింపుకున్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో హింసాత్మక ఘటనలు ప్రతి ఏడాది పెరిగి క్రైంరేటుతో పాటు మరణాల సంఖ్య కూడా పెరిగిందనడంలో సందేహం ఏమీ లేదు. రాబోయే దసరా పండుగనైనా మరణాల శాతాన్ని కట్టడి చేయడంతో పాటు గాయాల సంఖ్యను కూడా భారీగా తగ్గించాలని భక్తులు ప్రత్యేకంగా కోరుతున్నారు. అర్ధరాత్రి కాగడాల వెలుతురులో ఒక వర్గం,మరో వర్గంపై కాగడాలు విసురుకోవడంతో భక్తులు చెల్లాచెదురై ఒకరినొకరు తోసుకుని గాయాలపాలయ్యారు. కళ్లు,చేతులు,మెడ,వీపు కాగడాలు కాలి గాయాలపాలైన వారు స్వామి వారి బండారు అంటించుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్,ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు సిసి కెమెరాపుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహలాన్ని తిలకించారు.

నగరాలు, పట్టణాలకు మహార్దశ

ర్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి,విస్తరించాలి,కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది మార్చి31 నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు..విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు.రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు,విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినందున, క్లాత్ వైపు దృష్టి మళ్లించడానికి ఆర్థిక వనరుల సమకూర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజక వర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు..పరిశుభ్రత,వేస్ట్ మేనేజ్‌మెంట్,ప్లాస్టిక్ నిషేధం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం. జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్పులు,అర్బన్ క్లినిక్‌లు, టిడ్కో ఇళ్ల నిర్మాణం, వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సిఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్లే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.అంబేద్కర్ పార్కుకు వెళ్లే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు.వీటి తరువాత విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.త్వరగా టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సిఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ పనికి రాదన్నారు.వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు.పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు. రాష్ట్రంలో వేస్ట్‌నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ పరిధిలో 28 స్థానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు.ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు,మరమ్మత్తులు,పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు,మురుగు కాల్వలో పూడిక తొలగింపు,భూగర్భ మురుగునీటి వ్యవస్థల నిర్వహణ,పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు,వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు.వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు తనిఖీలనుచేయాలన్నారు.నగరాలు,పట్టణాల్లో నిర్మాణంలో వున్న ప్లేపోవర్లును,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

ఆ భూములు భద్రాద్రి రామునివే!

మంది వ్యక్తులు దేవాలయానికి చెందిన భూములలో ఏకంగా ఇంటి నిర్మాణ పనులను చేపట్టారు. ఈ భూములు భద్రాచలం దేవస్థానానికి చెందుతాయనీ, వీటిలో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదంటూ ఆలయ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో తమ గ్రామానికి భద్రాచలం దేవాలయ భూములకు ఎలాంటి సంబంధంలేదని ఈ భూములపై సర్వహక్కులు తమకే చెందుతాయని పురుషోత్తమపట్నం గ్రామస్తులు బదులిచ్చారు. ఈ భూమి తమకు తరతరాలుగా వారసత్వంగా వస్తోందనీ, దీనిపై యాజమాన్య హక్కులు తమకే చెందుతాయని పేర్కొన్నారు. దీంతో భద్రాచలం దేవాలయ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఏపీలోని అల్లూరి సీతారామారాజు జిల్లా పురుషోత్తమపట్నంలోని 886 ఎకరాల భూమి భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయానిదేనని ఇఒ రమాదేవి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఎపి హైకోర్టు కూడా స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఆ భూమి తమదేనంటూ అక్రమంగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. భూమిని ఆక్రమించిన వారి వద్ద ఎలాంటి యాజమాన్య హక్కులను చూపించే పత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు లేవనీ, అవన్నీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంపైనే ఉన్నాయని పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన భూములలో గోశాల నిర్మాణం చేపడితే పురుషోత్తమపట్నం గ్రామస్తులు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారనీ, దీనిపై ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. భద్రాచలం దేవాలయానికి ఇవి మినహా మరెక్కడా భూములు లేవనీ, ఈ భూములను వెంటనే తమకు స్వాధీనం చేయాలని ఎపి ప్రభుత్వ అధికారులకు ఈ సందర్భంగా ఇఒ రమాదేవి విజ్ఞప్తి చేశారు.

బుధవారం న్యూఢిల్లీలో వివిధ మతాచార్యుల సమావేశంలో అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

అసాధారణ అభివృద్ధి

పంపించాలని తలచి తల్లుల ఖాతాకు రూ.15వేలు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత నివ్వడం జరిగిందన్నారు. ప్రజా రోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆరోగ్య సర్వే నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలను అందించిన ఘనత మన ప్రభుత్వం అని నిస్సందేహంగా చెప్పవచ్చునన్నారు. ఎందుకంటే ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి గుండె ఆపరేషన్స్ చేయించడం ద్వారా హార్ట్ ఎటాక్ నుంచి జీవితానికి భరోసా కల్పించారన్నారు. నేడు జగన్మోహనరెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద రాష్ట్రంలో ఉన్న అందరి ప్రజల ఆరోగ్యం పరిరక్షణ చేసే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పిల్లల విద్య, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ముఖ్యమంత్రిగా తీసుకుంటున్న చర్యలు అభివృద్ధికి నిజమైన నిదర్శనంగా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. నేడు తాళ్లపూడి మండలంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం మరుపురాని ఘట్టంగా అభివర్ణించారు. స్కూల్స్ అభివృద్ధి చేశాం, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించాం అని చరిత్రలో నిలిచిపోయే ఎన్నో పనులను కేవలం ఈ నాలుగున్నర ఏళ్లలో సాధ్యం చేసి చెప్పుకునేలా చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కానీ విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చెయ్యడం కేవలం జగనన్న ముఖ్యమంత్రిగా మాత్రమే సాధ్యం అవుతోందన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్నో జలవనరుల ఎత్తిపోతల పథకాలు ఉన్నా యని, వాటి నిర్వహణ కోసం ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పైడిపట్ల ఎత్తిపో తల పథకం కింద గూటాల పంపింగ్ స్కీం కింద వచ్చే ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఇక్కడి రైతాంగం కోరికను నెరవేర్చాలని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేర్చడంతో పాటు ప్రాధాన్యత భవనాలు నిర్మించి ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేశారని పేర్కొన్నారు.

మంత్రి అంబటి

అంగీకరించిన తర్వాత రీయింబర్స్‌మెంట్ నగదు వస్తుందని చెప్పారు.ప్రస్తుతం ఈ బిల్లు క్యాబినెట్లో పెండింగ్‌లో ఉందని తెలిపారు.దీన్ని బట్టి 45.72 కోట్లుకు కాటూరు వరుకు మరో పదహారు వేల కోట్లు ఖర్చు పెట్టాలని చెప్పారు.41.15 వరుకు పూర్తయ్యాక మిగిలిన వాటి గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.పోలవరం చీఫ్ ఇంజనీరు నరసింహమూర్తి,ఎస్ ఈ సుధాకర్ బాబు,పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఎస్ ఈ శామ్ ప్రసాద్, ఇఇ ఏసుబాబు,ఉన్నారు.

వైఎస్సార్సీ బస్సుయాత్ర

మాత్రమే కాదన్నారు.సామాజిక న్యాయయాత్ర.పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు.బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. బస్సు యాత్రకు దాదాపు అనుసరణగానే నవంబర్ 1 నుంచి వై ఎపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామని సిఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. తొలి షెడ్యూల్‌నసు అనుసరించి యాత్ర ఇలా సాగుతుంది. ఉత్తరాంధ్రలో ఈ నెల 26 ఇచ్ఛాపురంలో యాత్ర ప్రారంభమవుతుంది. 27న గణపతిపురం, 28న భీమిలి, 30 పాడేరు,31 ఆముదాలవలస,నవంబరు1 పార్వతీపురం, నవంబర్1న మాడుగుల,2న నరసన్నపేట, నవంబర్ 3న శృంగవరపుకోట, 4న గాజువాక,7న రాజం,8న సాలూరు,9న అనకాపల్లి వరకు కొనసాగుతుంది. కోస్తాంధ్రలో 26న తెనాలిలో ఆరంభమవుతుంది.27న నరసాపురం,28న చీరాల,.30న దెందులూరు,31 నందిగామలో కొనసాగుతుంది.నవంబర్1న కోటపేట,2న అవనిగడ్డ,3న కాకినాడ రూరల్, 4న గుంటూరు తూర్పు, 6న రాజమండ్రి రూరల్,7న విసుకొండ, 8న పాలకొల్లు,9న పామ్రులో బస్సు యాత్ర సాగుతుంది.రాయలసీమ ప్రాంతంలో అక్టోబరు26న శింగనమల నుంచి బస్సుయాత్ర ఆరంభమవుతుంది.తిరుపతి అక్టోబర్27న, ప్రొద్దుటూరు,అక్టోబరు28న ఉదయగిరి అక్టోబరు30న,ఆదోని అక్టోబరు31, కనిగిరి నవంబర్1, చిత్తూరు నవంబరు2న, శ్రీకాళహస్తి, నవంబర్3న, ధర్మవరం నవంబర్4న, మార్కాపురం నవంబరు 6న, ఆళ్లగడ్డ నవంబర్7న, నెల్లూరు గ్రామీణం నవంబర్8న, నవంబరు 9న తంబళ్లపల్లెలో బస్సు యాత్ర సాగుతుంది. ఆయా జిల్లాల్లో పార్టీనేతలు, కార్యకర్తల ఉత్సుకతను బట్టి ఎక్కడిక్కడ బస్సు యాత్రల ముందుకు సాగుతాయి.ఇక ఈ బస్సుయాత్రను విజయవాడ(తాడేపల్లి) వైఎస్సార్సీ కార్యాలయం నుంచి లాంఛనంగా మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,జోగి రమేష్,మాజీ మంత్రి కొలసు పార్థసారధి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ సామాజిక పరివర్తన తీసుకుని రావడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు అత్యంత ప్రయోజనం జరిగిందన్నారు.సామాజికక అభ్యున్నతికి బీసీలను వెన్నెముకగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు.ప్రభుత్వం సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించే దిశలో ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో పెత్తందారులకు,పేదలకు రానున్న ఎన్నికల్లో యుద్ధమన్నారు.తాము పేదల పక్షాన నిలిచామన్నారు. సిఎం జగన్ వచ్చే ఎన్నికల పేదల ప్రతినిధిగా నిలిచారన్నారు.వచ్చే ఎన్నికల్లో పేదలదే ఘన విజయం అన్నారు.బస్సుయాత్రల ఉద్దేశం అదేనన్నారు.ఎంఎల్‌ఏ కళావతి, ప్రభుత్వ సలహాదారు జియా ఉద్దీన్,వైకాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు హనుమంతునాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

న్యాయాన్ని నిర్బంధించారు..

మంలో మహిళ ఒకరు కంటతడి పెట్టడం కనిపించింది. నారా లోకేష్ చేపట్టిన యువగళ యాత్రను అడ్డుకోవడంలో కుర్చీలను, మైకులను తీసుకెళ్లిపోయారంటూ ధ్వజమెత్తారు.

మీ వెంటే మేమంతా.. పులివర్తి నాని

రాష్ట్రంలో సాగుతున్న సైకో ప్రభుత్వ అక్రమాలపై మీరు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి మీ వెంటే మేమంతా వున్నామని టిడిపి చంద్రగిరి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ఒంటరిగా వెళ్లినమీరు సరిగ్గా 7 నెలల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి కుటుంబంతో కలసి దర్శనం చేసుకొనే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాడు చంద్రగిరిపై దృష్టి సారించి వుంటే ఎంఎల్ఏగా గెలిచే వారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఫోటోలను, వీడియోలను సామాజిక మాధ్యమాలలో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. 2024 ఎన్నికలలో చంద్రగిరిలో టిడిపి విజయంతో రాయలవారి కోటపై టిడిపి జెండా ఎగరాలని పిలుపు నివ్వడంతో మహిళలు, కార్యకర్తల నుండి విశేష స్పందన లభించింది.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టంపై మొదటి సంతకం: పులివర్తి సుధారెడ్డి

రాష్ట్రంలో మహిళలను ఎవరైనా అవహేళనచేసినా, అవమానించినా, తప్పుడు కేసులు పెట్టినా వెంటనే శిక్షించే విధంగా చట్టం తీసుకురావాలని టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి సభా ముఖంగా నారా భువనేశ్వరికి వినతి చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మన పెద్దాయన మొదటి సంతకం మహిళల రక్షణ ఫైల్‌పై పెట్టాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులలో ఒకరికీ కుమార్తెగా, మరొకరికి భార్యగా, రాష్ట్ర మంత్రికి తల్లిగా విశిష్ట సేవలందించిన నారా భువనేశ్వరి ప్రారంభించిన నిజం గెలవాలి కార్యక్రమానికి మహిళలంతా అండగా నిలుస్తామన్నారు.

సేవా కార్యక్రమాలను చెప్పుకోని మహనీయులు నారా భువనమ్మ

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంతో మందికి అందిస్తున్న సేవలను సైతం చెప్పుకోని మహనీయురాలు మన భువనమ్మ అంటూ టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి సునీత కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ అన్యాయాలను, అక్రమాలను, ప్రజల్లోకి తీసుకెళ్ళడాన్ని సహించలేని సైకో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినట్లు దుయ్యబట్టారు. చంద్రబాబు ఇంటికి తాళ్లు కట్టారు, రౌడీలను పంపించారు, పుంగనూరులో అయితే ఏకంగా హత్యాయత్నం కేసులు పెట్టారు. చివరికి ఏ విధంగానూ సాధించలేమని తలచి పిరికిపంద చర్యలద్వారా ఎటువంటి ఆధారాలులేని కేసులో అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. ఈ నేపధ్యంలో జైల్లో తన భర్తకు అందిస్తున్న సేవల పట్ల ఆవేదన చెందిన భువనమ్మపై వైసిపి కుక్కలు మొరుగుతున్నాయంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎటువంటి రాజకీయ ప్రవేశం లేని భువనమ్మకు మనమంతామద్దతుగానిలిచి చంద్రబాబు కడిగినముత్యంలా వచ్చేవరకు పోరాటం చేద్దామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - SINGAM SERIES Dr No:210	DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 943382	1st Prize Rs.100000/- 134795
2nd Prize Rs.7000/- 02094	2nd Prize Rs.7000/- 19875
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
02254 03454 06995 14296 31361	08164 14301 23171 24003 32839
32732 48520 50501 52419 59015	44596 52358 66344 87597 91433
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1333 2216 2448 2575 4107 4614 6960	0382 0823 1505 3549 4824 5350 5692
7247 8954 9274	8173 8207 8668
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0621 1807 4658 5161 6335 7496 8410	0778 3646 4540 5286 5490 8008 8135
8678 9322 9499	8136 8180 8701
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0090 1608 2874 4111 5950 7711 9391	0049 1927 3400 4719 6133 7246 9235
0235 1633 3051 4175 5966 7849 9447	0096 1930 3465 4731 6225 7266 9249
0313 1681 3061 4179 5979 8209 9578	0232 2090 3555 4764 6324 7355 9288
0400 1823 3117 4393 6103 8261 9610	0260 2182 3731 4872 6343 7360 9618
0635 1832 3175 4526 6549 8290 9693	0308 2318 3937 4886 6354 7455 9636
0714 1872 3274 4734 6597 8377 9708	0415 2367 3966 5007 6686 7645 9655
0735 1897 3339 5119 6837 8385 9734	0526 2489 3969 5043 6692 7830 9704
0897 1965 3373 5350 6913 8599 9744	0643 2499 3995 5224 6704 8073 9746
1023 1968 3491 5423 7006 8708 9914	0676 2577 4001 5303 6782 8201 9793
1049 2077 3734 5432 7123 8750 9942	0782 2579 4121 5361 6839 8349 9914
1087 2106 3812 5782 7129 8893	1366 2672 4186 5445 6844 8464
1195 2344 3864 5837 7158 8938	1691 2885 4378 5547 6871 8553
1498 2532 3910 5850 7508 9051	1709 2959 4428 5756 7006 8720
1509 2613 3911 5854 7560 9268	1762 3142 4570 5766 7032 8853
1571 2692 3938 5919 7700 9319	1775 3311 4604 5865 7150 9079

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - ROSA SERIES Dr No:210	DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 845870	1st Prize Rs.100000/- 681654
2nd Prize Rs.7000/- 39685	2nd Prize Rs.7000/- 71102
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
00693 04464 12775 15596 17867	07380 12448 35266 48567 48691
30251 41129 68249 73893 76367	51159 57819 67796 68385 69627
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1349 2220 5199 5614 7197 7394 8483	0525 1723 4617 4793 4809 5548 6323
9004 9378 9408	6854 8322 9157
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0508 0885 1118 1222 4140 5860 7029	0083 0317 0816 3752 3973 5284 5466
8141 9001 9011	7568 8766 8804
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0002 1491 2906 5090 6429 7330 8710	0116 1598 2999 4320 5964 7081 8561
0030 1575 3059 5092 6488 7422 8836	0299 1714 3025 4492 6023 7095 8689
0076 1674 3148 5192 6567 7432 9026	0492 1862 3125 4664 6064 7204 8775
0102 1689 3173 5267 6571 7491 9066	0588 1904 3257 4931 6110 7272 8813
0262 1937 3232 5271 6603 7503 9096	0649 2217 3309 5006 6148 7365 9068
0631 1952 3305 5305 6605 7589 9198	0695 2273 3390 5009 6149 7427 9357
0894 2084 3695 5438 6735 7653 9380	0785 2296 3680 5065 6151 7576 9459
0919 2194 3844 5646 6736 7686 9456	0814 2411 3700 5164 6490 7603 9576
0951 2246 3970 5975 6896 8106 9504	0859 2466 3704 5268 6518 7766 9669
1075 2491 4365 6075 6915 8194 9808	0910 2521 3833 5288 6613 7771 9787
1169 2529 4366 6097 7014 8245	1215 2575 3878 5481 6830 8009
1178 2627 4459 6132 7074 8339	1234 2643 3971 5622 6983 8051
1214 2703 4719 6139 7185 8474	1370 2775 4043 5721 7004 8250
1265 2709 4819 6180 7275 8668	1423 2942 4065 5928 7042 8258
1384 2835 5019 6346 7291 8683	1494 2972 4202 5957 7056 8495

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - THANGAM SERIES Dr No:210	DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.100000/- 449211	1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 07930	2nd Prize Rs.7000/- 30251
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
04777 08873 18229 25892 31514	05647 13757 30634 52394 59560
34747 35039 49136 57684 68929	83461 91875 92411 94774 99145
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0143 0638 1188 1948 4489 4964 6710	0178 0566 0574 0658 1780 3996 4096
8922 9139 9429	4166 5533 9193
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0975 1462 1783 2258 3732 4303 4925	0298 0735 2335 2487 3692 4330 5664
6203 8293 9957	9330 9495 9784
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0190 1912 3910 5465 7003 8077 9492	0009 1195 3058 4567 5663 7268 9076
0296 2141 4325 5595 7086 8141 9497	0094 1214 3071 4708 5698 7404 9186
0350 2306 4361 5622 7091 8236 9563	0133 1352 3178 4722 5796 7407 9293
0351 2318 4448 5754 7306 8310 9588	0210 1612 3342 4758 5902 7475 9295
0380 2631 4590 5806 7465 8339 9629	0383 1631 3362 4776 6185 7549 9367
0571 2744 4603 6064 7551 8362 9708	0395 1651 3371 4839 6224 7623 9420
0789 2779 4623 6091 7643 8367 9729	0425 1652 3687 4903 6686 7730 9514
0801 2874 4691 6244 7659 8624 9736	0465 1768 3834 4956 6745 7941 9596
0960 2959 4795 6517 7797 8631 9738	0660 1803 3839 4973 6853 7996 9821
1112 3089 4882 6549 7838 8685 9921	0666 2184 3923 5003 6873 8065 9897
1298 3417 5353 6753 7868 8702	0746 2663 4239 5061 6899 8180
1302 3454 5354 6791 7878 9138	0855 2750 4278 5064 6916 8249
1318 3636 5415 6893 7952 9355	0988 2792 4378 5089 6983 8373
1332 3716 5438 6946 7977 9459	1144 2804 4386 5336 7049 8537
1877 3863 5450 6973 8006 9468	1165 2835 4544 5512 7136 9014

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:25/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210	DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 153190	1st Prize Rs.50000/- 153481
2nd Prize Rs.7000/- 62499	2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-	3rd Pr

బుధవారం మీడియాతో జనసేన-టిడిపి నాయకులు

వైఎస్సార్సీ అరాచక పాలనపై

జనసేన-టిడిపి ఐక్య పోరాటం

కాకినాడ సిటీ, అక్టోబరు 25, ప్రభాతవార్త : వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచక పాలనపై పోరాటమే లక్ష్యంగా జనసేన- టిడిపి తెలుగుదేశం పార్టీలు కలిసి ఐక్య ఉద్యమాలు చేసేందుకు తమ అదిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీల నాయకులు స్పష్టంచేశారు. బుధవారం స్థానిక హెలికాన్ టైమ్స్ హోటల్లో టిడిపి కాకినాడజిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఇంచార్జ్ వనమాడి కొండబాబు, జనసేన కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్, పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మలబాబు, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టుకు ముందే జనసేన-టిడిపిలు కలిసి అరాచక పాలనపై పోరాటం చేస్తామని చెప్పామని ఈలోగా చంద్రబాబుని అక్రమ నిర్భంధం చేశారన్నారు. వెంటనే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రిలో తన నిర్ణయం ప్రకటించి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనసేన-టిడిపిలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ పిలుపు మేరకు సోమవారం పవన్ కల్యాణ్, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌లు రాజమండ్రిలో మొదటి సమావేశం నిర్వహించారని ఆసమయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రెండు పార్టీల నాయకులు కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించాలని దానికి అనుగుణంగా ఈనెల 29వ తేదీ ఆదివారం కాకినాడ వేదికగా సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ తెలియజేశారు.

తెలంగాణలో అభివృద్ధే బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు

బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంకటేశ్

తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధే మళ్లీ బిఆర్ఎస్‌ను గెలిపిస్తుందని, మూడవసారి ముఖ్య మంత్రిగా కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంఎల్ఏసి ప్రభాకర్‌రావు జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు చేసినా వచ్చేది బిఆర్ఎస్ అని అన్నారు. బుధవారం ఉదయం తెలంగాణా ప్రజా ప్రతినిధులు తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎంఎల్ఏసి ప్రభాకర్‌రావు,మాజీ మంత్రి వినోద్‌కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాష్ట్ర భవిష్యత్తు దర్శన్ ప్రణాళిక-27

డిసెంబరు మాసాంతానికల్లా సిద్ధం

నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా

విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి: నీతి ఆయోగ్ సహకారంతో వికసిత్ భారత్ -2047లో భాగంగా రాష్ట్ర భవిష్యత్తు దర్శనం (విజన్) ప్రణాళిక-27ను ఈ డిసెంబరు మాసాంతానికి కల్లా సిద్ధం చేసేందుకు రాష్ట్ర ఉన్నత అధికారులు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రాథమిక, ద్వితీయ,సామాజికరంగాల వృద్ధి వ్యూహంతో ఆయా శాఖ దృక్కోణ ప్రణాళికలను రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు.,సూచనలు,సలహాలను నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులు నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులకు అందజేసారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో వికసిత్‌భారత్‌పై మూడు రోజుల కార్యశాల బుధవారం ఆరంభమైంది. నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా అధ్యక్షతన జరిగిన తొలిరోజు వర్కుషాపులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ దేశంలోని పౌరు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందజేయాలన్నారు.వారికి సాధికారత కల్పించడంతో పాటు ఆధునిక భారతదేశ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వ వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజాశంకర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 కార్యక్రమం అమలులో భాగంగా ప్రాథమిక, ద్వితీయ, సామాజికరంగాల్లో వ్యూహత్మకమైన వృద్ధిని సాధించేందుకు అవసరమైన వ్యవసాయం, పశుసంవర్ధకం, డైరీ.ఫిషరీస్, ఉద్యానం,సెరికల్చర్ మార్కెటింగ్, సహకారసంఘాలు ఇతరత్రా వ్యూహత్మక వృద్ధిని సాధించేందుకు అవసరమైన దృక్కోణ ప్రణాళికలన రూపొందిసస్తున్నట్లు ఆయన తెలిపారు.శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి,జయలక్ష్మి, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరీందర్ ప్రసాద్, ఎపి వైద్య విద్యా డైరెక్టర్ డా.నర్శింహం, పౌరసరఫరాల శాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి, నీతి ఆయోగ్ సలహాదారులు సీహెచ్ పార్ధసారధిరెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు అమిత్ పాల్ కౌర్, సీనియర్ కన్సల్టెంట్ శైలీ మణికర్, బోస్టన్ కన్సల్టెంట్ గ్రూపు డైరెక్టర్ అంకష్ వథేరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బొంతు వలస ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

విహారయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విషాదం

అదుపుతప్పి బోల్తా పడ్డ వ్యాన్

ఇద్దరు మృతి, అయిదుగురికి తీవ్ర గాయాలు

కేసు నమోదు చేసిన ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త: బొంతువలస ఘాటీ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారి ఇద్దరినీ బలికొంది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన రెండు కుటుంబాల బృందం విహారయాత్రకు బయలుదేరి పలు పర్యటక కేంద్రాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల ప్రకృతి అందాలను తలకించిన ఆ కుటుంబాలు సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు. ఇంతలోనే ప్రమదం వారిని విషాదంలో ముంచింది. వాహనం అదుపుతప్పి చెల్లా చెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో సాయి తేజ (22) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మిగిలిన ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన గాయాలు తగిలిన వారికి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంతలో వ్యాన్‌లో ఉన్న మరో వ్యక్తి కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించిన తర్వాత పారిపోయి ఉండవచ్చని అందరూ భావించారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కొందరి దాతల సహాయంతో ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని వెతికే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదం జరిగిన స్థలానికి 50 మీటర్ల దూరంలో మద్దేసు నానిబాబు (38) విగత జీవిగా పడి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి కన్నీరు మున్నీరుగా విలపించారు. అన్ని తానై తమకు చూసుకునే కుమారుడు ప్రాణాలు కోల్పోవడాన్ని ముసలి వాళ్లయిన ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వారు భావోద్వేగానికి లోనవుతున్న తీరు అందరిని కలిచి వేసింది. తమకు దిక్కైన కుమారుడు మరణించడం తమకు తీరని లోటని ఆ కుటుంబ సభ్యులు ఆదేవన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద ఘటనపై దర్యాపు చేపడుతున్నామని జికే వీధి ఎస్ఐ అప్పల సూరి తెలిపారు.

అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు

ఒకరోజు వ్యయం రూ.38లక్షలు

తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం లోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:

దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30 గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

జగనన్న పథకాలను జనం మరువరు

మళ్లీ జగనన్నే సిఎం కావాలని కోరుకుంటున్నారు

గడప గడపకు కార్యక్రమాల్లో ఎంఎల్ఏ



గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి,అక్టోబరు 25 ప్రభాతవార్త: 'నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం ఆయన 6వ వార్డు నల్లగంగమ్మ ఆలయం నుంచి గడప గడపకు జనన్న ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిని సమస్యల్లేని మున్సిపాలిటిగా తీర్చి దిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సహకారంతో ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు.ముఖ్యంగా ఆలయాభివృద్ధితో పాటు ఎన్నో సంవత్సరాలు కోర్టు మెట్లు ఎక్కిన హిందూ శ్మశానాన్ని అత్యాధునిక సదుపాయాలతో నిర్మించామన్నారు. ఇక కైలాసగిరికి అందంగా రూ.22కోట్లతో రోడ్డు నిర్మించాము. భక్తుల సౌకర్యార్థం రూ.12కోట్లతో అతిధి గృహాలను నిర్మించాము. కైలాసగిరులను అందంగా తీర్చి దిద్దుటకు అతిధి గృహాల వద్దకు భక్తులు చేరుకొనుటకు చక్కటి సిమెంటు రోడ్లను వేయించామని వివరించారు. మాస్టర్ ప్లాన్ కూడా త్వరలో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏ ప్రతి పాదన సిఎం వద్దకు తీసుకెళ్లినా పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తికి సంబంధించి ముఖ్యమంత్రి నో అని చెప్పె ప్రసక్తే లేదన్నారు. విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న 'కనిపించే దేవుడు జగనన్న' అన్నారు.

రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరోకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరసరి నిధులు జమ చేసిన జననాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగున్నర సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి విన్నూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:

నాలుగున్నరేళ్ల పాటు విన్నూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు.

ఈ విషయం లబ్దిదారులను చైతన్య పరచాలని సూచించారు.మళ్ళీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపు రేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. ఇక్కడ కార్యక్రమాలను ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు జనార్థన్‌రావు పవార్, మాజీ మున్సిపల్ చైర్మెన్లు మ్యాగీక్లారా, ముత్యాల పార్థసారధి ధనలక్ష్మీ,బుల్లెట్ శ్యాం, హరినాయుడు, శివకుమార్ యాదవ్,గోరా, పఠాన్ ఫరీద్‌ఖాన్,సాగిరాబీ, రుషేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.

43వ రోజు కొనసాగిన టిడిపి ఆందోళన

రాక్షస పాలనను తరిమికొట్టాలంటూ నిరసన

అమరావతి, అక్టోబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, టిడిపి శ్రేణుల నిరసనలు 43వ రోజు కొనసాగాయి... తంగిరాల సౌమ్య నందిగామ పల్లగిరి కొండపై పట్టణ టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నేతల బృందంతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. చంద్రబాబుకు మద్దతుగా తణుకుపట్టణంలో కోర్టు ఎదుట పార్టీ ఇన్‌చార్జి అరిమిల్లి రాధాకృష్ణ నిరాహార దీక్ష చేపట్టారు.. పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మునిసిపల్ జిల్లా కేంద్రంలో టిడిపి నాయకులతో కలిసి సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ చంద్రబాబుకు మద్దతుగా రోడ్లను శుభ్రపం చేస్తూ నిరసన తెలిపారు.. చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం టిడిపి ఎస్సీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన ప్రజా స్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర కనిగిరి నియోజకవర్గానికి చేరుకోగా, కనిగిరి టిడిపి కార్యాలయంలో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆధ్వర్యంలో 'సైకో పోవాలి సైకిల్‌రావాలి' అంటూ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దసరాలో రాక్షస సంహారం జరిగినట్టుగా ఎపిలో రాక్షస పాలనను తరిమికొట్టాలని సైకో పాలన పేరుతోఉన్న కరపత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు.

1896 పశు సంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు

మంత్రి డాక్టర్ సిదిరి

డిసెంబరు నాటికి నియామకాలు పూర్తి

విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి: నిరుద్యోగ యువతీ, యువకులకు సిఎం జగన్ ఆదేశాలతో దసరా,దీపావళి శుభాకాంక్షలతో శుభవారం చెబుతున్నట్లు పశుసంవర్ధశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు స్పష్టం చేసారు.ఆమేరకు ఆయన ఒక ప్రకటన తన కార్యాలయం నుంచి విడుదల చేస్తూ 1896 మందిని పశు సంవర్ధకశాఖ సహాయకులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నియామక సంబంధిత పరీక్షలు డిసెంబర్ 2023 రెండవ వారంలో నియామక సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారు.పూర్తి పారదర్శకంగా పశుసంవర్ధక సహాయకుల నియామకం జరుగుతుందన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉపాధిని కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మొదటి విడుతలో 3.033 పశుసంవర్ధక సహాయకులను,రెండవ విడుతలలో 1,169 పశు సంవర్ధక సహాయకులను మొత్తంగా 4,652 పశుసంవర్ధక సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.ఈ పోస్టులకు యువతీ, యువకులు సంస్దిదులు కావాలన్నారు. పోటీ పరీక్షను చాలెంజ్‌గా తీసుకోవా లన్నారు.భవిష్యత్తులో ఆక్వా రంగంలో అద్భుతాలు చేస్తామన్నారు.

ప్రయాణికుల రక్షణకై పటిష్ట చర్యలు

దక్షిణ మధ్య రైల్వే జిఎం జైన్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే జోన్ ఫరిధజలో గుర్తించిన సున్ని తమైన రైల్వే స్టేషన్లు, ప్రాంతాల వద్ద ప్రయాణికుల రక్షణకై పటిష్టమన రక్షణ చర్యలను తీసుకోవాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. జోనల్ ప్రధాన కేంద్రం నుంచి వర్చువల్ ద్వారా అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, ఆయా కీలక విభాగాల ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని అన్ని డివిజన్లలో రైళ్ల రాకపోకల సమయపాలన నిర్వహణలపై ప్రత్యేక దృష్టి సారించి డివిజన్ల వారీగా సమయపాలనకు సంబంధించిన గణాంకాలను పరిశీలించారు. జోన్ పరిధిలో తిరిగే రైళ్లన్నింటిని కచ్చితమైన సమయ పాలనతో తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే బోర్డు మార్గ దర్శకాల మేరకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైలు మార్గాలను వంతెల నిర్వహణను అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, నిర్దేశిత రైల్వే స్టేషన్లలో అనుమతించబడిన రైళ్ల వేగాన్ని గరిష్టంగా నడిపేందుకు లూప్ లైన్‌లు, క్రాసింగ్ పాయింట్ల వద్ద, టర్నౌట్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించడం, భద్రతా కేటగిరిలకు చెందిన సిబ్బందికి విశ్రాంతి కల్పించే విషయంలో రైల్వే బోర్డు ఆదేశాలకు అనుగుణంగా కచ్చితమైన ప్రణాళికలను రూపొందించిన అమలు చేయాలని ఆయన డిఆర్ఎంలకు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్, అదనపు డిఆర్ఎంలు సూర్య నారాయణ సుధాకర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల డిఆర్ఎంలు తదితర పాల్గొన్నారు.

'సీమ' మీదుగా తిరిగే జయంతికి రాజంపేటలో హాల్ట్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త: రాయలసీమ జిల్లాల మీదుగా కన్యాకుమారి-పూణె-కన్యాకుమారిల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల సౌకర్యార్థం, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాజంపేట రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయాలన్ని కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కన్యాకుమారి నుంచి పూణెకు ఈ నెల 27న బయల్దేరే నెం.16382 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు ఉదయం 5-44/45 గంటలకు బయల్దేరుతుంది. అలాగే ఈ నెల 27న పూణె నుంచి కన్యకుమారికు బయల్దేరే నెంబర్ 16381 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు మధ్యాహ్నం 1:34/35 గంటలకు బయల్దేరుతుంది.

ఇదిలా ఉండగా ఇటు కడప, అటు కోదూరు రైల్వే స్టేషన్లలో ఈ రైళ్ల వేళల్లో ఎలాంటి మార్పులు లేవని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

దర్శి మున్సిపాలిటికి 121 కోట్లతో భారీ మంచినీటి పథకం

రాజంపేట అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ప్రకాశం జిల్లా దర్శి మున్సిపాలిటికి నాగార్జునసాగర్ కెనాల్‌ద్వారా నీటిసరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో అమృత్-2 పథకం కింద ఈ భారీ మంచినీటి స్కీం అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది. 121 కోట్ల అంచనా వ్యయంతో నాగార్జునసాగర్ రైట్‌బ్యాంక్ కెనాల్‌కి విడుదలయ్యే నీటి సరఫరా ఆధారంగా ఈ భారీ మంచినీటి సరఫరా పథకాన్ని రూపకల్పన చేశారు. ఈనెల 31 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పథకాన్ని పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఐదేళ్లపాటు నిర్వహణ కూడా చేయాల్సి ఉంటుంది. పథకం నిర్వహణలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులైనా దెబ్బతిన్న రెండేళ్లపాటు డిసెట్‌లైబులిటి కూడా పరతుగా టెండర్లలో పేర్కొన్నారు. ఈ పథకం అమలు జరిగితే దర్శి మున్సిపాలిటికి శాశ్వతంగా నీటి సమస్యకు పరిష్కారం లభించినట్లే.

26-10Pg4 :Layout 1 1/1/02 6:29 AM Page 1

వార్త

ప్రపంచంలో ఎలాంటి సన్నివేశం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

దళారుల దోపిడీని అరికట్టలేరా?

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలు,ఎత్తులు, పైఎత్తులతో మునిగితేలుతూ సామాన్యుల సమస్యను గాలికి వదిలివేస్తున్నారు. అధికా రంలో ఉన్న పార్టీనేతలు అధికారపీఠాన్ని ఏమిచేసి అయి నా,ఎలాగైనా నిలబెట్టుకోవాలని సకల ప్రయత్నాలు చేస్తుంటే, విజయలక్ష్మిని కైవసం చేసుకొని అధికారాన్ని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా విపక్ష నేతలు పావులు కదుపుతున్నారు. ఈ అధికార,విపక్షాల ఆరాటపోరాటంలో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలతో పాటు బీదాబిక్కిల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మిగిలిన సమస్యలు ఎలావున్నా ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో వారూవీరు అనికాకుండా అన్నివర్గాలు విలవిల్లాడిపోతున్నాయి. ఒక్కరోజు ఉన్న ధర మరునటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇక ధరలు కొండెక్కడానికి కారణాలు, కారకులు ఎవరో,ఎవరికి చెప్పుకోవాలో,చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్య తరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. వ్యవసాయరంగంలో పెట్టుబడి పెరిగిపోతున్నది. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక, అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్క, అప్పులు చెల్లించలేక, ఆత్మాభిమానం చంపుకోలేక ప్రాణత్యాగాలు చేస్తున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోతున్నాయి. కొందరు దళారులు కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సుల పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులు అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నాయి. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల ఆవేదన తట్టుకోలేక నిగ్రహించుకోలేక దాడులు చేశారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే ప్రజలు మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. రైతు ప్రతినిధులతో, అన్నదాతల నుండే ఎన్నిక కావాల్సిన పాలకమండలికి ఎన్నికలకు దశాబ్దాలక్రితమే చరమగీతం పాడి నామినేషన్‌తో నియమించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. దీంతో భూమిలేనివారు కూడా ఎన్నికల కోసమే ఏదో కొంత భూమిని తమ పేరుమీద కొనుగోలు చేసో,లేక రాయించుకొనే రైతులుగా అవతారం ఎత్తుతున్నారు. మొత్తంమీద ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా బంధుమిత్రులనో, లేక తమ తోకలుగా, బాకాలుగా ఉన్న కొందరు రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. ఫలితంగా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి.ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు,ఎన్నికల్లో పోటీచేసే అవకాశం, సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు.పాలకుల దయాదాక్షిణ్యాలతో ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అవసరం అనుకుంటే పోటీగా ఇతరచోట్ల నుంచి రప్పించి మార్కెట్లో సరుకులనుదించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించిధరలు పెరిగిన తర్వాత మార్కెట్లో దించుతున్నారు. ఇలా ఇష్టంవచ్చిన రీతిలో ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఉదాహరణకు ఉల్లిగడ్డ తీసుకున్నా నిన్నటివరకు కిలో ఇరవై రూపాయల వరకే ఉంది. రైతులవద్ద ఎనిమిది నుండి పదిరూపాయలకే కొన్నారు. ఇప్పుడు పూర్తిగా రైతుల కళ్లల నుండి దాటివచ్చి దళారుల గోదాముల్లోకి చేరుకుంది. ఇప్పుడు కిలో యాభైకి చేరుకుంది. మరో నెలరోజుల్లో అది వంద రూపాయలు దాటే అవకాశంఉంది. అలాగే మొన్న టమోట ధర తీసుకున్నా గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రూ.200 వరకు పెరిగింది.ఇప్పుడు రైతులు పుష్కలంగా పండించేసరికి కిలో ఐదు, పదిరూపాయల కంటే ఎక్కువ అమ్మడంలేదు.ఏ సరుకు తీసుకున్నా ఇదేపరిస్థితి. పెసర్లు మార్కెట్లో కిలో రూ.150వరకు ఉంది. కానీ రైతుల వద్ద అరవై నుంచి ఎనభై వరకు కొంటున్నారు. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది వినియోగదారులు ఇటు రైతులు అల్లాడుతున్నా పాలకులు పెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఉల్లిగడ్డ ధరల పెరుగుదలతో అధికారాన్ని కోల్పోయిన కేంద్ర ప్రభుత్వ పెద్దలనుకూడా చూశాం. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

జలవివాదాల పరిష్కారంలో జాప్యమెందుకు?

బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని,న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది.ఇదితెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రధానికి లేఖరాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకంకోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగురాష్ట్రాలకు సంబంధించి ఉండాలి.దాన్ని ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు పరిమితంచేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు.

బొల్లిముంత సాంబశివరావు

దేశానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావడంతో రాష్ట్రాల మధ్య నీటి పంపకంలో తగవులు ముందుకువస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వం ఆ తగవులను పెంచుతున్నదే తప్ప పరిష్కారం చేయడం లేదు. కృష్ణానదీ జలాల పంపకంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిత్యతగవులుగా మార్చింది. ఈ నెల ఆరున కేంద్ర మంత్రివర్గం తెలుగు రాష్ట్రాలకు కృష్ణానీటి పంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్‌కు అప్పగించడం అందులో భాగం మాత్రమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణానది పెద్దనది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది.ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల మధ్య నీటి పంపకం కోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. కృష్ణా నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973 మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చే నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టిఎంసిల అంచనా వేసి, అందులో 25 శాతం మహారాష్ట్రకు, 50 శాతం కర్ణాటకకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం పేర్కొంది. మిగుల జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంటులో జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవడంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియడంతో దాన్ని పొడిగించకుండా బచావత్ ట్రిబ్యునల్ ఉండగానే, జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ ఎస్పీ శ్రీవాస్తవ,ఇతర సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. దీనిపేరు కృష్ణా వాటర్‌డిస్ప్యూట్‌ట్రిబ్యునల్. దీన్నే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈ ట్రిబ్యునల్ 2007 జులైలో పని ప్రారంభించి మూడు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత మొదటి ట్రిబ్యునల్ కేటాయింపును కొనసాగిస్తూనే 75 శాతం, 65శాతం మధ్య ఉన్న 448 టిఎంసిల్లో మహారాష్ట్రకు 81 టిఎంసిలు, కర్ణాటకకు 177 టిఎంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 190 టిఎంసిలను అంతకుముందు కేటాయింపులు అదనంగా కేటాయిస్తూ 2010లో తీర్పును వెలువరించింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు 1001, కర్ణాటకకు 911, మహారాష్ట్రకు 666 టిఎంసిలుగా పేర్కొంది. ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 524 అడుగులకు పెంచుకోవడానికి కర్ణాటక ప్రభుత్వానికి అనుమతించింది. దీన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీం కోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేసింది. ఆనకట్ట ఎత్తు పెంచడం వలన అది నిండిన తర్వాతనే దిగువకు నీరు విడుదల

చెబుతూ వచ్చారు. ఫలితంగా తెలంగాణ ప్రజల్లో విద్వేషబీజం నాటుకుంది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టిఎంసిల నీటిని ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపకం చేయడం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఆంధ్రాకు ఎక్కువ నీటిని కేటాయింపు రావడానికి దిగువన ఉండటం వంటి కారణాలు కారణంగా ఉన్నాయి. ఇంతకుముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దానివాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కోరుతున్నది. దానికోసం 2014లో కేంద్రానికి లేఖ రాసింది. కేంద్రం మాత్రం పాత ట్రిబ్యునల్‌కు రెండు సంవత్సరాలను పొడిగించింది. తిరిగి కేటాయింపుల కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది. కృష్ణానది నీటి జలాలను నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలు ఉండాలి. మహారాష్ట్ర, కర్ణాటకను మేనేజ్‌మెంట్ బోర్డునుంచి మినహాయించటమంటే వాటిని వివాదం నుండి తప్పించడమే. తెలంగాణ, ఎపిలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయడమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి తగవులు ప్రారంభమైనాయి. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ ఏర్పడినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండు రాష్ట్రాలకు ఎంత నీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్ప సమస్య పరిష్కారంవైపు బోర్డు వెళ్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయి. అనేక సార్లు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది.బోర్డు,సమావేశం ఏర్పాటు చేసినా తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు, ఆంధ్రా ఇంజినీర్లతో మాట్లాడటానికే అంగీకరించని పరిస్థితులు ఏర్పడ్డాయి. కృష్ణారివర్ మేనేజ్‌మెంట్‌బోర్డును పక్కన పెట్టిరెండు రాష్ట్రాలు నీటి పథకాలను ప్రకటించడం ప్రారంభించాయి.కరవు ప్రాంతమైన రాయలసీమప్రాంతానికి నీరు అందించేందుకు ఎపి ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రకటించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకంవిస్తరణ, సంగమేశ్వర,హంద్రీనీవా పథకాలపూర్తికి నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు, పాలమూరు- రంగారెడ్డి భక్తరామదాసు,మిషన్‌భగీరథ, నెట్టిసపాడుప్రాజెక్టుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నది. కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. కొత్తట్రిబ్యునల్ ఏర్పాటుచేసి నీటి పంపకం చేయాలని, పాత పంపకాలను పక్కన పెట్టి 50:50 శాతం నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉన్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ప్రధాని అధ్యక్షతన జరిగిన మంత్రివర్గసమావేశంలో తెలుగు రాష్ట్రాలమధ్య కృష్ణాజలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్-2కు అప్పగించడం జరిగింది. విభజనచట్టంలోని సెక్షన్ 5(1)నియమించిన తేదీనుంచి 10 సంవత్సరాలకుమించని కాలానికి నిర్ణయంకింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ విభ జన సెక్షన్‌లోని సెక్షన్ 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది.ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల ను సేకరించడంతోపాటు అంతరాష్ట్ర నదీజలాల చట్టం1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది. తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్-1ప్రకారమే నీటి పంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన కేంద్రప్రభుత్వం ఆకస్మాత్తుగా కృష్ణాజలాల పరిష్కార బాధ్యత కృష్ణావాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్-2కి అప్పగించడంలో దాగిఉన్న మర్మమేమిటి? మరి కొద్ది రోజుల్లో తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో బిజెపి గెలుపు కష్టంగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని,న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది.ఇది తెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్ రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకం కోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగు రాష్ట్రాలకు సంబంధించి ఉండాలి. దాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితం చేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు. ●

దేశ ఆర్థిక వ్యవస్థపై చమురు ధరల ప్రభావం

మోటె చిరంజీవి

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరల విషయంలోనూ ఎన్నికల సమయంలో తగ్గించడం తర్వాత పెంచడం జరుగుతుంది. మా ఇంటికి వస్తే ఏంతెస్తావ్, మీ ఇంటికి వస్తే ఏమిస్తావ్ అన్నరీతిలో వ్యవహరిస్తుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్న దశలోనూ ఆ ఉపశమనాన్ని ప్రజలకు కలిగించకపోవడం దారుణం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో చమురు ధరలు రికార్డుస్థాయిలో పెరిగినందున ఆయిల్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, ఆ నష్టాలను పూడ్చుకోవాల్సి ఉన్నందున ధరలేమి తగ్గవు అని చావు కబురు చల్లగా చెప్పినట్లుగా చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. యుద్ధంవేళ రష్యా మనకు తక్కువ ధరకే చమురు ఇచ్చినందున ఆయిల్ కంపెనీలు లాభపడ్డాయి. కానీ ఈ విషయాన్ని కావాలనే దాచిపెట్టింది కేంద్రం. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ ధరలు ఒకే స్థాయిలో స్థిరంగా ఉన్న పరిస్థితుల్లో ఉత్పత్తికి మరింతగా కోత విధించేందుకు రెడీఅయ్యాయి. చాలాకాలం వరకు నిలకడగా ఉన్న చమురు ధరలు పెంచేందుకు ఉత్పత్తిలో మరింత కోత విధించడమే ప్రధాన అంశం. చమురు ఉత్పత్తి దేశాలైన సౌదీ అరేబియా, రష్యా, ఓపెన్ ఇతర దేశాలతో సంప్రదింపులు జరిపినా కూడా చమురు ధరలు తగ్గడం లేదు. వీయన్నా కేంద్రంగా పనిచేస్తున్నటువంటి 23 సభ్య దేశాల ఓపెక్ ఈ విషయంలో మిశ్రమ సంకేతాలను ఇస్తుందని, మాధ్యంలో ఉన్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఎప్పటికీ పుంజుకొని ఆయా దేశాలకు చెందినటువంటి ట్రావెల్ రంగం, ఇతర పరిశ్రమలు, ఆయిల్ సరఫరా కోసం పరుగులు తీస్తూనే ఉన్నాయి.20 లక్షల బ్యారెళ్ల ఉత్పత్తి కోత విధించిన తర్వాత కూడా చమురు ధరలు తగ్గుతూనే వస్తున్నాయి. అంతకుముందు ఏప్రిల్‌లో సౌదీసహా పలు ఓపెక్ దేశాలు రోజుకు 11.6కోట్ల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి కోత అమలు చేశాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 87 డాలర్లకు వెళ్లిన ఆ తర్వాత క్రమంగా దిగివస్తూ ప్రస్తుతం 75 డాలర్ల వద్ద ఉంది. తాజాగా జులైలో క్రూడ్ ఉత్పత్తిని రోజుకు 10 లక్షల బ్యారెళ్ల వరకు తగ్గిస్తున్నట్లు సౌదీ అరేబియా తెలిపింది. ఇదిలా ఉంటే మరోకవైపు అమెరికాలో క్రూడాయిల్ ధర 70 డాలర్ల కన్నా దిగువకు రావడం ఆ దేశానికి కలిసి వచ్చింది. అలాగే యూరోపియన్ యూనియన్‌కు చెందినటువంటి 20 దేశాల్లో కూడా ద్రవ్యోల్బణం కాస్తంత అదుపులో ఉందని దానికి తోడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత యేడాది భారీ నిల్వలు విడుదల చేసిన అనంతరం ఇటీవల ఆ నిల్వలను తిరిగి భర్తీ చేశారు. దీనివల్ల ఓపెక్ కోతల గురించి అమెరికన్ అధికారులు ఏమి కలత చెందవద్దని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ భిన్నకోణంలో మార్చడానికి తలపెట్టినటువంటి అభివృద్ధి, ప్రాజెక్టులకు నిధులు సమకూరాలంటే ఆయిల్ ధరలు నిలకడగా గరిష్ట స్థాయిలో ఉండాలని సౌదీ భావిస్తుంది. తన వ్యాయా కట్టుబాట్లని తీర్చాలంటే సౌదీకి బ్యారెల్ ఆయిల్ ధర 80నుంచి 90 డాలర్లు ఉండాలని ఐఎంఎఫ్ అంచనా. ఆయిల్ ధరల క్షీణతపై ఎలాంటి ఊహాగానాలు వదిలిన స్పెక్యులేటర్ల భరతం పడతామని అబ్దుల్ జీజ్ బిన్ సల్మాన్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇది ఇలా వుంటే రష్యా మాత్రం ఇండియా, చైనా, టర్కీ వంటి కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు క్రూడాయిల్ ధర తక్కువగా ఉండాలనే భావి స్తుంది.ఏదిఎలావున్నా ఓపెక్ ప్లస్ దేశాలపై భిన్న రకాల ఒత్తిడులు వస్తున్నాయన్నమాట వాస్తవం. భారత్‌కు సరసమైన ధరలకు రష్యా నుంచి క్రూడాయిల్ సరఫరా అవుతుంది. మే నెలలో మరో రికార్డును నమోదు చేసింది.రష్యన్ క్రూడాయిల్ దిగుమతులు సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ అమెరికా దేశాల నుంచి ఉమ్మడిగా కొనుగోలు చేస్తున్న క్రూడాయిల్ పరిమాణాన్ని పెంచాయి. మే నెలలో రష్యా నుంచి భారత్‌కు రోజుకు 19.6 కోట్ల బ్యారెళ్ల చమురు సరఫరా అయినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. ఏప్రిల్‌లో నమోదు చేసిన రికార్డును ఇది దాటిపోయింది. 2021 ఫిబ్రవరి తర్వాత నమోదైన కనిష్టస్థాయి చూసినట్లయితే సౌదీ అరేబియా నుంచి 5.6 లక్షల టన్నులకు పడిపోయింది. దేశంలో ఒకరాష్ట్రంలో ఒక్కో రేటుతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీనిద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఉత్పత్తి కోతకు ఓపెక్ దేశాలు అన్నీ కూడా చమురు ధరలు మళ్లీ పెరుగుతాయని అంటున్నారు విశ్లేషకులు. చమురు ధరలు పెరగడం వల్ల రవాణా సౌకర్యానికి ఇబ్బంది కలుగుతుంది. అనేక పరిశ్రమ లకు చమురు ప్రధాన ఇన్‌పుట్. ముడి చమురు ధరలు పెరిగినప్పుడు సహజంగా ఇన్‌పుట్ ఖర్చులు, మొత్తం ఉత్పత్తి ఖర్చులు కూడా పెరుగుతాయి. ●

వ్యాపారంగా మారుతున్న ఎన్నికలు!

గడీల సుధాకర్ రెడ్డి

ఐదేళ్లకోసారి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు తంచనుగా వస్తూనే ఉన్నాయి.కానీ రానురాను అసెంబ్లీ,పార్లమెంటు సభ్యులంతా ధనికుల కుటీరాలుగా మారిపోయి ప్రజా శ్రేయస్సు కై ఉపయోగించాల్సిన ధనమంతా ఎన్నికల్లో గెలవడానికి కోట్ల రూపాయలు వృధాఖర్చు చేసే అత్యంత నీచ, దుష్టసంస్కృతి పాతుకపోవడం ప్రపంచ దేశాలలో భారతదేశ ఎన్నికల విధానం ప్రజాస్వామ్యం పేరిట ధనస్వామ్యంగా మారి అభాసుపాలు అవుతుంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను నయాపైసా మందం పట్టించుకోకపోగా ప్రజావ్యతిరేక విధానాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మరింత దిగజార్చే విధానాలు అవలంబిస్తూ వస్తున్నారు. తత్ఫలితంగా అన్నదాతల విద్యార్థుల ఆత్మహత్యలు, బలవన్మరణాలు, సంసారాలను వెళ్లదీయలేని పరిస్థితుల్లో అనేక ఆత్మహత్యలు నిత్యకృత్యమైనా ఏఒక్క పార్టీ నాయకుడు చిత్తశుద్ధితో ప్రజాసమస్యలను తీర్చడానికి ప్రయత్నించుకోగా ప్రజల పాలిట గుదిబండలాగా రకరకాల ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సగటు మనుషులను పట్టి పీడించడమే నిత్యకృత్యమైపోతుంది. ప్రజాహితాన్ని కొరకై కృషి చేసే సామాజికవేత్తలను, మేధావులను, కవులను, రచయితలను, లాయర్లను అక్రమ కేసులు బనాయించి జైళ్లకి పంపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫాసిస్ట్ పాలనకు దారివేస్తున్నారు. ఎన్నికల్లో దుబారాగా ఖర్చు పెట్టిన ధనానికి పదింతలు, వందింతలు వెయ్యింతలు దండుకోడానికి చేయకూడని అవినీతి పనులెన్నో చేస్తూ సహజ వనరులన్నీ కార్పొరేట్ల వశం చేస్తూ మానవ సమాజానికి చేయకూడని కీడెంతో చేస్తున్నారు. అభివృద్ధి అనే పదాన్ని మాత్రం నిరంతరం మూడు దశాబ్దాలుగా ఊదరకొడుతూనే ఉన్నారు. వీళ్ల దృష్టిలో బహుళజాతి కంపెనీల వ్యాపార విస్తరణనే, కార్పొరేట్ల అభివృద్ధే, పెట్టుబడిదారుల అభివృద్ధే దేశాభివృద్ధి. దేశమంటే సాధారణ ప్రజలు కాదు. దేశమంటే కార్పొరేట్లు. వాళ్ల కంపెనీలు. వాళ్ల నిరర్థక వస్తుసామాగ్రి అమ్మకాలు. దేశంలో నిరుద్యోగం పతాక స్థాయికి చేరింది. వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం లేక కునారిల్లిపోతుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలను మూసివేసినారు. ప్రకృతి గుండెలో విష రసాయనాలను నింపే ఫార్మా కంపెనీలు మాత్రం విపరీతంగా ప్రభుత్వ రాయితీలతో పురుడుపోసుకుంటున్నాయి. ఇదే అభివృద్ధికి సూచికనా? ఇంతలా ఫార్మాకంపెనీల పెరుగుదల అవసరమా? పచ్చటి వైవిధ్యభరితమైన పంటచేళ్లను అధిక దిగుబడుల పేరుతో, హరిత విప్లవం పేరుతో వరిపత్తి పంటలకే పరిమితం చేస్తూపంటల్లో మోనో కల్చర్‌ను వృద్ధి చేయడమే రోగకారక రసాయనపూరిత పంటల వ్యవసాయమే అభివృద్ధికి సూచనా?ఏది అసలైన అభివృద్ధి?ఓటర్లను ప్రజాసంక్షేమ పథకాల పేరున రకరకాల పింఛన్లు, వగైరా వథకాలతో మభ్యపెట్టి భిక్షగాళ్లుగా చేస్తూ అడుక్కుతినే వ్యవహారాన్ని పెంపొందించడం న్యాయమేనా? స్వయం సమృద్ధి

26-10Pg5:Layout 1 1/1/02 6:30 AM Page 1

ఇద్దరు భారతీయ అమెరికన్లకు అగ్రరాజ్య అత్యున్నత శాస్త్రీయ అవార్డులు



వాషింగ్టన్, అక్టోబరు 25: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇద్దరు భారతీయ-అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికా అత్యున్నత శాస్త్రీయ అవార్డులు వరించాయి. అశోక్ గాడ్గిల్‌కు ప్రతిష్ఠాత్మక 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్'), సుబ్ర సురేశ్‌కు 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్' పురస్కారాలు దక్కాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ అవార్డులతో వారిని సత్కరించారు. 1950లో ముంబైలో పుట్టిన అశోఖన గాడ్గిల్, ముంబై విశ్వవిద్యాలయం, ఐఐటి కాన్పూర్‌ల నుంచి భౌతిక శాస్త్రంలో డిగ్రీలు పొందారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేశారు. 1980లో లారెన్స్ బర్క్‌లీ నేషనల్ లాబొరేటరీలో పనిచేసి రిటైరయ్యారు. కాలిఫోర్నియా యూనివర్సిటీలోని సివిల్, పర్యావరణ ఇంజినీరింగ్ విభాగంలో గౌరవ ప్రొఫెసర్‌గా ఉన్నారు. తక్కువ వ్యయంతో కూడిన సురక్షిత తాగునీటి సాంకేతికతలు, సమర్థవంతమైన ఇంధన స్టవ్‌లు, విద్యుత్తు దీపాల అభివృద్ధిలో కృషి చేశారు. ఆయన పరిశోధనా ఫలాలు 10 కోట్లకుపైగా ప్రజలకు మేలు చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు జీవనాధార వనరులను అందించినందుకుగానూ గాడ్గిల్‌కు ఈ అవార్డును అందించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ముంబైకి చెందిన సుభ్ర సురేశ్ 1956లో జన్మించారు. ఐఐటి మద్రాస్‌లో బీటెక్, లోవా స్టేట్ యూనివరినసటీ నుంచి మాస్టర్స్ ఎంఐటి నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి పూర్తిచేశారు.

1983లో బ్రౌన్ యూనివరినసటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అతి పిన్న వయస్కుడైన ఫ్యాకల్టీ సభ్యుడిగా చేరారు. అనంతరం నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (ఎన్ఎస్ఎఫ్)కు డైరెక్టర్ అయ్యారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి ఆసియా-అమెరికన్ సురేశ్ కావడం విశేషం. 2023లో బ్రౌన్ యూనివర్సిటికీ తిరిగి వచ్చారు. ఇంజినీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్‌లో చేసిన పరిశోధనలు, ముఖ్యంగా మెటీరియల్ సైన్స్‌లో అధ్యయనానికి గుర్తింపుగా ఆయన 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్'ను అందుకున్నారు.

హమాస్ ఉగ్రవాదులపైకి ఇజ్రాయెల్ అత్యాధునిక ఆయుధాలు!

జెరూసలెం, అక్టోబరు 25: హమాస్ ఉగ్రవాదులపై యుద్ధంలోకి ఇజ్రాయెల్ తన అమ్ములపొది నుంచి అత్యాధునిక ఆయుధాలను బయటకు తీస్తోంది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ గురించి మాత్రమే మనకు తెలుసు. తాజాగా ఐరన్ స్టింగ్ అనే అత్యాధునిక ఆయుధ వ్యవస్థను కూడా రంగంలోకి దించింది. గాజాపట్టీలో జనావాసాల మధ్య నుంచి రాకెట్లను ప్రయోగించే లాంచర్లను ధ్వంసం చేయడానికి దాదాపు పదిరోజులక్రితమే ఐరన్‌స్టింగ్ అనే ఆయుధాన్ని వాడటం మొదలుపెట్టింది. ఈ విషయాన్ని స్వయంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తన వెబ్‌సైట్ ఐడిఎఫ్.ఐఎల్‌లోనే ప్రకటించింది. తొలిసారి కదనరంగంలోకి ఈ ఆయుధాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇటీవలే ఐరన్ స్టింగ్ దాడులకు సంబంధించిన చిత్రాలను ఆ దేశ వాయుసేన పోస్టు చేసింది. యుద్ధాల్లో వాడేందుకు ఐరన్ స్టింగ్ పేరిట 120 ఎంఎం మోర్టార్ ఇజ్రాయెల్ తయారు చేసింది. కాకపోతే దీనికి గైడెడ్ వ్యవస్థ ఉంది. దీనిని స్టీల్ స్టింగ్ అని కూడా పిలుస్తారు. అత్యంత కచ్చితత్వంతో టార్గెట్‌ను ధ్వంసం చేస్తుంది. ఇది భూతల ఆపరేషన్ల స్వరూపాన్నే పూర్తిగా మార్చేస్తుంది. దీనిని గేమ్ ఛేంజర్‌గా ఐడిఎఫ్ భావిస్తోంది. హమాస్ రాకెట్ లాంచర్లు, సొరంగాలపై ఇది తమకు పైచేయి సాధించి పెడుతుందని చెబుతోంది. సాధారణ మోర్టార్ గుండును పేల్చినప్పుడు అది లక్ష్యానికి కొంత అటూఇటుగా తాకుతుంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు, పౌర నిర్మాణాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కానీఐరన్‌స్టింగ్‌లోని గైడెడ్ వ్యవస్థతో శత్రుస్థావరాలను లేదా వారికి చెందిన వ్యవస్థలను అత్యంత కచ్చితత్వంతో చేదించడానికి ఇది అనువుగా ఉంటుంది. హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో సామాన్య ప్రజల మరణాలను వీలైనంత వరకు తగ్గించేందుకు ఐరన్ స్టింగ్‌లను రంగంలోకి దించింది. ముఖ్యంగా మానవకవచాలను వాడే హమాస్‌ను ఎదురోనక్వధానికి ఇదే మెరుగైన ఆయుధమని గ్రహించింది. ఇజ్రాయెల్ సైన్యంలోని అత్యుత్తమ దళాల్లో ఒకట్రెన సైరెట్ మాగ్లాన్ ప్రస్తుతం ఐరన్ స్టింగ్‌లను వాడుతున్నట్లు ఆ దేశ వాయుసేన ద్వారా తెలిసింది. అత్యాధునిక సాంకేతిక ఆయుధాలను వాడి శత్రువులకు అత్యంత సమీపంలో నుంచి పోరాడటం ఈ గ్రూపు ప్రత్యేకత. దీనిని యూనిట్ 212 అని కూడా అంటారు. ఇది ఐడిఎఫ్ కమాండో బ్రిగేడ్‌లో భాగం. మాగ్లాన్ అంటే పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడం తెలిసిన పక్షి అని అర్థం.1986లో ఈ గ్రూప్‌ను స్థాపించినా దీని వివరాలు 2006 వరకు గోప్యంగానే ఉంచారు.ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తాలి బెన్నెట్ కూడా ఒకప్పుడు ఈ విభాగంలో సభ్యుడే. తాజాగా హమాస్‌పై యుద్ధంలో ఈ గ్రూపు అక్టోబర్ 7వతేదీన జరిగిన బ్యాటిల్ ఆఫ్ జికిమ్‌లో పాల్గొన్నట్లు ఐడిఎఫ్ వీడియోను బట్టి తెలుస్తోంది. సంప్రదాయ మోర్టార్‌తో ఒక్క రౌండ్‌తో లక్ష్యంపై దాడి చేయడం కొంచెం కష్టం. కానీ ఐరన్ స్టింగ్‌లోని గైడెడ్ మోర్టార్‌తో ఒకే రౌండ్‌తో అనుకున్న టార్గెట్‌ను చేదించవచ్చు. ఫలితంగా అదనపు రౌండ్ల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. అంతేకాదు. అత్యంత ఖచ్చితత్వంతో జరిగే దాడి చూసి శత్రువు బెంబేలెత్తుతాడు. దీంతో ప్రత్యర్థి గ్రూపు మానసికంగా కుంగి, గందరగోళానికి గురవుతుంది.

'పౌర మరణాలు ఆందోళనకరం'! ప్రత్యేక చర్చలకు భారత్ పిలుపు

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు, పెద్దఎత్తున ప్రాణ నష్టంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. శాంతి స్థాపనకు అవసరమైన పరిస్థితులను సృష్టించేందుకు, హింసను విడనాడి ప్రత్యక్ష చర్చలను పునఃప్రారంభించేందుకు ఇరు పక్షాలు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో భారత ఉప శాశ్వత ప్రతినిధి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ, ఇజ్రాయెల్-పాలస్తీనా సమస్యకు చర్చలతో కూడిన ద్విదేశ పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇజ్రాయెల్ భద్రతా సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇరుపక్షాల దాడుల్లో పౌర మరణాలు ఆందోళనకరమని, ప్రజలకు ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించాలన్నారు. గాజాలో మానవతా సంక్షోభానికి తెరదించాలని విజ్ఞప్తి చేశారు.

గాజా ప్రజలకు మానవతా సాయం అందించేందుకు ప్రపంచ దేశాలుచేస్తున్న ప్రయత్నాలను భారత్ స్వాగతించింది. తమ దేశం తరపున ఔషధాలు, పరికరాలు సహా 38 టన్నుల సామగ్రిని చేరవేసినట్లు రవీంద్ర వెల్లడించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పాలస్తీనాకు మానవతా సాయం కొనసాగిస్తామన్నారు. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, సమాచార సాంకేతికత తదితర రంగాలతో కూడిన ద్వైపాక్షిక అభివృద్ధి భాగస్వామ్యం ద్వారా పాలస్తీనా ప్రజలకు భారత్ తన మద్దతు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావన తెచ్చి పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధి చాటుకుంది. అయితే పాక్ వ్యాఖ్యలను స్పందించడానికి కూడా అనర్హమైనవిగా పరిగణిస్తున్నట్లు, సమాధానం ఇచ్చి వాటికి గౌరవాన్ని తీసుకురాలేమని భారత ప్రతినిధి ఆర్.రవీంద్ర దీటుగా బదులిచ్చారు.

ఇజ్రాయెల్ సొంత నిర్ణయాలు తీసుకోగలదు: బైడెన్

హమాస్ మిలిటెంట్లతో పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి తన మద్దతు ప్రకటించింది. అలాగే ఇజ్రాయెల్ సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. భూతల దాడుల్ని వాయిదా వేయాలని మీరు ఇజ్రాయెల్‌ను కోరుతున్నారా? అని అడిగిన ప్రశ్నకు బైడెన్ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. గాజాపై భూతల దాడులను ప్రస్తుతం వాయిదా వేయాలని బైడెన్ యంత్రాంగం ఇజ్రాయెల్‌కు సూచించినట్లు యుఎస్ అధికారులను ఉటంకిస్తూ పలు కథనాలు వెలువడ్డాయి. ఈ దాడుల్ని వాయిదావేయడం వల్ల బందీలను విడిపించేందుకు ప్రాంతీయ శక్తులతో చర్చించడానికి తమకు మరింత సమయం లభిస్తుందని పేర్కొన్నట్లు తెలిపాయి. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ గాజా సరిహద్దులో సైన్యం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భూతల దాడులపై తమ దృష్టి ఉందని వెల్లడించారు.' తదుపరి అంకానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

హమాస్ కమాండర్ ముబాషర్ హతం: ఐడీఎఫ్

ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఇవాళ మరో అటాక్ చేశాయి. ఆ దాడుల్లో నార్త్ ఖాన్ యూనిస్ బెటాలియన్‌కు చెందిన కమాండర్ తైసిర్ ముబాషర్ హతమయ్యాడు. గతంలో హమాస్ నేవీ దళానికి ముబాషర్ హైడ్‌గా చేశాడని ఐడీఎఫ్ తెలిపింది. హమాస్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వెప్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్‌లో అనేక కీలక పదవులను అతడు చేపట్టాడు. మిలటరీ ముబాషర్‌కు విస్తృతమైన అనుభవం ఉందని, కమాండర్‌గా ఉగ్రదాడులకు ప్లాన్ వేశాడని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. 2002లో అజ్మీనా ప్రీ మిలిటరీ అకాడమీలో జరిగిన పేలుడుకు ప్రధాన సూత్రధారి ముబాషర్ అని ఐడీఎఫ్ తెలిపింది. 2005లో గాజా స్ట్రిప్ వద్ద జరిగిన దాడులకు సూత్రదారి అని ఐడీఎఫ్ వెల్లడించింది.

రాముడిని ఇంకా ఎన్నిసార్లు వాడుకుంటారు?

ప్రధాని మోడీపై కపిల్ సిబాల్ విమర్శలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: రాజకీయ లబ్ధి కోసం శ్రీరాముడిని బీజెపి వాడుకుంటోందని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ విమర్శించారు. రాముడిని వాడుకుంటున్నారే కాని రాముడిలో ఉన్న సద్గుణాలు బీజెపిలో మాత్రం కనిపించడం లేదన్నారు. ఇంకెంతకాలం రాముడిని వాడుకుంటారని ప్రధాని మోడీని ఉద్దేశించి సిబాల్ ప్రశ్నించారు. త్వరలోనే అయోధ్యలోని రామాలయంలోకి శ్రీరాముడు రాబోతున్నాడని, వచ్చే శ్రీరామ నవమికి ఆలయంలో జరిగే పూజలు ప్రపంచానికి ఆనందాన్ని కలిగిస్తాయని మోడీ ట్వీట్ చేశారు.సమాధానంగా కపిల్ సిబాల్ రాముడిలోని కరుణ, ప్రేమ, విధేయత, ధైర్యసాహసాలు, శౌర్యం మీలో కనిపించవని ఆయన సద్గుణాలను మీరెందుకు స్వీకరించరని ప్రశ్నించారు.

14మంది చిన్నారులకు హెచ్ఐవి , హెపటైటిస్ రక్తమార్పిడిలో నిర్లక్ష్యంపై విమర్శలు

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : రక్తమార్పిడి చేసే సమయంలో నిర్లక్ష్యం14 మంది చిన్నారుల జీవితాలను ప్రమాదంలో పడేసింది. కలుషిత రక్తం ఎఇక్కంచడం వల్ల వారికి హెచ్ఐవీ,హైపటైటిస్, బి.సీ సోకినట్లు తేలిపింది. ఉత్తరప్రదేశ్‌లోకి కాన్పూర్‌కు చెందిన లాలా లజపతిరాయ్ ఆసుపత్రిలో ఈఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది.ఆ 14 మంది చిన్నారులు తలసేమియాతో బాధపడుతున్నారు. వారికి ఎప్పటికప్పుడు రక్తమార్పిడి చేయించుకుంటున్నావారిలో ఏడుమందికి హైపటైటిస్ బీ,ఐదుగురికి హైపటైటిస్ సీ, ఇద్దరికి హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు గుర్తించారు. ఆ పిల్లలంతా ఆరు నుంచి 16 ఏళ్ల మధ్య వయసు వారే. ఇప్పటికే తల సేమియాతో బాధపడుతోన్న వీరిలో ఈ వైరస్‌లు మరింత ఇబ్బంది పెడతాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మన ఆరోగ్య వ్యవస్థను డబుల్ ఇంజన్ ప్రభుత్వం మరింత ఆనారోగ్యంగా మార్చింది. తల సేమియాతో బాధపడుతోన్న14 మంది చిన్నారులకు కలుషితమైన రక్తం ఎక్కించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది.

ఇంతటి దారుణమైన నిర్లక్ష్యవైఖరి సిగ్గు చేటు.దసరా సందర్భంగా పది తీర్మానాలు చేసుకోవడం గురించి ప్రధాని మోడీ మాట్లాడారు.కానీ ఆయన ఎన్నడైన బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల జవాబుదారీ గురించి ఆలోచించారా? అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. ఆ పిల్లలంతా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు. వీరికి అత్యవసర సమయాల్లో పలు ప్రవైటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం ఎక్కించారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఇన్ఫెక్షన్లు సోకడానికి కారణాలు గుర్తిస్తున్నట్లు కాన్పూర్ వైద్యాధికారులు వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ఆగ్రహం

రాజీనామా చేయాలని డిమాండ్

జెరూసలెం, అక్టోబర్ 25: ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్‌పై ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. గాజాలో అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘన జరుగుతోందనే విషయం క్లియర్‌గా కనపడుతోందని అన్నారు. అంతర్జాతీయ మానవతా చట్టాలకు ఏ ఆయుధ పోరాటం కూడా ఎక్కువ కాదని చెప్పారు. హమాస్ చేసిన దాడులు ఒక్కసారిగా జరిగినవి కాదని,గత 56 ఏళ్లుగా పాలస్తీనియన్లు దారుణమైన ఆక్రమణను అనుభవిస్తున్నారని చెప్పారు.ఇజ్రాయెల్ వెంటనే కాల్పులను విరమించాలని అన్నారు. గుటెరస్ చేసిన వ్యాఖ్యలపై అక్కడే ఉన్న ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కోహెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుటెరస్‌పై వేలెత్తి చూపుతూ ఆయనపై మండిపడ్డారు. మిస్టర్ సెక్రెటరీ జనరల్, మీరు ఏ ప్రపంచంలో బతుకుతున్నారని ప్రశ్నించారు. హమాస్ చేసిన సింగిల్ అటాక్‌లో తమ దేశానికి చెందిన ఎంతో మంది పిల్లలతో పాటు అనేక మంది ప్రాణాలుకోల్పోయారని అన్నారు. గాజా ఆక్రమణ కోసమే ఈ దాడులు అనే వ్యాఖ్యలపై కోహెన్ స్పందిస్తూ 2005లో పాలస్తీనీయులకు గాజాను చివరి మిల్లీమీటర్ వరకు ఇజ్రాయెల్ అప్పగించిందని చెప్పారు. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ గుటెరస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు చేసిన దాడిలో కనీసం 1,400 మంది చనిపోయారు. 220 మందికి పైగా ప్రజలను బందీలుగా తీసుకెళ్లారు. దీంతో గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగింది. ఇప్పటి వరకు కనీసం 5,700 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో హతమయ్యారు.

డివైడర్‌ను ఢీకొట్టిన మాజీ సీఎం కారు..

రావత్‌కు స్వల్పగాయాలు

సిమ్లా,అక్టోబరు 25 : కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ మాజీముఖ్యమంత్రి హరీశ్ రావత్ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీశ్ రావత్‌కు పెను ప్రమాదం తప్పింది.ఉదమ్ సింగ్ నగర్ జిల్లాలో ఆయన కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రావత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి కొందరు కార్యకర్తలతో కలసి ఆయన హల్ద్వానీ కాశీపుర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బజ్‌పూర్ రైల్వే క్రాసింగ్ సమీపంలో ఓ వాహనాన్ని ఓవర్ టేక్‌చేసేందుకు ప్రయత్నించే క్రమంలో హరీశ్‌రావత్ కారు డ్రైవర్ వాహనం పై నియంత్రన కోల్పోవడంతోఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు ఇదే విషయాన్ని హరీశ్ రావత్ తన ఎక్స (ట్వీటర్‌లో)ఖాతాలో షర్ చేసుకున్నారు. కారు డ్రైవర్ డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో తనక స్వల్పగాయాలైనట్టు పేర్కొన్నారు. ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. తనతో ప్రయాణించిన వారూ క్షేమంగా ఉన్నారన్నారు.

మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు కారణాలపై నోరు మెదపని బీజింగ్!

బీజింగ్, అక్టోబరు 25: రెండు నెలలుగా కనిపించకుండా పోయిన రక్షణ శాఖ మంత్రి జనరల్ లీ షాంగ్‌ఫూను చైనా ప్రభుత్వం పదవి నుంచి సాగనంపిన విషయం విదితమే. అయితే కేవలం అతడే కాకుండా ఆర్థిక శాఖ మంత్రి లియు కున్ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వాంగ్ జిగాంగ్‌లపైనా జిన్‌పింగ్ ప్రభుత్వం వేటు వేసింది. వీరిద్దరి ఉద్వాసనకు గల కారణాలను వెల్లడించలేదు. దీంతో ఒకేసారి ముగ్గురు మంత్రులను తొలగించినట్ల యింది. లియు కున్ స్థానంలో లాన్ ఫోవాన్, జిగాంగ్ స్థానంలో యిన్ హెజున్‌లకు బాధ్యతలు అప్పగించినట్లు చైనా అధికారికంగా ప్రకటించినట్లు ఒక కథనం తెలిపింది. ఇదిలా ఉండగా, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మూడోసారి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి చాలా మంది పారిశ్రామికవేత్తలు, మంత్రులు అదృశ్యమవుతున్నారు. ఈ యేడాది మేలో నాటి విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ ఇలానే మాయమయ్యారు. తర్వాత కొన్ని రోజులకు ఆయన్ను పదవి నుంచి తప్పించి, ఆ బాధ్యతలను అంతకుముందు నిర్వహించిన వాంగ్ యీకే అప్పగించారు. ఈ యేడాది మార్చిలో రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ లీ షాంగ్‌ఫూ కూడా ఆగస్టు 29 తర్వాత అదృశ్యమయ్యారు. ఆయన్నూ పదవి నుంచి తొలగించినట్లు కొన్ని కథనాలు వెల్లడయ్యాయి.

సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : 2024లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ నేత కీలక ప్రకటన చేశారు. క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.మహారాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకిచెందిన సీనియర్ నేత సుశీల్ కుమార్ షిండే రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రటించారు. ప్రస్తుతం ఆయన వయసు 82 ఏళ్ల అయితే, రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటికీ పార్టీకి అవసరమైనప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ మేరకు నేషనల్ ఛానెల్‌తో షిండే మాట్లాడుతూ .. నేను రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటీ పార్టీకి అవసరమైనప్పుడల్లా అందుబాటులోనే ఉంటాను. రెండేళ్ల క్రితమే ఈనిర్ణయం తీసుకున్నాను. ఇక రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సోలాపూర్ నియోజకవర్గం నుంచి తన కూతురు ప్రణితి షిండే పోటీ చేయాలని కోరుకున్నట్లు తెలిపారు.నేను సోలాపూర్ నుంచి పోటీ చేసేవాడవినని.. ఇప్పుడు ఆస్థానం నుంచి నా కూతురు ప్రణితి షిండేపోటీ చేయాలనేది నా కోరిక.

ఇదే విషయాన్ని పార్టీ దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే,చివర్లో ఎవరు పోటీ చేయలనేది ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫలా స్థానం నుంచి పోటీ చేయాలన్న తమ కోరికను వ్యక్తం చేస్తున్నాన్ను. అనిచెప్పుకొచ్చారు. కాగా షిండేకూతురు 42 ఏళ్ల ప్రణతికి షిండే ప్రస్తుతం రాజకీయాల్లో ఉంది. ఆమె ఇప్పటికే సోలాపూర్‌సిటీ నుండి సిటీ సెంట్రల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడుసార్లు శాసనసభ్యురాలుగా ఎన్నికయ్యారు.

గాజాపై దండయాత్రకు సిద్ధమే: ఐడిఎఫ్ చీఫ్

జెరూసలెం,అక్టోబరు 25 :గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి వెల్లడించింది. ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతోన్న పోరు ప్రస్తుతం తగ్గు ముఖం పట్టే అవకాశాలు కనిపించడం లేదు. హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలను కాపాడే విషయంలో ఇజ్రాయెల్ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో గాజాపై భూతల దాడులకు సిద్ధమైన టెల్ అవీవ్.. సరిహద్దు ప్రాంతంలో భారీ స్థాయిలో యుద్ధ ట్యాంకులను మోహరించింది. ఈ నేపథ్యంలో గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి స్పష్టం చేసింది.

ఒక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నా గాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నాం. గాజాలో చొరబాటుకు సరైన సమయం కోసం వేచి చూస్తున్నాం. ఇందుకోసం దేశాధినేతలతో సమన్వయంతో పనిచేస్తున్నాన్ని అని ఇజ్రాయెల్ డిఫెన్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ హెర్జీ హలేవీ పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. శత్రువుపై దాడి చేయడానికి ప్రతి నిమిషాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకున్నట్లు చెప్పారు.అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యూహూ కూడా తదుపరి పోరుకు సిద్ధంగా ఉన్నామంటు వ్యాఖ్యానించారు. ఇలా గాజా దండయాత్ర అనివార్యమని ఇజ్రాయెల్ భావిస్తున్న తరుణంలో అమెరికా మరోసారి స్పందించింది. గాజాపై భూతల దాడుల అంశంపై మాట్లాడిన అమరికా అధ్యక్షుడు జోబైడెన్ .. ఈ విషయంలో ఇజ్రాయెల్ స్వయంగా నిర్ణయాలు తీసుకోగలదని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, గాజా వాసులు హమాస్ ఉగ్రవాదుల ఉనికిని తమకు తెలియచేయాలని ఇజ్రాయెల్ డిఫెన్స్‌ఫోర్స్ కోరింది. అలా చెప్పిన వారికి ప్రైజ్‌మనీని అందజేస్తామని ప్రకటించింది. ఉగ్రవాదుల ఉనికి చెప్పిన వారి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం కానివ్వబోమని, చెప్పిన వారికి వారి ఇంటికి రక్షణ కల్పించే బాధ్యత ఇజ్రాయెల్ తీసుకుంటుందని హామీ ఇచ్చింది. మీరు ప్రశాంతంగా బతకడంతోపాటు మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఈ మానవతా సహాయాన్ని చేయాలని గాజా వాసులను కోరింది.

'ఈ డిగ్రీపట్టాదారు దేశాన్ని అమ్మేస్తారు': మహువా 'నకిలీ డిగ్రీ' విమర్శలపై దూబే కౌంటర్

న్యూఢిల్లీ, అక్టోబరు 25: తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనపై ఆరోపణలు చేస్తోన్న బిజెపి ఎంపి నిషికాంత్ దూబేవి నకిలీ డిగ్రీలని మహువా విమర్శించగా, దూబే వాటికి దుబులిచ్చారు. మొయిత్రా తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? లేదా? అన్నదే ఇక్కడి ప్రశ్న అన్నారు.' పార్లమెంట్ ప్రొటోకాల్, జాతీయ భద్రత, ఎంపీ ప్రవర్తన, అవినీతి వంటి వాటి గురించి ఇక్కడ ప్రశ్నలున్నాయి. దుబాయ్‌లో ఆమె పార్లమెంట్ ఐడీ ఇతరులు ఉపయోగించారా? డబ్బు తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? విదేశీ ప్రయాణాలకు ఖర్చులు ఎవరు భరించారు? ఆ ప్రయాణాల కోసం లోక్‌సభ స్పీకర్, విదేశాంగ శాఖ అనుమతులు తీసుకున్నారా? వంటి ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పాలి. ఈ ప్రశ్నలు అదానీ, డిగ్రీ, దొంగతనం గురించి కాదు. డిగ్రీ హోల్డర్ దేశాన్ని అమ్మేస్తారు. డబ్బు కోసం ఆమె తన మనస్సాక్షిని అమ్ముకున్నారు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనవి నకిలీ డిగ్రీలంటూ మహువా చేసిన విమర్శలను గతలోనే దూబే ఖండించారు. అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి మహువా రూ.2 కోట్లతో పాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే ఆరోపించారు. మహువా భారత్‌లోనే ఉండగా, ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు వినియోగించారంటూ

26-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:30 AM Page 1

అమ్మఒడి, విద్యాదీవెనలే సామాజిక సాధికారత అంటేఎలా?

- చంద్రబాబు దళితులకు పెట్టిన 27 పథకాలు అమలు కావటం లేదని ఏ నాయకుడైనా సిఎంకు తెలిపారా? - మీడియా సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు సూటి ప్రశ్న

అమరావతి, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి: జగన్ పాలనలో ఐదుగురు మంత్రులున్నా దళితులకు ఉపయోగం లేదని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో 27 మంది దళిత ఎమ్మెల్యేలున్నా దళితుల బాగుకోసం ఏవిధంగానూ సహకరించటం లేదని అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వం సామాజిక సాధికార బస్సు యాత్రలు దేనికి చేస్తుందో అర్థం కావటం లేదన్నారు. రీజనల్ వారీగా చేస్తున్నారని, దీని వల్ల ఉపయోగమేంటని ప్రశ్నించారు.. అసలు జగన్‌కు సామాజిక సాధికారత అంటే అర్థం తెలుసా అని ప్రశ్నించారు. దళిత మంత్రులు, నాయకులకు ఇన్నాళ్లు సామాజిక సాధికారత గుర్తుకురాలేదా? అని నిలదీశారు.. గతంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని , అంతరానితనం అస్పృశ్యతల మధ్య కొట్టుమిట్టాడుతుంటే బిఆర్ అంబేద్కర్ వారికి రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులు , రాయితీలు, రిజర్వేషన్లు కల్పించారని అనాననరు. కేంద్రంలో గానీ, రాష్ట్రంలోగానీ, అధికారంలోకి వచ్చేప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను దళితులు, గిరిజనులకు కల్పిస్తూ వచ్చారన్నారు. అణగారిన వర్గాలను ఉన్నత వర్గాలతో సమానంగా చేయటమే సాధికారత అని అన్నారు . వైకాపా ప్రభుత్వంలో సామాజిక సాధికారత లేదన్నారు. వైకాపా ప్రభుత్వం సాధికారత సాధించే దిశగా ఎపుడూ పోలేదన్నారు. అందుకు ఏ ఒక్క పథకం అమలు చేయలేదని దుయ్యబట్టారు. సామాజిక న్యాయాన్ని అటకెక్కించారని ఆరోపించారు. అనాధిగా వస్తున్న పథకాలను రద్దుచేసిందన్నారు.

టిడిపి హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్లద్వారా 70 వేల మందికి లబ్ధి: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా నాలుగేళ్లలో 70వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో చదువుకోవటానికి అవకాశం కల్పించామని, ఈ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను రద్దుచేసిందన్నారు. రద్దు చేసినందుకు హైకోర్టుకువెళ్లామని, ఈ పథకాన్ని పునరుద్ధరించాలని హైకోర్టు ఆర్డర్ వేసిందన్నారు.. దాదాపు 4 వందల కోట్లు తాగునీటి పథకానికి సబ్ ప్లాన్ నిధులు వెచ్చించామని తెలిపారు.. రూ.16 వందల కోట్లు సిసి రోడ్లకు ఖర్చుపెట్టామన్నారు..4లక్షల మందికి ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింక్‌డ్ స్కీములను అందించామన్నారు. చంద్రబాబునాయుడు ప్రశ్నపెట్టిన 27 పథకాలను రద్దుచేస్తే మాట్లాడే దమ్ము, ధైర్యం నేటి వైకాపా మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేకపోయిందన్నారు. భూమిలేని దళితులకు వేల ఎకరాలుకొనిచ్చింది తెదేపా ప్రభుత్వమే అని అన్నారు.. ఆ భూముల్ని నేడు వైకాపా ప్రభుత్వం లాక్కుందన్నారు.

ఎమ్మెల్సీ అనంతబాబు మర్డర్ చేసినా ..ఆయనకు రెడ్ కార్పెట్: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన సుబ్రమ్మణ్యం అనే దళితుడిని చంపేసి శవాన్ని తీసుకెళ్లి డోర్ డెలివరీ చేస్తే మొక్కుబడిగా పార్టీనుంచి సస్పెండ్ చేశామని చెప్పి, రాచమర్యాదలతో జైలు నుంచి తీసుకొచ్చారన్నారు.. అతనికి రెడ్‌కార్పెట్ పరిచారని అన్నారు.. సిఎం నిర్వహించే లెజిస్లేచర్ పార్టీ సమావేశాల్లో తూర్పుగోదావరి జిల్లాలో సిఎంనిర్వహించిన సమావేశాల్లో చెట్టాపట్టాలేసుకుని తిరిగారని విమర్శించారు.

ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు వరప్రసాద్‌కు శిరోముండనం : ఇసుక మాఫియా గురించి ప్రశ్నించాడని వరప్రసాద్ అనే దళితుడిని పోలీసు స్టేషన్‌లో శిరోముండనం చేశారని దుయ్యబట్టారు.. సిఎం సొంత జిల్లాలో నాగమ్మను హత్యచేస్తే అడగటానికి వెళ్లిన టిడిపి నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు కేసులు పెట్టారని అన్నారు.. మీ ప్రభుత్వం సాధికారత గురించి మాట్లాడటమా? అని నిలదీశారు..

నాలుగు దళిత నియోజకవర్గాల మధ్య ఉన్న రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి నిస్తేజం చేశారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు ఆందోళన చేస్తుంటే వారి చేతులకు బేడీలు వేసి నడిపించారని విమర్శించారు.. పైగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని ఆరోపించారు.

సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు- వైఎస్సార్సీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో రేపటి దినం శింగనమల నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న సామాజిక సాధికారిక బస్సు యాత్రకు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పద్మావతి పిలుపునిచ్చారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని డా.బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌లో జరగనున్న బస్సు యాత్ర సభా స్థలాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాలపై ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, కోస్తాంధ్రలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ప్రారంభం కానుందన్నారు. ఈ బస్సు యాత్ర శింగనమల నుంచి ప్రారంభమై బుక్కరాయసముద్రం చేరుకొని డా.బిఆర్.అంబేద్కర్ సర్కిల్ దగ్గర సాయంత్రం 3 గంటలకు బహిరంగ సభ ఉంటుందన్నారు. వైసీపీ అధిష్టానం మేరకు జరిగే బహిరంగ సభకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపి నందిగం సురేష్, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి హాజరవుతారన్నారను. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు గత టిడిపిలో పాలనలో నారా చంద్రబాబునాయుడు పనితీరును, వైఎస్ఆర్‌సిపి వచ్చిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ప్రజలకు వివరించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,

బస్సు యాత్ర సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, స్థానిక నాయకులు

ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో రూ.24 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

- కానీ పారిశుద్ధ్య నిర్వహణ దుర్భరం

-శానిటరీ సిబ్బందిని హెచ్చరించిన చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణం ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దు పట్టణంగా ఉండగా తాము అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రూ.24 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేసినా పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విచారం వ్యక్తంచేశారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పరిపాలన పరంగా మంచి పేరు తెచ్చుకోవాలని, అభివృద్ధి పనులు వేగవంతంగా చారిత్రాత్మకంగా నిర్వహించాలని తాము చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తోడ్పాటు నందిస్తున్నారని అన్నారు. అయితే పారిశుద్ధ్య విభాగంలో సిబ్బంది బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నందున ప్రజల నుండి ప్రతి నిత్యం ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. స్వచ్ఛజగ్గయ్యపేట ప్రధానమైన అంశమని, ఇక నుండి సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా క్రమశిక్షణా చర్యలు కఠినంగా తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అన్ని హంగులు, సదుపాయాలను కౌన్సిల్ ద్వారా కల్పించామన్నారు. ట్రాక్టర్లు, ఆటోలు అన్ని వార్డులకు సరిపోయేవిధంగా ఏర్పాటుచేసినా పారిశుద్ధ పనుల నిర్వహణలో లోపాలు ఎందుకు తలెత్తుతున్నాయో గమనించాలన్నారు. మన ఇంటిని మనం ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచేవిధంగా పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కాగా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు, వైఎస్ఆర్‌సిపి నాయకులు టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ శానిటరీ సిబ్బందికి సూచనలిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ఎపిఎస్ఆర్టీసి పార్శిల్ సేవలతో పాటు డోర్‌డెలివరీ సదుపాయం

విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) పార్శిల్‌సేవలను సుధీర్ఘకాలం నుంచి అందిస్తోంది.తాజాగా ఈ సదుపాయంతో పాటు డోల్‌డెలివరీ సేవలను అందుబాటులో తీసుకుని వస్తోంది.ఈ విషయాన్ని సంబంధిత విభాగాధికారి షేక్ అజ్ముతుల్లా తెలిపారు.పార్శిల్ బుక్ చేస్తే ఏపీ పరిధిలోని 84 ప్రధాన నగరాలు.పట్టణాల్లో ఎక్కడైనా (10 కిలో మీటర్ల పరిధిలోని) డోర్ డెలవరి సదుపాయం ఉంటుందని వివరించారు. హైదారాబాద్ నుంచి ఏపీలోని 84 నగరాల్లో ఎక్కడికైనా డోర్‌డెలవరి సదుపాయం ఉంది.హైదారాబాద్‌లో మాత్రం డోర్ డెల్‌వరి సదుపాయం లేదని, కేవలం బుక్ చేసుకునేందుకు మాత్రమే అవకాశం ఉందని ఆజ్ముతుల్లా తెలిపారు.హైదారాబాద్‌లో నగరంలో మొత్తం 64 బుకింగ్ ఏజెన్సీలు అందుబాటులో ఉన్నాయన్నారు.అక్టోబరు 26 నుంచి నవంబరు 25 వరకు డోర్ డెలవరి మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఒక కేజీ పార్శిల్‌కు డోర్ డెలివరి చార్జి రూ.15 ,ఆరు కిలోల వరకు రూ.30, 10కేజీల వరకు రూ.36,25 కిలోల వరకు రూ.48,25 కిలోల నుంచి 50 కిలోల వరకు రూ.59గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7993081100 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

చంద్రగ్రహణం: స్వయంభువుకు శాంతి అభిషేకం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త చంద్రగ్రహణం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రంలోని దేవాలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయంలోపూజా విధానాలు ప్రత్యేకంగా ఉంటాయి. గ్రహణాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఆలయాలను మూసివేస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వయంభువుకు' శాంతి అభిషేకాలు' నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఈ నెల 28 శనివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడ నున్నట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు ప్రకటించారు. పౌర్ణమి రోజు వచ్చే ఈ గ్రహణం అర్ధ రాత్రి దాటిన తరువాత ఏర్పడుతుందని ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి బుధవారం వివరించారు. ఆ రోజు అర్ధరాత్రి దాటిన తరువాత ఆలయాన్ని తెరచి ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశునికి శాంతి అభిషేకాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆయన అందించిన సమాచారం మేరకు శనివారం రాత్రి ఉదయం ఆదివారం 12.30గంటలకు గ్రహణం ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా మధ్య కాలంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని వివరించారు.అంటే రాత్రి 1.30గంటలకు సంకల్పం చేయబడుతుందన్నారు.

విభిన్న సంప్రదాయం: గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం,పూజలు నిర్వహించటం ఆనవాయితి.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి.ఈ ఏడాది వచ్చే చివరి గ్రహణం చంద్రగ్రహణం కావటంతో శనివారం రాత్రి ఏకాంత సేవ వరకు సేవలు యథాతథంగా నిర్వహించబడుతుందని వివరించారు. రాత్రి 1.30గంటలకు స్వామి అమ్మవార్ల అభిషేకాలు నిర్వహించిన తరువాత ఆలయాన్ని మూసివేసి ఆదివారం వేకువ జామున శుద్ధి చేసి యథాతథంగా భక్తులను సేవలకు అనుమతించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

అర్చకులతో చర్చలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలకు సంబంధించి గ్రహణ కాల పూజలకు సంబంధించి ఆలయ అర్చకులు డాక్టర్‌స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్థగిరి స్వామి ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించామని ఇఒ కె వి సాగర్‌బాబు వివరించారు. ఇక్కడి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన మీదట శనివారం అర్థరాత్రి దాటిన తరువాత గ్రహణ కాలంలో శాంతి అభిషేకాలు నిర్వహించినట్లు ఇఒ సాగర్‌బాబు వివరించారు.

గ్రహణ కాల శాంతాభిషేకం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వివరించారు.సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం అర్థరాత్రి 12గంటల 30 నిముషాల నుంచి 2.30 గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించనునట్లు తెలిపారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు.

కొడాలి నాని మాటలను స్వాగతిస్తున్నాం

జగన్‌పై కొడాలి నానికి అక్కసు - సింహాన్ని బంధిస్తే శివంగిలా భువనేశ్వరమ్మ ముందుకు వచ్చారు - టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న వ్యాఖ్య

అమరావతి, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి: మృగరాజైన సింహానికి ఆపద రావటంతో సివంగి బయటకు వచ్చినట్టు చంద్రబాబుకు ఆపద రావటంతో భువనేశ్వరి బయటికొచ్చారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నేత బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏనాడూ బయటకు వచ్చి రాజకీయాల్లో తలదూర్చని భువనేశ్వరమ్మ బయటకు వచ్చి'ో నిజం గెలవాలి'అని యాత్రం చేస్తుంటే కొడాలి నాని అవాకులు చవాకులు పేలుస్తున్నారని దుయ్యబట్టారు. మొదటిసారి కొడాలి నాని వాస్తవాలు మాట్లాడరని, జగన్ గురించి నిజాలు బయట పెట్టారన్నారు.. దీన్ని బట్టి మంత్రి పదవి పోయిందని జగన్‌పై కొడాలి నానికి అక్కసు ఉన్నట్టు తెలుస్తోందన్నారు. జగన్‌రెడ్డి అసమర్థుడు పనికిరాని వాడు అని కొడాలి నాని నోటి వెంట వచ్చిందన్నారు. ఇది వాస్తవమని అందరూ అనుకుంటున్నారని అన్నారు. కాకపోతే కొడాలి నాని జగన్‌రెడ్డి పేరుకు బదులు వేరే పేరు ఉచ్చరించారన్నారు. కొడాలి నాని మాట్లాడిన మాటలను మేం స్వాగతిస్తున్నామని చెప్పారు. జగన్‌రెడ్డికి 15 సీట్లు కూడ రావని తేలిపోయిందన్నారు.. అందుకే ఆయన దమ్ము, ధైర్యం కోల్పోయారన్నారు. 73 ఏళ్ల వయసులో కూడ చంద్రబాబు సింహం అని, అడవిని కాపాడటానికి మృగరాజు ఎలా ఉంటాడో రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్రబాబు అలా ఉన్నారన్నారు. శేషాచల అడవుల్లోని గంధపుచెక్కల స్మగ్లర్లు అందూ జగన్ అనుచరగణమే అనాననరు. అడవిని కాపాడటానికి మృగరాజు ఉండాలని, జగన్‌రెడ్డి అనుచరగణం సంగతి చూడాలంటే చంద్రబాబు ఉండాలన్నారు. సింహం ఉంటే అడవిలోకి ఎవరూ దూరరని, అలాగే చంద్రబాబు రాష్ట్రంలో ఉంటే జగన్ లాంటి క్రూరులు భయపడతారన్నారు. తన ఆటలు సాగవు అని జగన్‌రెడ్డి తెలుసుకున్నారన్నారు. తను ఓడిపోతున్నట్టు గ్రహించారన్నారు. పిరికపంద జగన్ ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా అవినీతి మరక అంటించి చంద్రబాబును జైలు వేయించారన్నారు. భువనేశ్వరమ్మ ఒక శివంగిలాగా మారారని అన్నారు. సింహాన్ని బంధిస్తే శివంగిలా భువనేశ్వరమ్మ ముందుకు వచ్చారన్నారు. కొడాలి నానిని గుడివాడ ప్రజలు గుడ్డలూడదీసి కొడతారన్నారు. ఆఖరికి కొడాలి నాని భార్య, పిల్లలు సైతం ఆయన్ని అసహ్యించుకుంటున్నారని, ఈ విషయం కొడాలి నాని తన మిత్రులను అడిగినా తెలుస్తుందన్నారు. కొడాలి నానితన వాగుడును కట్టిపెట్టాలని, గుడివాడలో కొడాలి నాని ఓడిపోవటం ఖాయం అన్నారు.

స్కూల్ పుస్తకాల్లో ఇండియా బదులు భారత్

ప్రతిపాదించిన ఎన్‌సిఇఆర్‌టి కమిటీ

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : దేశం పేరును ఇండియా నుంచి భారత్‌గా పాఠ్యపుస్తకాల్లో ఇండియాపేరును ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ ప్రతిపాదించింది. అన్ని స్కూల్ పుస్తకాల్లో ఈ మార్పు చేయాలని పేర్కొన్నది. 19మంది సభ్యులతో కూడిన కమిటీ ఈ ప్రతిపాదన చేసింది. హిందువులు సాధించిన యుద్ధ విజయాలపై పుస్తకాల్లో ఎక్కువ ఫోకస్ చేయాలని కమిటీ పేర్కొంది. ఇటీవల జరిగిన జీ 20 సదస్సు సమయంలో.. ఇండియా నేమ్‌ప్లేట్ ఉన్న స్థానంలో భారత్ అని రాసిపెట్టిన విషయం తెలిసిందే. భారత్ నేమ్‌ప్లేట్ ఉన్న స్థానంలో భారత్ అని రాసిపెట్టి ఉంది. భారత రాష్ట్రపతి, భారత ప్రధాని అని పలు సందర్భాల్లో వాడారు. ప్రసుత్తం దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాల్లోనూ ఇండియా పేరు భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్కూల్ పుస్తకాల్లో భారత్ అని రాయాలని ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ ప్రతిపాదన చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ చేసి సూచల ప్రకారం స్కూల్ కరిక్యూలమ్‌ను మార్చనున్నారు. పాఠ్యపుస్తాల్లో ఇండియాకి బదులు భారత్ అని రాయాలని కమిటీ ఛైర్మన్ సీఐ ఇజాక్ సూచన చేశారు. ప్రాచీన చరిత్రకు బదులుగా సిలబస్‌లో క్లాసికల్ చరిత్రను ప్రవేశపెట్టాలని సూచించారు. అన్ని సబ్జెక్టులకు చెందిన సిలబస్‌లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌నుకూడా ప్రవేశపెట్టాలని సూచించారు. అన్ని సబ్జెక్టులకు చెందిన సిలబస్‌లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌ను కూడా ప్రవేశపెట్టాలని కమిటీ ప్రతిపాదించింది. అయితే ప్యానల్ ఇచ్చిన ప్రతిపాదనలపై ఇప్పటి వరకు అధికారిక నిర్ణయం తీసుకోలేదని ఎన్సీ ఈఆర్టీ తెలిపింది. యుద్ధాల్లో హిం దువులు సాధించిన విజయాలను హైలెట్ చేస్తూ పాఠ్యపుస్తకాలను రూపొం దించాలని ప్రతిపాదించినట్లు ఇజాక్ తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాల సీలకి తగిన రీతిలో స్కూల్ బుక్స్‌ను రూపొందించినట్లు ఎన్సీ ఈఆర్టీ ప్రయత్నాలు చేపట్టింది. సిలబస్ తయారీ కోసం ఇటీవల 19 మంది తో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ప్రతిపాదనల గురించే ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో యధేచ్ఛగా డ్రగ్స్ దందాలు

కొనసాగుతున్న నగదు, నగలు, ఇతర వస్తువుల జప్తు

ఇప్పటి వరకు జప్తు అయిన మొత్తం సొత్తు రూ.340.11 కోట్లు

నగదు రూ.119 కోట్లు, నగలు రూ.156 కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో డ్రగ్స్ ముఠాలు రెచ్చిపోతూ యధేచ్ఛగా తమ దందాలు కొనసాగిస్తూ సర్కారీ విభాగాలకు సవాల్ విసురు తున్నాయి. ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు జరుగుతున్న తని ఖీలలో నగదు పాటు కోట్ల రూపాయల మాదకద్రవ్యాలు పట్టుబడుతుండడం గమనార్హం. పట్టుబడుతున్న మాదకద్రవ్యాలలో గంజాయి ఎక్కువగా వుంటుండగా దీని తరువాత ఇంకొన్ని రకాల డ్రగ్స్ సైతం భారీగానే దొరుతుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలీస్తే ఈసారి ఎన్నికల వేళ పట్టుబడుతున్న మాదకద్ర వ్యాల విలువ పది రెట్లు అధికంగా వుండడం విశేషం. డ్రగ్స్ తో పాటు వీటిని తరలిస్తున్న స్మగ్లర్లు సైతం పెద్ద సంఖ్యలో పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేళ ఇప్పటి వరకు 340 కోట్ల రూపాయలకు పైగా నగదు, నగలు, ఇతర వస్తువులు జప్తు కాగా ఇందులో డ్రగ్స్ వాటా 16.94కోట్ల రూపాయలుగా తేలింది. ఇందులో 90శాతం గంజాయిదేవుండడంవిశేషం. ఇదే సమయంలో 18.67 కోట్ల అక్రమ మద్యం సైతం పట్టుబడింది.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ మాదకద్రవ్యాల ముఠాలు స్థైర విహారం చేయసాగాయి. డ్రగ్స్ కట్టడికి సర్కారు యాంటి నార్కోటిక్ బ్యూరో పేరిట టి.నాబ్ అని ఒ క ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ విభాగానికి ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పేరిట మరో విభాగం వుండేది. ఇప్పుడా విభాగం ట్రై కమిషనరేట్ ప రిధిలో టి.నాబ్‌లో విలీనం అయ్యింది. అయితే జిల్లాలలో మాత్రం ఈ విభాగాలు

పనిచేస్తున్నాయి. డ్రగ్స్ కట్టడికి టి.నాబ్ వరుస దాడులు చేస్తూ పదుల సంఖ్యలో నేర గాళ్లను అరెస్టు చేస్తున్నా కొత్త ముఠాలతో పాటు పాత కేసుల్లో వుండి బెయిలుపై విడుదలైన స్మగ్లర్లు తిరిగి ఇదే దందాలో కొనసాగు తున్నారు. దీంతో డ్రగ్స్ దందాలు చే సేవారిని అరికట్ట డం పోలీసులకు కొంత కష్టంగా మారుతోంది. టి.నాబ్ ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు వందమందికి పైగా కరుడు గట్టిన స్మగ్లర్లు పట్టుబడగా వందల కిలో ల గంజాయితో పాటు, పెద్ద ఎత్తున ఇతర డ్రగ్స్ పట్టుబడింది. ఇదే సమ యంలో హైదరాబాద్‌తో డ్రగ్స్ లింకులు కలిగిన కర్ణాటక, గోవా, మహారాష్ట్రకు చెందిన స్మగ్లర్లు పలువురు పట్టు బడ్డారు. వీరిలో నైజీరియన్లు కూడా పెద్ద సంఖ్యలో వున్నారు. వీరంతా వాంటెడ్ నేరగాళ్లు కావడం గమనార్హం. మొత్తం మీద డ్రగ్స్ కట్టడికి టి.నాబ్ అ ధికారులు తమవంతుగా కృషి చేస్తున్నా ఎన్నికల వేళ ఇతర ప్రాంతాలకు చెందిన డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో యధేచ్ఛగా గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాల స్మగ్లిం గ్ కొనసాగిస్తూనే వున్నారు. ఎన్నికల నిబంధనల నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తుం డగా అనేక చోట్ల గంజాయి పెద్ద మొత్తంలో నిత్యం పట్టుబడుతూనే వుంది. తెలంగాణలో గంజాయి పంట సాగు గతంలో వున్నంతగా లేదని చెప్పాలి. పోలీసులతో పాటు అబ్కారీ అధికారుల వ రుస దాడుల కారణంగా గంజాయి సాగు చాలావరకు తగ్గింది. అయితే ఎపితో పాటు ఒడిషాలో గంజాయి సాగు ఇప్పటికీ భారీగా వుండడంతో స్మగ్లర్లకు వరంగా మారి ంది. ఒడిషా, ఎపిలకు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తెలంగాణకు తేవడం, ఇక్కడి నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేయడం డ్రగ్స్ ముఠాలు ఇటీవల కాలంలో ఎ క్కువగా చేస్తుండడం గమనార్హం. వాహనాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని గంజాయిని ఎపి, ఒడిషాల నుంచి స్మగ్లింగ్ తెలంగాణకు తేవడం ఇటీవల కాలంలో మరింత ఎక్కు వయ్యింది. ఈ క్రమంలోనే ఎన్నికల వేళ ఏర్పాటైన చెక్‌పోస్టుల్లో నగదు, నగల తరువాత భారీగా పట్టుబడు తున్నది గంజాయే కావడం విశేషం. గంజాయితో పాటు కొకైన్, ఎండిఎంఎ, హెరాయిన్ తరహా డ్రగ్స్ కూడా భారీగానే పట్టుబడుతు న్నాయి. రాష్ట్రంలో ఎన్నికల వేళ పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విషయంలో పోలీ సులతో పాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు సైతం షాక్‌కు గురవుతున్నారు. నిత్యం మాదకద్రవ్యాలు పట్టుబడుతుండగా వాటిని రవాణా చేస్తున్న స్మగ్లర్లు కూడా దొరికిపోతున్నా కొత్తగా స్మగ్లింగ్ చేసేవారు మా త్రం తమ కార్యకలాపాలను ఆపక పోవడం గమనార్హం. ఎన్నికల వేళ పట్టుబడ్డ డ్రగ్స్ ముఠాలలో కొన్నింటికి సంబంధాలుండగా మరికొ న్ని మాత్రం వేరు వ

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
గురువారం, 26 అక్టోబర్, 2023
7

సామాజిక సాధికార యాత్ర

కాయల వెంకటరెడ్డి నిర్మించిన పైలాన్ వద్ద

విశాఖపట్నం అక్టోబర్ 25, ప్రభాతవార్త

సామాజిక సాధికార యాత్ర ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నిర్మించిన పైలాన్ వద్ద గురువారం జరగబోయే సామాజిక సాధికార యాత్ర ప్రారంభోత్సవ ఏర్పాట్లను మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన మిగతా 9లో

ఏజెన్సీల్లో మొబైల్ సేవలు విస్తరణ

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి -తీరప్రాంత భద్రతా చర్యల్లో భాగంగా మత్స్యకారుల బోట్లకు ట్రాకింగ్ సిస్టం

నిజం గెలిస్తే చంద్రబాబు శాశ్వతంగా జైల్లులోనే

సామాజిక న్యాయాన్ని ప్రజలకు వివరించాలి : ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

ఇప్పటికే స్కిల్ స్కామ్ నిజంమాత్రమే గెలిచిందని, మిగిలిన నిజాలన్నీ గెలిస్తే చంద్రబాబు శాశ్వతంగా జైళ్లులోనే శేష జీవితం గడిచిపోతుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. స్కిల్ స్కాం నిజం గెలవడంతో చంద్రబాబు జైలుకెళ్లారన్నారు. ఓటుకు నోటు కేసు, అమరావతి అక్రమాలు, స్కిల్‌స్కామ్, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అసైన్డ్ భూదోపిడీ, టిడ్కో ఇళ్లలో అక్రమాలు ఇలా అనేక కుంభకోణాల్లో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారన్నారు. చంద్రబాబు కుంభకోణాల్లో నిజం గెలిస్తే ఆయన జైలుకే పరిమితం అవుతారన్నారు. గడిచిన 53 నెలల్లో సీఎం జగన్ చిత్తశుద్ధితో సామాజిక మిగతా 9లో

ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుంది

జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, ఆర్డీవో, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

86వ వార్డులో శ్రీదుర్గాదేవి

నవరాత్రుల సందర్భంగా అన్నసమారాధన

86వ వార్డు ఫకీర్ తకియాలో

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

ఎమ్మెల్యే నాగిరెడ్డి, దామా సుబ్బారావు

పోలీసు అమరవీరుల వారోత్సవాలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు : జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ

అనకాపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సమాజం పోలీసులు చట్టాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించానికి వ్యాసరచన పోటీలు జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ నిర్వహించారు. సమాజంలో పోలీసులు చట్టాల మీద విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు అక్టోబర్ 25న బుధవారం జిల్లాలోని ప్రతీ పోలీస్ స్టేషన్ ఎన్ హెచ్ఓలు వారి పోలీసు స్టేషన్ పరిధిలోని పాఠశాలలను సందర్శించి సమసమాజ నిర్మాణంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీసులు పాత్ర మహిళల పిల్లల రక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు అమలుపరుస్తున్న చట్టాలు గురించి విద్యార్థులకు విపులంగా వివరించి లైంగిక వేధింపుల నుంచి మహిళలు పిల్లల రక్షణ సామాజిక పాత్ర అను అంశంపై విద్యార్థులకు వ్యాసరచనపోటీలు వ్యక్త పరిచివారు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలోని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు లైంగిక వేధింపులు నుంచి మహిళలు పిల్లల రక్షణ సామాజిక పాత్ర అను అంశంపై పోలీస్ అధికారులు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈపోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మిగతా 11లో

ప్రాధాన్యత భవనాలు యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జిల్లాలో ప్రభుత ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలని పంచాయితీరాజ్ ఇంజనీరింగ అధికారులను కలెక్టర మీటింగ్ హాల్లో మాట్లా జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాధాన్యతా భవనాలైన గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు, వెల్నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీస్ నిర్మాణాలలో నిర్లక్ష్యం విడనాడాలని, ఏమైన సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మండలాల వారి భవన నిర్మాణాల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొని పరిష్కారాలను సూచించారు. భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయుటకు తగు చర్యలు చేపట్టాలని పంచాయితీరాజ్ అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్, జగనన్న హౌసింగ్ కాలనీల పనుల పురుగతిని ఆర్ డబ్ల్యుఎస్, హౌసింగ్ అధికారులను అడిగితెలుసుకున్నారు. పురోగతికి సంబందించి సమాచారాన్ని ప్రతిరోజు తెలియజేయాలని పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో పంచాయితీరాజ్ ఆర్‌డెబ్ల్యుఎస్ హౌసింగ్ అధికారులు డిఈ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో

ముగిసిన వాసవీదేవి శరన్నవరాత్రులు

భారీ ఎత్తున ఊరేగింపు, నిమజ్జనం

బడుగు బలహీన వర్గాల వారికి

పెద్దపీట వేసిన నాయకుడు జగనన్న

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

బొంతువలస ఘాటీలో ఘోర రోడ్డుప్రమాదం

విహారయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విషాదం... అదుపు తప్పి బోల్తాపడ్డ వ్యాన్ -ఇద్దరు మృతి అయిదుగురికి తీవ్ర గాయాలు - వివరాలు సేకరించి కేసు నమోదు చేసిన ఎస్ఐ అప్పలసూరి

పన్ను ముదింపు సక్రమంగా చేపట్టి

నోటీసులు జారీ చేయండి

నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ఏపి రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు

నక్కపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

నక్కపల్లి మండలంలో ఎన్నడూలేనివిధంగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు విలయ తాండవం చేస్తుందని రైతులు వేలాది రుపాయలు ఖర్చుచేసి నారుమళ్ళు వేసారని అవి ఎండిపోయా యని నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఏపి రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పల రాజు డిమాండ్‌చేసారు. రైతులు వరిపంట వేయడానికి ఎకరానికి 30 నుండి 35వేల రుపా యల వరకూ ఖర్చుచేసారని అయితే వర్షాలులేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపో యారని తెలిపారు. నక్కపల్లి మండలంలో ఖరీఫ్‌సీజన్లో 5వేల125 ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉండగా కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరిసాగు చేసారని అంతేకాకుండా 49.1శాతం మాత్రమే వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్రప్రభుత్వానికి ఏమాత్రం రైతులపట్ల చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలన్నారు. నక్కపల్లి మండలాన్ని కరువుమండలంగా ప్రకటించి నివారణాచర్యలు చేపట్టాలని, రైతులు రుణాలు మాఫీచేయాలని, ఎకరా నికి 20వేలు నష్టపరిహారం అందించాలని, ఆర్‌బికె కేంద్రాల ద్వారా విత్తనాలను ఉచితంగా అందిం చాలని, ఉపాధిహామీపథకం ద్వారా పనులు ప్రారంభించి రైతులను కూలీలను ఆదుకోవాలని, ప్రస్తుత పంట నిలబెట్టుకోవడానికి విత్తనాలు, పురుగుల మందులను అందించాలని, పశువులకు పశుగ్రాసం, తాగునీరు కొరతలేకుండా చర్యలు తీసుకోవాలని ఈసంధర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలియచేసారు.

వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్న పంటలు

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరమ్మతులు చేయించాలి : బిజెపి డిమాండ్

చింతూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, మినుము, పెసర, కంది, మిర్చి వంటి పంటలు ఎండిపోతున్నాయని, కనీసం వాగులు, వంకలపై ఉన్న ఎత్తిపోతల పథకాలకు మరమత్తులు చేయించి అయినా రైతులను ఆదుకోవాలని బిజేపి మండల నాయకులు డి.వి.రమణరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయి గిరిజన, పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని చింతూరు, చదలవాడ, చట్టి, కుమ్మూరు, ఏజికోడేరు, కన్నాయిగూడెం, కల్లేరు, కుముగూరు గ్రామాల్లో ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్దరించాలని, పట్టాలు కలిగి ఉన్న రైతులు, బోరు, విద్యుత్ సౌకర్యం ఐటిటిఎ ద్వారా కల్పించాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఎ ముందు సిఐటియు ధర్నా

చింతూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

గిరాజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఐటిడిఎ కార్యాలయం ముందు కార్మికులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని ,హెచ్‌ఆర్ఎ, ఇయస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చి హామిలను అమలుచేయాలని, నాలుగున్నరేళ్ళె గడిచినా ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని, దాంతో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కార్మికుల జీవితాలు దయనీయంగా ఉన్నాయని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలంభిస్తున్నదని సిఐటియు నాయకులు పల్లపు వెంకట్ విమర్శించారు. వర్కర్లు చనిపోతె ఎక్స్‌గ్రేషియా అమలు చేయలేదని, ఇప్పటికి 11 మంది కార్మికులు చనిపోయారని, జీవో 119, 25 ఉన్నా అవి అమలుకు నోచుకోలేదని, పనిభారం తగ్గించాలని, రక్షణ పరికరాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పివోకు వినతి

చింతూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

చింతూరులో బుధవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమ స్యలు పరిష్కరించిలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యకు వినతి పత్రాలు అందజేశారు. భూ సమస్యను పరిష్క రించాలని 3 వినతులు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని 2, జీవనోపాధి కల్పించాలని 1, పెన్షన్ మంజూరు చేయాలని 2, కులధృవీకరణ పత్రాలు అందిచాలని 2 ఇతరులు 4 మొత్తం 14 అర్జీలు ప్రాజెక్టు అధికారికి అందజేశారు. దాంతో స్పందిచిన ఆయన సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

నేటి నుంచి పాడేరు,చింతలవీధి పారిశుధ్య పనులు

- పాడేరు డిఎల్‌పిఒ పిఎస్ కుమార్

పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త:

ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, చింతలవీధి గ్రామ పంచాయితీ పరిదిలో ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్యకార్యక్రమాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు నిర్వహించనున్నామని పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో స్థానిక సర్పంచులను, పంచాయితీకార్యదర్శులను భాగస్వామ్యం చేయాలన్నారు. పాడేరు మేజర్ పంచాయితీ పట్టణం పరిధిలో సెయింటెన్స్ స్కూల్ నుంచి జిల్లా కలెక్టర్ వారి పాత బంగ్లా ప్రస్తుతం (జాయింట్ కలెక్టర్ బంగ్లా) రోడ్డుకు ఇరువైపులా డెబ్రిస్ మరియు వ్యర్థాలను తొలగించుట, పాడేరు మెయిన్ రోడ్డు నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకూ, శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ప్రాంగణం, మరియు వెనుక వైపు వీధులు, పాడేరు పిఎంఆర్‌సి రోడ్డు మరియు జూనియర్ కాలేజీ రోడ్డు, అంబేద్కర్ విగ్రహం పాతబస్టాండ్ ఏరియా, మెయిన్ రోడ్డు నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లే రోడ్డు, ఐటిడిఎకార్యాలయం ప్రాంగణం, మెయిన్‌రోడ్డు నుండి సబ్‌కలెక్టర్ కార్యాలయంకు వెళ్లే రోడ్డు, మెయిన్ రోడ్డు ఆర్టీసి కాంప్లెక్సు ప్రాంగణం, పాడేరు ఏరియా ఆస్పత్రి మరియు జిల్లా ఆస్పత్రి ప్రాంతం, రైతు బజార్ ప్రాంగణం, వారపు సంత ప్రదేశంలో ఈ ప్రత్యేక పారిశుధ్య పనులు కార్యక్రమాలు నిర్వమించనున్నామని డిఎల్‌పిఒ పిఎస్ కుమార్ తెలిపారు.

అవాంఛిత రోమాల నిర్మూలన ఉత్పత్తులలో ఈట్ కానికోవీట్ హాక్స్ విడుదల

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అవాంఛిత రోమాలను నిర్మూలన ఉత్పత్తులలో ప్రపంచ నాయకుడిగా ఉన్న ఈట్, కానిక్ వీట్ హాక్స్‌ను విడుదల చేసింది. 'హ్యాక్స్'ను వినియోగిస్తూ తమ వార్డ్‌రోబ్ నుండి ఇప్పటికే ఉన్నవాటిని మళ్ళీ వినియోగించడం ద్వారా మహిళలను పండగలకు సిద్ధం చేయడానికి భారతదేశంలో వివిధ పండ గలతో ప్రేరణ చెంది ప్రోత్సహించే కాంపైన్‌ఇదని రెకిట్ స్పోక్స్ పర్సన్ అన్నారు. దీక్షాఖురానా, పూజా మంద్రా, నిక్కీమెహ్రా, ఆషీఖన్నా సుఖమని గంభీర్ వంటి 15 మంది జాతీయ,ప్రాంతీయ ఇన్‌ఫ్లూయెనర్‌తో బ్రాండ్ అనుసంధానం చేసిందన్నారు. కంటెంట్ వారి విస్తృతమైన ఆకర్షణను వినియోగిస్తూ, పండగకు సిద్ధంగా ఉండే విలక్షణమైన రూపంకోసం తమ వార్డ్‌రోబ్‌లో ఇప్పటికే ఉన్న దుస్తులను వినియోగించడంలో వారికివీలు కల్పించే సృజనాత్మకతను పొందడానికి ఈ ఇన్‌ఫ్లూయెన్సర్స్ పెద్దఎత్తున ప్రేక్షకులు ప్రేరణ కలిగిస్తారన్నారు. అవాంచితన రోమాలను తొలగించడం వల్ల హిళలకు ముఖ్యమైన వార్డురోబ్ నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభావం చూపించడంలో లక్ష్యాన్ని ఐకానిక్ వీట్ హాక్స్ కలిగిఉందని చెప్పారు.

2023లో విభిన్న ఉత్పత్తులపై రాయితీలు

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023లో విభిన్న తరహా ఉత్పత్తుల ందుబాటులో ఉంచినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫిలిప్స్, ప్రెస్టేజ్ ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి ఉత్తేజభరితమైన డీల్‌సాఫర్‌ను అందుబాటులో ఉన్నాయన్నారు. అమెజాన్ డాట్‌ఇన్‌లో లభించే విస్తృత ఎంపికతో ఇల్లు, చెన్ అవుట్‌డోర్స్‌ను ప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉందన్నారు. కస్టమర్స్ హెచక్‌డిఎఫసి బ్యాంక్ నుండి ఎక్స్‌ఛేంజ్ ఆఫర్స్, షెడ్యూల్డ్ డెలివరీ, కాస్ట్ ఈఎంఐ కిచెన్ అండ్ అప్లయెన్సెస్,హోమ్ అండ్ ఫర్చర్, స్పోర్ట్స్ అండ్ అవుట్‌డోర్స్‌లలోని ఉత్పత్తులపై మరిన్నింటితో పాటు అదనంగా 10 శాతం డిస్కౌంట్ పొందవచ్చన్నారు. విక్రేతలు నుండి గొప్ప డీల్‌సతో అమెజాన్ డాట్ ఇన్ పై కొన్ని ప్రసిద్ధి చెందిన హోమ్, కిచెన్ అవుట్‌డోర్‌స ఉత్పత్తులు సరసమైన ధరలకు లభ్యమవుతున్నాయన్నారు.

ఉన్నత వైద్యం అందించడమే లక్ష్యం!

నడింపాలెం 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీఒక్క నిరుపేదవాడికీ కార్పోరేట్‌తరమా ఉన్నతవైద్యం ఉచితంగా అందించడమే సిఎం జగన్ లక్ష్యమని, ఆ లక్ష్యం మంచిదైనప్పుడు ఎంతకష్టమైనా అధిగమిం చడమే జగనన్న నైజమని ఎంపిపి బడుగురమేష్ అన్నారు. బుధవారం మండలంలోని నడిం పాలెం గ్రామసచివాలయం పరిధిలో నిర్వహిం చిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంధ ర్భంగా ఆయన మాట్లాడుతూ-వైద్యనిపుణుల బృందంతో, వ్యైసిబ్బందితో నిర్వహిస్తున్న ఈ సురక్ష కార్యక్రమాలతో గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా ఉన్నత వైద్యం అందుబాటులోనికి వస్తుందన్నారు. వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడంతోపాటు ధీర్ఘకాలికవ్యాధులు, గుండెజబ్బులు తది తర ప్రాణాంతక వ్యాధులకు తీసుకోవాల్సిన చికిత్సగూర్చి ప్రజలకు అవగాహన ఈ శిబిరాల్లో కలిగించడం అభినందనీయమన్నారు. అటుపై కార్యక్రమతీరును పరిశీలించిన ఆయన అంగనవాడి కార్యకర్తలు ప్రదర్శించిన పౌష్టికాహారస్టాల్‌ను తిలకించారు. తహశీల్దార్ తిరుమలరావు, స్థానికసర్పంచ్ బాలకృష్ణకుమారి, ఎంపిటిసి లోకులసోమగాంధీ, సడ్డామల్లేశ్వరి, బిసిడైరెక్టర్ గాడినాగ మణి, మండలవైసిపినేతలు గాడిసత్యనారాయణ, సడ్డాసావిత్రి, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, వెలగలపాలెం సర్పంచ్ సత్యనారాయణ, నల్లగొండసర్పంచ్ రాజకుమారి, సచివాలయ కన్వీనర్లు, సచివాలయసిబ్బంది, వార్డుమెంబర్లు, వాలంటీర్లు, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షంలో కొయ్యూరు దుర్గమ్మ భారీ ఊరేగింపు

కొయ్యూరు, అక్టోబర్25, ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రులరాత్రుల సంధర్భంగా బుధవారం రాత్రి భారీ వర్షంలో మండల కేంద్రమైన కొయ్యూరులో కనకదుర్గమ్మతల్లి ఉత్సవవిగ్రహ నిమజ్జన భారీఊరేగింపును అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయధర్మకర్త ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఆలయ ఉత్సవకమిటిసభ్యులు సర్పంచ్ మాకాడబాలరాజు, అనిశెట్టిచిరంజీవి, మేడి బోయిన చిన్నా, మొట్టడం రాజశేఖర్, మొట్టడం అశోక్, ఉబ్బలరాజేష్, మేడిబోయిననిత్తిబాబు, అనిశెట్టినాగేశ్వర్రావు తదితరుల ఆధ్వర్యంలో నవరాత్రుల పూర్త యిన సంధర్భంగా మేళతాళాలతో తీన్‌మార్ డప్పుచప్పుళ్లు, కోలాటనృత్యాలతో, యువతీయువకుల ఆటపాటలతో అంగరంగవైభవంగా అమ్మవారి నిమజ్జన ఊరేగింపు కొయ్యూరు, రాజేంద్రపాలెంలలో ఘనంగా నిర్వహించారు. ముందురోజురాత్రి నిర్వహించిన బాణసంచా కాల్పుడు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అవాంఛనీయసంఘటనలు జరక్కుండా పోలీసులు జాగ్రత్తచర్యలు చేపట్టారు.

రేవళ్ల శాంతిదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి చీరసారెలు

దసరా దేవీనవరాత్రుల సంధర్భంగా మండలంలోని రేవళ్ల శాంతిదుర్గమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారికి భక్తులు చీరసారెలు సమర్పించే కార్యక్రమాన్ని అత్యంత ఆధ్యాత్మికంగా సాంప్రదాయంగా నిర్వహించారు. అలాగే ఆలయప్రాంగణంలో అన్నసంతర్పణ నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అట్టహాసంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయగురువులు మూలపర్తిసూరిబాబు, బండారు పెదసోమరాజు, గ్రామపెద్దలు కొండపల్లిదేముడు, బూరుగుకుశల, వైస్‌సర్పంచ్ జన్నినాగేంద్ర, లువ్వవెంకటేశ్వర్లు, వానపల్లినాగరాజు, కవిలి సూరిబాబు, పాంగి రామారావు తదితరగ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ సన్నిధిలో హైకోర్టు జడ్జి సుబ్బారెడ్డి

పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని రాష్ట్ర హైకోర్టు జడ్జి సుబ్బారెడ్డి సతీసమేతంగా బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన హైకోర్టు జడ్జి సుబ్బారెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్ర మణ్యం శర్మ, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జిని గర్భగుడిలోకి తీసుకువెళ్లి ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాన్ని అందజేసారు. అనంతరం తొలిసారి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి సుబ్బారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి చిత్ర పటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాడేరు ప్రథమ శ్రేణి జూడీషియల్ కోర్టు జడ్జి శివకిరణ్, మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తమర్బ ప్రసాదనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్రలో విజయదశమి దేవీశరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా బుధవారం బోనాలతో అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి, బూసరి లీలావతి, గ్రామ మహిళలు అందరూ బోనాలను శిరస్సుతో పెట్టుకుని గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు భక్తుల నుండి పూజలను అందుకున్న దుర్గాదేవి విగ్రహంతో ఊరేగింపు చేసిన పిదప మడేరువాగులో విగ్రహాన్ని నిమజ్జనం చేసారు. పూలబోనాలను కూడా నిమజ్జనం చేయడం జరిగింది. యంపిపి గోము వెంకటలక్ష్మి, బూసరి లీలావతి, నల్లబిల్లి లక్ష్మి, రొంగల శుబలక్ష్మి, లవుడు అనంత, అనిమిరెడ్డి గాంధీ భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. జెడ్డంగి చైతన్యనగర్‌లో భక్తుల నుండి పూజలను అందుకున్న దాగర్లమ్మతల్లి విగ్రహ ఊరేగింపు జరిగింది.

కిండ్రలో బోనాలతో అమ్మవారి ఊరేగింపు

రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిండ్రలో విజయదశమి దేవీశరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా బుధవారం బోనాలతో అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి, బూసరి లీలావతి, గ్రామ మహిళలు అందరూ బోనాలను శిరస్సుతో పెట్టుకుని గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఊరేగింపు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు భక్తుల నుండి పూజలను అందుకున్న దుర్గాదేవి విగ్రహంతో ఊరేగింపు చేసిన పిదప మడేరువాగులో విగ్రహాన్ని నిమజ్జనం చేసారు. పూలబోనాలను కూడా నిమజ్జనం చేయడం జరిగింది. యంపిపి గోము వెంకటలక్ష్మి, బూసరి లీలావతి, నల్లబిల్లి లక్ష్మి, రొంగల శుబలక్ష్మి, లవుడు అనంత, అనిమిరెడ్డి గాంధీ భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు. జెడ్డంగి చైతన్యనగర్‌లో భక్తుల నుండి పూజలను అందుకున్న దాగర్లమ్మతల్లి విగ్రహ ఊరేగింపు జరిగింది.

మల్కాపురం గ్రామ కంఠం స్థలానికి ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతి

గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మల్కాపురం గ్రామానికి చెందిన గ్రామకంఠం స్థలంలో అక్రమ నిర్మాణాలకు అడ్డు కట్ట వేసి, స్థలాన్ని రక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాధన్ కు మల్కాపురం విజ్ఞాన మండలి యాదవ సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేసారు. బుధవారం మల్కాపురం మరిడిమాంభ కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో గ్రామ కంఠం స్థలం అక్రమణల సమస్యను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాధన్, ఆర్‌డిఓలకు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సంధర్భంగా విజ్ఞానమండలి యాదవ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 1927సం.లో సుమారు 30ఎకరాల స్థలాన్ని మల్కాపురం గ్రామంలో నివసిస్తున్న 16కులాలకు గ్రామ అవసరాల కోసం కేటాయింపు జరిగింది. గ్రామ కంఠం స్థలాన్ని 16కులాలకు కేటాయిస్తూ, మరికొంత భాగం మల్కాపురం నగరాల వీధిలో వుంది. అయితే ఆ స్థలంలో ఒక మంచినీటి బావి కూడా ఉందని, 16 కులాలకు చెందిన ఆస్థలంలో అక్రమంగా మూడు అంతస్తుల భవనాన్ని నగరాల సామాజిక వర్గంనకు చెందిన కొంతమంది పెద్దలు నిర్మించడం దారుణమని అన్నారు. మిగిలిన కులాలను సంప్రదించకుండా, గుట్టు చప్పుడుగా గ్రామ కంఠ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా భవన నిర్మాణం చేపట్టడం మిగిలిన కులాలను మోసం చేయడమే నని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని, గ్రామ కంఠం స్థలాన్ని రీ సర్వే చేయించాలని, గ్రామ కంఠం స్థలానికి రక్షణ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డిఓకు, ఎం,ఆర్,ఓలకు సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని ఇచ్చినట్టు తెలిపారు. వినతి పత్రా న్ని ఇచ్చిన వారిలో మల్కాపురం విజ్ఞాన మండలి యాదవ సంఘం అధ్యక్షులు నూనెల ఎర్నినాయుడు, ప్రధాన కార్యదర్శి చట్టి మోహన్ సంతోష్ శివకుమార్, కులపెద్దలు తదితరులు ఉన్నారు.

వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు గుప్తా వర్ధంతి

చోడవరం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వర్ధంతి కార్యక్రమం చోడవరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. చోడవరం వాసవిక్లబ్ వనితా క్లబ్ మరియు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కేసీ గుప్తా పత్రికకు పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. అంతేగాకుండా కేసీ గుప్తా పోరాటాలు సేవలు గురించి మరియు ఆయన స్థాపించిన ఆర్యవైశ్య సంఘాల గురించి అసోసియేషన్స్ గురించి మరియు కేపీ గుప్తా స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన పాత్రను ఆయన జీవిత విశేషాలను స్మరించుకున్నారు. కేసీ గుప్తా వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ వనితా క్లబ్ ఎనిమిది మంది పేదలకు పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలగళ్ల శేషగిరిరావు పూసర్ల రమణమూర్తి మాస్టారు, పూసర్ల సతీష్ వాసవి క్లబ్ ట్రెజరర్ బోగవిల్లి గణేష్ వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరి మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వాసవి క్లబ్ డైరెక్టర్లు, వాసవి క్లబ్ సభ్యులు గుప్తా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు

పాడేరు, అక్టోబర్25, ప్రభాతవార్త:

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగళ్ల శేషగిరిరావు పాడేరు శ్రీ మోదకొండమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు. అమ్మవారిని దర్శించుకున్న వైస్ ప్రెసిడెంట్ కలగళ్ల శేషగిరిరావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సన్మానం చేసిన వారిలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీనాధు శ్రీను, ఉప్పల వెంకటరత్నం, సత్యవరపు సోమరాజు, జిల్లా కేబినెట్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన స్థలాన్ని ఇప్పించాలని కమిషనర్‌కు వినతి

-వైకాపా నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్మీరావు

గాజువాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

అక్రమణకు గురైన దుకాణ స్థలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మకు వైకాపా నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్మీరావు వినతి పత్రాన్ని అందజేసారు. బుధవారం మల్కాపురం కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ దృష్టికి అక్రమణకు గురైన దుకాణం సమస్యను పత్మీరావు తీసుకెళ్ళారు. తన నాన్నమ్మ శరగడం పైడితల్లి, తండ్రి స్వర్గీయ శరగడం అప్పారావులు గత 40సం.నుంచి జీవీయంసీ 66వ వార్డు గాజువాక కణితి రోడ్ మార్కెట్ ఒకటో నెంబర్ కొట్టులో డబ్బాలు కొట్టు నడిపించుకుంటూ జీవీంచేవారమన్నారు. కొంత కాలం క్రితం రొడ్డు విస్తరణలో భాగంగా ఎదురుగా ఉన్న పల్లా సొంబాబు మాంసం కొట్టు తీసివేయడంలో దాన్ని ఆసరాగా తీసుకొని తమ స్థలాన్ని ఆక్రిమించాడని, దీనిపై ఆయనను నిలదీయగా తమపై దౌర్జన్యం చేయడంతో పాటు భయభ్రాంతులకు గురి చేసాడని, దీనిపై పోలీసులకు, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేసారు. అయితే ఆయనపై అనేక కేసులు ఉన్నాయని, వాటిని వెలికి తీసి, తమకు చెందిన దుకాణం స్థలాన్ని తిరిగి ఇప్పించాలని, తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కమీషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసినట్లు పత్మీరావు తెలిపారు.

వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం, వై.రామవరం, మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

-చంద్రబాబు అరెస్టు కక్ష పూరిత చర్య - కేంద్ర మాజీమంత్రి చింతామోహన్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

సమాజంలో 40 శాతం ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అవసరమని కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ స్పష్టం చేశారు. నగరంలోని డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ బాంబులు వేస్తుంటే దానికి ప్రధాని నరేంద్ర మోడీ సపోర్టు చేయడం సరికాదని తప్పపట్టారు. ఇటువంటి చర్యలు విషయంలో బీజేపీ ప్రభుత్వం సరిచూసుకోవాలని ఆయన హెచ్చరించారు. జీఎస్టీ వలన 3వేల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని నెలకు లక్షన్నర కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నుంచి వసూలు చేస్తుందని ఆరోపించారు. ఆ డబ్బు ఎక్కడికి వెళ్తుంది? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మందులపైనా కూడా టాక్స్ ను వసూలు చేస్తున్నారన్నారని మండిపడ్డారు. పేద మధ్యతరగతి ప్రజలు పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర విషయానికి వస్తే అసలు ప్రజాస్వామ్యమే లేదని చెప్పారు. నూతన విద్యా విధానంతో విద్యావ్యవస్థలను నాశనం చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే నూతన ఎడ్యుకేషన్ విద్యా విధానాన్ని రద్దు చేస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాలు యువత వైసీపీ మద్యం విధానంలో పాడైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టు చేయడం తప్పు అని ఆధారాలు లేకుండా హింసించడం సరికాదన్నారు. అదే కోవలో మార్గదర్శి అధినేత రామోజీరావు పై ఎందుకంత కక్ష రాజకీయాలని ప్రశ్నించారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని 50రోజులు జైల్లో పెట్టి ఏం సాధించారని నిలదీశారు. ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. నేతలు క్యాడర్ లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్ప కాంగ్రెస్ కు ప్రజలు ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి అధికారంలో రాబోతుందని ఆయన జోశ్యం చెప్పారు.

నీతి ఆయోగ్ ఏబీ ఫెలోగా ఏయూ పరిశోధకురాలు ఎంపిక

-అభినందించిన వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఏస్పిరేషనల్ బ్లాక్ ఫెలోగా ఏయూ బయోకెమిస్ట్రీ విభాగం పరిశోధకురాలు బాతా హెప్సిబా వినీల ఎంపికయ్యారు ఆ మేరకు అధికారిక ఉత్తర్వులు ఆమెకు బుధవారం అందాయి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వై రాయవరం మండలాలనికి ఏసీ స్పిరేషనల్ బ్లాక్స్ ఫెలోగా వినీల సేవలందిస్తారు. ఈసందర్భంగా ఆమెను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి బుధవారం తన కార్యాలయంలో అభినందించారు.ఏస్పిరేషనల్ బ్లాక్ ఫెలో (ఏబిఎఫ్) గా ఎంపికైన వారికి నెలకు రూ. 55వేలు స్టైఫండ్‌గా అందిస్తారు.తమకు కేటాయించిన మండలం సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తారు దేశ వ్యాప్తంగా మొత్తం 500 ఏస్పిరేషనల్ బ్లాక్ లుగా ఎంపిక చేశారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ లో 15బ్లాక్ లు ఎంపికయ్యాయి. ఏబిఎఫ్‌లు స్థానికంగా తమకు కేటాయించిన ప్రాంతంలో స్థానిక ప్రజలకు వర్క్‌షాప్‌లు అవగాహన కల్పిస్తారు వై.రాయవరం మండలంలో విభిన్న గ్రామాలలో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలను చూపే దిశగా ఏబిఎఫ్ పనిచేస్తారు ఆయా సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ నుంచి అందిస్తుంది ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులో ఏయూ పరిశోధక విద్యార్థిని ఎంపిక కావడం పట్ల వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను స్వీకరించి ప్రతిష్టాత్మకంగా పనిచేయాలని సూచించారు. గ్రామీన ప్రాంతాలా అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలను పూర్తిస్థాయిలో చేరువ చేయాలన్నారు.

ఘనంగా అమేజింగ్ లవ్ ట్రస్టు వేడుకలు

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అమేజింగ్ లవ్ మినిస్ట్రీస్ చారిటబుల్‌ట్రస్టు ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నగరానికి చెందిన దైవ సేవకుడు ట్రస్టు డైరెక్టర్, సోషల్ వర్కర్ ఎం.అభిషేక్‌బాబు బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్, డాక్టర్ ఎం.ఎ. పాల్, ఇషప్ డాక్టర్ టైటస్ గొర్లెల, నగరానికి చెందిన సేవకులు, సోషల్ వర్కర్స్ మరియు యూత్ అసోసియేషన్ వారు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంఎ పాల్ మాట్లాడుతూ దేవుని కోసం, దేశంకోసం, నగరంకోసం పాటుపడుతున్న అభిషేక్‌బాబు చేస్తున్న దైవ సేవ కార్యక్రమాలను అభినందించారు. అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్న అమేజింగ్ లవ్‌ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం డా.టైటస్ గొర్లె మాట్లాడుతూ సమాజానికి మేలుకొలుపు, ఆజసేవలో ముందుంటున్న, మాదిరి అభిషేక్‌బాబుని అభినందిస్తు, రాబోవు రోజుల్లో ఈ అమేజింగ్ లవ్ మినిస్ట్రీస్ చారిటబుల్‌ట్రస్టు ద్వారాఅనేక మందికిసహాయం చేస్తామని కుల, మత, భేధం లేకుండా కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పేదపిల్లలకు, దివ్యాంగులకు, విధవరాండ్లకు, మురికివాడ ప్రాంతాల్లో ఉన్న పేదలకు సహాయం చేయాలని ట్రస్టు నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

పెదబమడకలో రామాలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన

అగనంపూడి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు పెదమడక శివారు ఏడు గ్రామాల ఆరాధ్యదైవం శ్రీ రామాలయం పునరావాస కాలనీకి వచ్చి నిర్మాణం చేసి సుమారు 35సంవత్సరాలు తర్వాత ఉదయం 8.09నిమిషాలకు పెదమడక రామాలయం పున: నిర్మాణం ముఖ్య అతిథులుగా 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, రా ష్ట్ర వైయస్సార్సీపీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాదు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మన హిందూ సాంప్రదాయంలో ప్రతి గ్రామంలో రామాలయం నిర్మించి చెట్టు భజనలు పెట్టి సంక్రాంతికి ఉగాదికి దసరాకి ఊరంతా వైభవంగా రామాలయాల్లో చేసుకుంటారని అటువంటి కార్యక్రమాలకే ఆదర్శంగా పెదమడక శివారు గ్రామాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఎంతో ఐక్యతతో శ్రీరామాలయం పునర్నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఆలయ నిర్మాణానికి మా వంతు సహాకారం అందిస్తామని అదేవిధంగా అందరూ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామి అవ్వాలని కోరారు. రామాలయం కమిటీ అధ్యక్షులు విందుల నారాయణరావు కార్యదర్శి అమరపిన్ని గోవిందా కోశాధికారి విందుల సత్యనారాయణరావు కార్యదర్శి అమరపిన్ని గోవిందా కోశాధికారి విందుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, అగనంపూడి శిరిడి సాయి ఆలయ చైర మ్ న్ కొయ్యి వెంకటరమణారెడ్డి జనసేన పార్ట్ నాయకులు గంధవం వెంకట్రావు,గవర సోమశేఖర్, విందుల వెంకటరమణ, గాజువాక మాజీ శాసనసభ్యులు వల్లా శ్రీనివాసరావు 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశంద్ర గ్రామ పెద్దలు యువకులు కమిటీ సభ్యులు మహిళలు అందరూ పాల్గొనడం జరిగింది.

స్వర్ణపతక విజేతకు అభినందనలు

గోపాలపట్నం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

నాయుడుతోటకు చెందిన సుగ్గ రమణ ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటలలో పాల్గొని స్వర్ణపతకాన్ని సాధించాడు. 83 కిలోల విభాగంలో ప్రదర్శించిన ఉత్తమ ప్రతిభకు పతకం లభించింది. అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు రమణను అభినందించారు.

వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పెందుర్తి రాంపురం శ్రీమహాకామేశ్వరీ పీఠంలోశ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా పీఠం ప్రాంగణంలో లోక కళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరిగింది. కార్యక్రమంలో శ్రీకామేశ్వరిపీఠం ఉత్తర పీఠాధిపతి మహా మహాశక్తిదేవి, ప్రముఖ ఆధ్యాత్మకవేత్త ఎంవి.రాజశేఖర్, పీఠం ప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందచేసారు.

వివేకానంద ఆశ్రమ వృద్ధులకు భగవతి కేసరి చిత్రప్రదర్శన

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకుని వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థలో గల ఆశ్రమ వృద్ధులకు భగవతి కేసరి (బాలకృష్ణ కొత్త సినిమా) లీలా మహల్ థియేటర్‌లో సినిమాను చూపించడం జరిగింది. వివేకానంద సంస్థ వారు ఆశ్రమాలు సంతోషం కోసం వారు ఆనందం కోసం నెలకొకసారి దేవాలయాలు, బీచ్‌పార్కులు, లా సినిమాలకు తీసుకెళ్ళి మానసిక ఉల్లాసానికి తోడ్పడుతున్నామని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు.

శంకరమఠంలో అయ్యప్ప దీక్షా పీఠం ప్రారంభం

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, శ్రీఅఖిల భారతీయ అయ్యప్ప దర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.పైలా ఆదిమోహన్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శంకరమఠం మొదటి అంతస్తులో అయ్యప్పదీక్షా పీఠం బుధవారం తెల్లవారు జామున ప్రారంభించారు. అయ్యప్పస్వామి వారి దీక్షా వ మా లా ధ్ర ా ర ణ ల తో ప్రారంభమై, శ్రీలక్ష్మీగణపతి హోమం, పం చామృత అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పీఠం ప్రారంభమైన సందర్భంగా ఎం. అయ్యప్పస్వామికి పంచా మృత అభిషేకం, లంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అయ్యప్పమహాసంగమం కార్యాచరణ కమిటీ చైర్మన్ ఎం.కిష్ ్ణయ్య, అఖిల భారతీయ అయ్యప్పధర్మప్రచార సభ ఉపాధ్యక్షుడు పైలా ఆదిమెహన్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో మాలాధారణ చేసిన అయ్యప్పస్వాములు, గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర

7వ పేజీ తరువాయి..

కృష్ణదాస్ ప్రనభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త పిరాయా సాయిరాజ్ నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నారాయణమూర్తి, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు డైరెక్టర్లు ఎంపీపీలు, జడ్పిటీసీలు సర్పంచులు, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

86వ వార్డులో శ్రీదుర్గాదేవి ....

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రాసాలమ్మ కాలనీలో 86వ వార్డులోని శ్రీ దుర్గాదేవి నవరాత్రుల శ్రీ దుర్గాదేవి అమ్మవారి విజయదశమి పురష్కరించుకొని బుధవారం అన్నదాన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దామా సుబ్బారావు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో దామా సుబ్బారావు ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు, చేగొండి శ్రీను, వర్మ శ్రీనివాస్ పట్నాయక్ పండు శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలిస్తే చంద్రబాబు శాశ్వతంగా జైళ్లులోనే....

7వ పేజీ తరువాయి..

న్యాయానికి కొత్త అర్థం చెప్పారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కాగా, ఇందులో ం2.07 లక్షల ఉద్యోగాలు గడిచిన 53 నెలల్లోనే వచ్చినవని అన్నారు. 80శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే నని, కేబినెట్ నుంచి నామినెటెడ్ వరకు సింహాభాగం పదవులు ఆయా వర్గాల వారికే ఇచ్చారన్నారు. గురువారం నుంచి సామాజిక సాధికారిత బస్సుయాత్ర ప్రారంభం కానున్న నేపధ్యంలో సామాజిక విప్లవాన్ని ప్రజలకు వివరించలని సీఎం దిశానిర్దేశం చేశారని ఆయన అన్నారు.

86వ వార్డు ఫకీర్ తకియాలో ....

గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా బుధవారం గాజువాక నియోజకవర్గంలోని కుర్మన్నపాలెం 86వ వార్డు ఫకీర్ తకియా దువ్వాడ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా ఉపాధ్య క్షులు దామా సుబ్బారావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో దామా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ జల్లెడ పడుతూ అందరికీ ఉచితంగా వైద్యపరీక్షలు చేస్తున్నారు. మంచంపై కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులను కూడా ఆప్యాయంగా పలకరిస్తూ వారికి మెడికల్ టెస్టులు చయడంతో పాటు అవసరమైన మందులు ఇస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి, నాణ్యమైన వైద్యం మందులు ఇస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్య అందించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర పయనించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష పధకాన్ని ప్రవేశపెట్టారు అని విశాఖజిల్ల ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. జోనల్ కమిషనర్ సింహాచలం, వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు, చేగొండి శ్రీను, జెసిఎస్ మండల ఇన్చార్జి వాడపల్లి రామచంద్ర రాజు వర్మ, మాటూరి పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల వారికి ...

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతోప్రతిషా ్టత్మకంగా తీసికుని చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంపై నియోజకవర్గం స్థాయి పార్టీ శ్రేణులుతో సమీక్ష సమావేశం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన చేతులు మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమం ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో యస్సి యస్టీ బిసి, మైనారిటీలను కేవలం ఓటు గానే చూసాయని వైసీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వార్గలు తో పాటు బడుగు బలహీన వర్గాలవారికి నామినెటెడ్ పదవుల్లో మంత్రి వర్గం లో ఇలా ప్రతీ ఒక్క విషయంలో పెద్దపీట వేసి వారి కొంటూ సుమచిత స్థానం కల్పించారని వీరి అభ్యున్నతకై సామాజిక న్యాయం విషయంలో గత ప్రభుత్వాలు ఏవవేవైతే చేయలేదో అవన్నీ జగనన్న చేసిన విషయాలను ప్రజల్లోకి విస్తృతంగా చేరేలా మనం చేసినప్పుడే రాబోయే ఎన్నికల్లో మళ్లీ మనం గెలిచి ప్రజలుకు మరిన్ని మంచి సేవలు అందించవచ్చు అని దానికి సరైన వేదిక ప్రచారం కనుక నేను అనే పదం విడిచి మనం అనే గొప్ప సంకల్ప సమైక్యతతో భాధ్యతతో పని చేయాలని అలాగే ఈనెల 28వ తేదీన తగరపువలస బంతాట మైదానంలో జరగబోయే సామాజికసాధికార బస్సు యాత్రకు ఆయా ఆయా గ్రామాల ఆయా ఆయా వార్డులు నుంచి 30వలేకు పైగా ప్రజలు హాజరయ్యే విధంగా నాయకులు భావించారు వహించి కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిస్తూ అన్నారు.

ఏజెన్సీల్లో మొబైల్ సేవలు....

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీ ప్రాంతాల్లోను మొబైల్ సేవల విస్తరణకు చర్యలు చేపట్టామని ఇప్పటి వరకు గుర్తించిన అన్ని ప్రాంతాల్లోను స్థలాలను మంజూరు చేశామని, ఇతర సాంకేతిక ప్రక్రియ లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నం విచ్చేసిన ఆయన వివిధ కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ఈస్టర్న్ నేవల్‌కమాండ పరిధిలో జరిగిన ఆరో ఎపెక్స్ కౌన్సిల్ సమీక్షా సమావే శంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీరభద్రత గురించి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి పిఎంప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చేపడుతున్న చర్యల గురించి తెలిపారు. ఇప్పటి వరకు గుర్తించిన అన్ని ప్రాంతాల్లో స్థలాలను కేటాయించామన్నారు. స్థానిక కార్యక్రమాల అనంతరం బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. రెండు సమావేశాల్లోచర్చించిన విషయాలను విలేకరులతో పంచుకున్నారు. తీరప్రాంతంలో తీసుకుంటున్న భద్రతాపరమైన అంశాలు ఈస్టర్న్ నేవల్‌కమాండ్ పరిధిలో జరిగిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చకు వచ్చాయని ఛీఫ్ సెక్రటరీ తెలిపారు. మెరైన్ పోలీస్ విభాగం, కోస్ట్‌గార్డు, ఇండియన్‌నావీ, మత్స్యశాఖలతో పాటు ఇతర శాఖలు సమావేశంలో భాగస్వామ్యం అయ్యాయన్నారు. తీరంలో భద్రతా పరమైన అన్ని అంశాల్లోను ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఆయా అంశాలన్నీ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. సముద్రంలో చేపటవేటకు వెళ్ళే అన్ని రకాల బోట్లకు ట్రాకింగ్ సిస్టం పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 12 నాటికల్ మైళ్ల పరిధి దాటి మనవాళ్ళు వెళ్ళినా...ఇతరులు వచ్చినా ఎలాంటి భద్రతా పరమైన సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపడతామని చెప్పారు.

2024, మార్చి లోగా సెల్ టవర్ల ఏర్పాటు పూర్తి....

ఏజెన్సీ ప్రాంతాల్లో టెలికాం సర్వీసుల విస్తరణకు తీసుకుంటున్న చర్యలను ప్రధానమంత్రి ప్రగతి సమావేశంలో భాగంగా వివరించామని సిఎస్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 2,887 ప్రాంతాల్లో సెల్‌టవర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని, వాటిలో 2,840 స్థలాలను కేటాయించామని వివరించారు. 47 ప్రాంతాల్లో పెండింగ్ ఉందని తెలిపారు. 14 చోట్ల సంబంధిత కంపెనీ వాళ్ళు దరఖాస్తులు సమర్పించలేదని స్పష్టంచేసారు. 13 చోట్ల రెవెన్యూ స్థలాలు, 20 చోట్ల ఫారెస్ట్ స్థలాల విషయంలో సాంకేతిక కారణాలు నెలకొన్నాయని పేర్కొన్నారు. 2024, మార్చిలోగా అన్ని రకాల పనులను పూర్తిచేయాలని, సెల్ టవర్లను ఏర్పాటు చేయాలని ప్రగతి సమావేశంలో కేంద్ర టెలికాం సెక్రటరీ సూచించారని దానికి అనుగుణంగా రాష్ట్రంలో చర్యలు వేగవంతం చేయనున్నామని సీఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు.

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అచ్చుతాపురం, అనకాపల్లి టౌన్, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993

ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుంది

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుందని జీవీఎంసీ పరిధి 61వ వార్డు ములగాడ మండలం పరిధిలోని మరిడిమాంబ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆర్టీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అవుతుందని భరోసా ఇచ్చారు. ఈనేపధ్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ఈకార్యక్రమం ద్వారా అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ములగాడ మండలం పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ మేరకు జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో వైసీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ స్వయంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ శ్రీకాంత్‌వర్మ, జిల్లా అధికారులు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్చార్జులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ లాంచస్తు, ఎంవిపార్ కమాయల్ సెంటర్, ఏబీ రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా దోపీను హారీదారు, యావన్మంది ప్రజలకొనకి మరియు ప్రత్యేకంగా ముద్దగాళ్ళు & హామీదారు(లు)కు నోటీసు హారీదారు తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూరిటీ క్రెడిటరు గారికి తనఖా ఖాతా / ఖాతాలో బకాయిలను నిమిత్తమై తనఖాపెట్టబడిన / తొలిచూపు / కాబంధనమునకు లోబడి తొలిచూపు సెక్యూరిటీ క్రెడిటరు గారు స్వాధీనపరచుకొనుటకు వీలుగా "ఎద్దుడ ఎలా ఉన్నది అద్దుడ అలానే పర్తకే, అద్దుడ ఏమున్నదో అదే పర్తకెపై" దగిన పట్టికలో తెలిపిన రీతిలో ఖాతా / ఖాతాలు / హామీదారు(లు) నుంచి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ది నోటీసు హారీదారుడు స్వాధీనపరచుకొనుటకు ప్రతి ఆస్తి విడమరిచి దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావతు వివరములు తెలుపబడినవి.

ప్రాపర్టీ ఆఫీసు: పంజాబ్ నేషనల్ బ్యాంక్, గాజువాక (495900)కు ముద్దగాళ్ళు మొత్తం బకాయిలు: మెసర్స్ భాగ్

ఏడు తెగలలో నకిలీలు ఉన్నారు....

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి

రంపచోడవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆదివాసి సాంస్కృతిక సంక్షేమ సంఘం బోగస్ సర్టిఫికెట్లపై తలపెట్టిన దీక్ష ఐదవ రోజుకు చేరిన నేపద్యంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి సందర్శించారు. ఈ దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "ఏడు తెగలలో నకిలీ సర్టిఫికెట్లు ఉన్నాయని, ఇది చాలా క్లిష్టమైన సమస్య అని దీనికి పరిష్కారం చూపించడం అంత సులభతరం కాదని అభిప్రాయపడ్డారు. ఏజెన్సీలో గిరిజనేతర్ల వలసలు పెరిగిపోవడమే దీనికి ప్రధాన కారణమని విపరీతంగా అక్రమ కట్టడాలు పెరిగిపోతున్నాయని అదే తడవుగా నకిలీ సర్టిఫికెట్లు జరుగుతున్నాయని అధికారులు లంచాలు తీసుకొని పెద్ద ఎత్తున సర్టిఫికెట్లు జారీ చేయడం ఒక పొరపాటుగా మారిందని అన్నారు. తప్పుడు సర్టిఫికెట్ జారీ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన తెగల మధ్య ఐక్యత అవసరమని వాల్మీకి, కోయదొర, కొండ రెడ్డి, కొండ కమ్మర ఇతర తెగలు ఏవైనా బోగస్ కుల ధ్రువీకరణ కరపత్రాలను అంగీకరించకూడదని, పీసా చట్టం గ్రామసభలు సరిగా అమలు చేయక పోవడం వల్లే నకిలీల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని పీసా చట్టాన్ని ఇప్పటికైనా అధికారులు పగడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. పిసా చట్టం గ్రామసభలు అమలు చేసుకోవడం ద్వారానే నకిలీ సర్టిఫికెట్ల రద్దు చేయటం కానీ, వాటి నియంత్రణ కానీ సాధ్యమవుతుందని, పీసా చట్టం గ్రామసభలు వాటి అమలు కోసం పెద్ద ఎత్తున ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం, అధికారులు గిరిజనుల చట్టాలు హక్కులు అమలు చేయడానికి సిద్ధంగా లేదని పోరాడి హక్కులు చట్టాలు సాధించుకోవాలి తప్ప మరో మార్గం ఆదివాసుల ముందు లేదని అభిప్రాయపడ్డారు. అధికారులు తలవంచాలన్న, ప్రభుత్వాలు దిగిరావాలన్న పోరాటమే, పోరాట మార్గమే పరిష్కారమని ఆదివాసులంతా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఆర్డీవోను కలిసిన ఈటీవీ పాడుతా తీయగా విన్నర్ మాస్టర్ ధీరజ్

నర్సీపట్నం, అక్టోబర్ 25,ప్రభాతవార్త

ఈటీవీ పాడుతా తీయగా విన్నర్ మాస్టర్ ధీరజ్ నర్సీపట్నం ఆర్డీవో హెచ్ఐవి.జయరాంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాస్టర్ ధీరజ్ మలేషియాలో ఇటీవల ఇచ్చిన ప్రదర్శనకు విశిష్ట పురస్కార అవార్డు దక్కిన నేపథ్యంలో అందుకున్న అవార్డును ఆర్డీవోకు చూపించారు. అనంతరం మాస్టర్ ధీరజ్ మలేషియా పాటను ఆర్డీవో సమక్షంలో పాడారు. ఈ సందర్భంగా మాస్టర్ ధీరజును ప్రత్యేకంగా అభినందించారు.

నర్సీపట్నంలో ఘనంగా కలేకూరి ప్రముఖ విప్లవ కవి జయంతి

నర్సీపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దళిత విప్లవ కవి కలేకూరి ప్రసాద్ ఆదర్శనీయుడని దళిత సంఘాల నాయకులు కొనియాడారు. బుధవారం సాయింత్రం స్థానిక కృష్ణాప్యాలెస్ (డిఎస్పి) దళిత సేవ పరివేక్షణ జిల్లా అధ్యక్షుడు యాదగిరి దాసు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీపుల్స్ వార్ ఉద్యమంలో కొంతకాలం పనిచేసి అక్కడ కూడా కుల వివక్షత ఉందని గ్రహించారన్నారు. దళిత మహాసభ కత్తి పద్మారావుతో పాటు పాల్గని చుండూరు సంఘటనలో దళిత ఉద్యమాన్ని విస్తృతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఒక దళితుల కోసం కాకుండా సమాజంలోని అన్ని వర్గాల కోసం, విప్లవ రచయితగా ఉండి అనేక కార్యక్రమాలు చేశారన్నారు. ఇటువంటి మేధావిని దళితులు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి అప్పలరాజు, నర్సీపట్నం డివిజన్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు చిట్ల చలపతిరావు, డి కేసెస్ డివిజన్ అధ్యక్షులు నక్కపల్లి నూకరాజు, డివిఎస్పి నాయకులు మల్లవరపు సతీష్, సప్పారపు వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం కావాలి

ములగాడ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్

-వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 60 వినతులు సమర్పించిన అర్జీదారులు

ములగాడ, అక్టోబర్25,ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వస్తున్న వినతులపై సకాలంలో సరైన విధంగా స్పందించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపటమే అంతిమ లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం ములగాడ మండల స్థాయి కార్యక్రమం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ జివీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి రీ-సర్వేభూ సరిహద్దులు, విస్తీర్ణం విభేదాలు, ఆక్రమణలు, జీవీఎంసీ పరిధిలోని మౌలిక వసతుల కల్పన, మురుగు కాలువల తవ్వకం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు, వీధి లైట్ల ఏర్పాటు తదితర సమస్యలపై 60 మంది అర్జీదారులు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఒకటికి రెండు సార్లు పరిశీలించి అధ్యయనం చేయాలని, శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని చెప్పారు. రెండుమూడు శాఖలకు చెందిన సమస్య ఉంటే సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే సమస్యను పరిష్కరించేందుకు సంయుక్త క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. సానుకూల ధోరణితో వ్యవహరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్మోహనరెడ్డి లక్ష్యం ఆరోగ్యాంధ్రప్రదేశ్

జగనన్న ఆరోగ్య సురక్షతో నేరుగా ఇంటివద్దే వైద్య సేవలు -విశాఖ వైకాపా ఉపాధ్యక్షుడు దామా సుబ్బారావు

గాజువాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గంలోని కూర్మన్నపాలెం 86వ వార్డ్ ఫకీర్ తకియా, దువ్వాడ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు పాల్గొన్నారు. దామా సుబ్బారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ జల్లెడపడుతూ అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారు. మంచంపై కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులను కూడా ఆప్యాయంగా పలకరిస్తూ వారికి మెడికల్ టెస్టులు చేయడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా ఇస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి, నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం పయనించేలా సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు అన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. జోనల్ కమిషనర్ సింహాచలం, వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు, చేగొండి శ్రీను, జేసీఎస్ మండల ఇన్చార్జి వాడపల్లి రామ చంద్రరాజు, వర్మ, మాటూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్ పట్నాయక్, నిర్మల, ఖాసీం, నజీమ్, గుండాసు రాజు, నరేంద్ర, దుర్గారావు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

గాజువాక,అక్టోబర్ 25,ప్రభాతవార్త

నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్లో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో విధానాలు కుట్రలు నిరసిస్తూ బుధవారం క్యాండిల్ ర్యాలీ జరిగింది. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరావు, కున వెంకట్రావు, దివి సత్య రావు, నమ్మి సింహాద్రి, పోతిన వెంకట్రావు, గాట్ల శ్రీనివాస్ రాజు, గుమ్మడి నరేంద్ర, గొల్లపల్లి సత్యనారాయణ, గోపి, పోలవరపు జ్యోతి, శ్రీనివాసరాజు, ఉరుకుటి ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డులో కొనసాగుతున్న తెలుగు తమ్ముళ్ళ రిలే నిరాహారదీక్షలు

గాజువాక, అక్టోబర్ 25,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 39 రోజులుగా కొనసాగుతున్నాయి. బుధవారం దీక్షలో కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి పాటు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, మొల్లి పెంటి రాజు శ్రీముసిరి శ్రీనివాస రావు, ములకలపల్లి పెంటయ్య, అండి బోయిన రాము నాయుడు, మొల్లి రమణ మొల్లి అప్పారావు, మొల్లి రమణ, బొంగు రాజు, భాగ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ములగాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ట్రాఫిక్ అవేర్నెస్‌లో భాగంగా రోడ్డుపై జరిగే ప్రమాదాల నివారణ కోసం బుధవారం మల్కాపురం ట్రాఫిక్ పోలీస్టేషన్ పరిధిలో మరిడిమాంబ కళ్యాణ మండపంలో రోడ్డు పక్కన ఉండే దుకాణదారులు, తోపుడు బండ్లు, కొబ్బరి బొండాలు బండ్లు, పండ్ల వ్యాపారులు అన్ని రకముల వర్తకులతోనూ, ఆటో డ్రైవర్లతోనూ ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాస్, ఏసీపీ రాజీవ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై, ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, నాయకులు పొట్టి మూర్తి, ధనలత, నూక రెడ్డి, రోడ్డు పక్కన ఉండే దుకాణదారులు, తోపుడు బండ్లు వ్యాపారులు, ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన కల్వర్ట్‌ను పునర్‌నిర్మాణం చేపట్టాలని జెడ్పీకి వినతి

గాజువాక, అక్టోబర్ 25,ప్రభాతవార్త

పెదగంట్యాడ జంక్షన్ ప్రధాన రహదారి వద్ద నున్న వంతెన శిదిలావస్థకు చేరడంతో ప్రజలకు రాకపోకలకు ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పునరనిర్మాణం చేయాలని కోరుతూ బుధవారం 75వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గొండేశి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జోన్ 6 జెడ్పీ సింహాచలంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రాన్ని అందించిన వారిలో వైకాపా నాయకులు మారేడుపూడి పరదేశి, పిట్టారెడ్డి, ములకల పల్లి వెంకటేష్, టేకటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం జాతరగట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ క్రికెటర్ వై.వేణుగోపాల్ దంపతులు

పీఎం పాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రముఖ క్రికెటర్ వై.వేణుగోపాల్ వారి సతీమణి హేమలత ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, పట్నాల మూర్తి శర్మలు వేణుగోపాల్, హేమలత దంపతులను ఆశీర్వాదం చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్ ఆలయ ప్రతినిధులు ఎస్.ఎన్.మూర్తి, నాగోతి తాతారావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, జగుపిల్లి నాని ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పోతిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా పంపిణీ చేసే ప్రసాదాలు నిమిత్తం వేణుగోపాల్ దంపతులు ఇరవై ఐదు వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.

శివాని నగర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పీఎం పాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భవాని గార్డెన్స్, శివాని నగర్ సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను కె.కె.రాజు, నెడ్‌క్యాప్ చైర్మన్ ప్రారంభించారు. తదుపరి వుడా కోలనీ మాధవస్వామి సచివాలయం ను కూడా సందర్శించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు యుపిహెచ్‌సి నగర్‌లో అయ్యప్ప నగర్ సచివాలయం, ఎఎస్సార్ దొందపర్తి సీతంపేట సచివాలయంను సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 23 సచివాల యాలలో నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో 7192 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపిలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగింద ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో నివారణ ఎలా అనగా...

పీఎం పాలెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పొలియోరహిత దేశంగా మన భారతదేశంలో ఉంచడానికి అనేక దశాబ్దాల పరంగా కృషి జరుగుతుంది. ప్రపంచం మొత్తం కూడా ఒక్క త్రాటిపై వచ్చి ఈ పోలియో నిర్మూలన చర్యలు చేపట్టుచున్నారు. దీనికి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ఆహార శుభ్రత, నీటి శుభ్రత, మురుగునీటి దొడ్ల శానిటేషన్ ఇంప్రూవ్ చేయాలని అన్నింటికన్నా ముఖ్యమైనది అంటే పోలియో టీకాలు తీసుకోవాలని దీని ద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. ఈ పోలియో టీకాలు రెండు రకాలు నోట్లో చుక్కలుగా వేసే పోలియో చుక్కలను ఓపివి అంటారు. ఇంజక్షన్ రూపంలో ఇచ్చే పోలియో టేకాను ఐపివి అంటారు. మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం పల్స్ పోలియో ప్రోగ్రామ్ను అమలు చేస్తుంది. భూమీద పుట్టిన ప్రతి పిల్లలకు పోలియో టీకాను క్రమబద్ధంగా వెయ్యాలి, అది ఆరు వారాలకు, 10 వారాలకు, 14 వారాలకు వెయ్యాలి. శిషు వైద్య నిపుణుల సలహాలు కచ్చితంగా పాటించాలి. ఇంకా పదుల సంఖ్యలో ఉన్న ఈ పోలియో మహమ్మారిని తరిమికొట్టాలంటే ఐదు సంవత్సరముల చిన్నారులకు క్రమం తప్పకుండా పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలి. ఈ పోలియో చుక్కల మందు ఇవ్వడం వలన ఎవరు ఎటువంటి అనుమానం గానీ మూఢనమ్మకాలు గానీ పెట్టుకోకూడదు. ఆహారం పానీయాల వలన ఈ పోలియో వైరస్ శరీరంలోనికి ప్రవేశించి నాడి వ్యవస్థను దెబ్బతీయడం వలన అవయవాలు చచ్చుబడి పోతాయని రెండు మూడు రోజుల్లో ఈ పోలియో వైరస్ తమ సంఖ్యను వృద్ధి చేసుకొని నరాలను పూర్తిగా దెబ్బతీస్తాయి. కనుక ఈ పోలియో నిర్మూలనకు ప్రజలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల, సమిష్టి కృషి ద్వారా ఈ పోలియోను పూర్తిగా నివారించవచ్చును పై విధంగా సమాజ సుస్థిర అభివృద్ధిలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు పూర్తి అవగాహనను కల్పించారు.

వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్న పంటలు

కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : సిపిఎం మండల కమిటీ డిమాండ్

కూనవరం, అక్టోబర్25, ప్రభాతవార్త

కూనవరం మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు గ్రామాల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. భౌగోళికంగా మండలంలో రెండు జీవనదులు శబరి, గోదా వరి ప్రవహిస్తున్న రైతుల పొలాలకు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయి. దీంతో పేద, గిరిజన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. శబరి నదిపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు చాలా వరకు పనిచేయని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు బాక్ వాటర్ కారణంగా ఈ ఏడాది వరదలు రావడం, అనంతరం వేసిన పెసర, వరి, జొన్న, మిర్చి తదితర పంటలు వర్షాలు పడక ఎండిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. కూటూరు, రేపాక గ్రామాల్లోని రైతులు ఎండిపోతున్న పంటలను బ్రతికించుకోవడానికి నీటి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో గిరిజన రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా గతంలో రైతులకు సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, తైవాన్ పంపులు, వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగేది. కాని గత కొద్ది సంవత్సరాలుగా వ్యవసాయం పనిముట్లు రైతులు అందించకపోవటంతో వారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కుంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కూనవరం మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వ ప్రకటించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో సిపిఎం ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య, ఎంపీటీసీ అమ్మాజీ, సర్పంచులు నాగమణి, వెం కమ్మ, సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పలు గ్రామాల్లోని ఎండిపోతున్న పంటలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ శబరి నదిపై ఉన్న విద్యుత్తు లైన్లు సరిచేసి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, ఐటీడీఏ ద్వారా గిరిజన రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, బోర్లు, విద్యుత్ మోటార్లు ఇచ్చి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని వారు కోరారు.

గడప గడపలో సంక్షేమం సంతోషం: ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల, అక్టోబరు 25, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల మండలం గౌరీపేట సచివాలయం పరిధిలో గల లంగుపర్తి, కినపర్తి గ్రామాల్లో స్థానిక రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని, ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విభూషణరావు

నక్కపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నక్కపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా కొత్తకోట పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన విభూషణరావు బుధవారం నక్కపల్లి స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతవరకు బాధ్యతలు నిర్వహించిన శిరీష అనకాపల్లి జిల్లా పోలీస్ కంట్రోల్ రూముకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన విభూషణరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసులతో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని ప్రజలు కల్పించే విధంగా కృషి చేస్తానని, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రధానంగా రాత్రిపూట గస్తీ పెంచుతామని చెప్పారు. అనంతరం జిల్లా ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను మర్యాదపూర్వ కముగా కలవడానికి వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై విభూషణరావును హైవే పెట్రోలింగ్ సిబ్బంది, స్థానిక పోలీస్ స్టేషన్ హెచ్‌సి, కానిస్టేబుళ్లు, హోంగార్డులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంలో వారితో మాట్లాడుతూ సమన్వయంతో అందరం పనిచేసే నేరాల నియంత్రణకు జిల్లాలోనే మొదటి స్థానంలో నక్కపల్లి ఉండేటట్లు కృషి చేద్దామని వారితో చర్చించారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకోండి: వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు సచివాలయ పరిధిలో ఉన్న గ్రామంలో ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు, సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, గ్రామ సర్పంచ్ జి చందర్రావు, ఎంపిటిసి తోట సత్తిబాబు, మణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సచివాలయ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్‌ల సారధ్యంలో ఆయన చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారి వివరాలను డాక్టర్ మురళీ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకృష్ణ చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. సురక్ష కార్యక్రమం ఆవరణలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మన వద్దకే తీసుకొచ్చారని ఇది చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేదవాళ్లకు వైద్య పరంగా ఆదుకుంటున్నారని అన్నారు. ఇంకా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద వాళ్లకు ఈ జగనన్న సురక్ష ఉపయోగపడే విధంగా ఇంటి వద్ద వైద్యం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని, దేశంలో ఎక్కడ కూడా ఇటువంటి కార్యక్రమాలు లేవని రామకృష్ణ అన్నారు. వైకాపా నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సచివాలయ, సిబ్బంది, పీహెచ్‌సి పరిధిలో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఇది అద్భుతమైన కార్యక్రమం...

నక్కపల్లి, అక్టోబర్ 25,

వేంపాడులో భారీ అన్న సమారాధన

నక్కపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జాతీయ రహదారి వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), కుటుంబ సభ్యులు కళ్ళే పల్లి చంద్రావతి, ఐనంపూడి లతలు కలిసి అమ్మవారిని దర్శించుకుని అన్న సమారాధనలో పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుందని, ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. బుధవారం ఉదయం కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలపరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రమూర్తితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. జగనన్నసురక్షలో అవసరమైన అన్నిరకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు తమకు కావలసిన వైద్య సేవలను పొంది మందులను ఉచితంగా పొందవచ్చన్నారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలను ప్రభుత్వమే చేయిస్తుందని, ఇంత చక్కని అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సురక్ష కార్యక్రమానికి గ్రామస్థులు పోటెత్తారు. పెనుగొల్లు, సర్వసిద్ధి పిహెచ్‌సిల వైద్యులు, కొరుప్రోలు ఆయుర్వేదవైద్యులు, నక్కపల్లి సిహెచ్‌సి కంటి వైద్యులతో పాటు వైద్య సిబ్బంది, ఆషా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు. సురక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి సూరివేణి, పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం, కార్యదర్శి రామలక్ష్మి, వీఆర్వో శ్రీధర్ పర్యవేక్షించారు.

ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏఎస్పి

నక్కపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌ను నర్సీపట్నం అడిషనల్ ఎస్పీ అది రాజ్ సింగ్ రానా బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో పలు కేసులు వివరాలను ఎస్సై ప్రసాద్ వివరించారు. సంతృప్తి చెందిన ఏఎస్పి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు సిఐ జి అప్పన్న ఉన్నారు.

సామాజిక సేవే.. పరమావధి కావాలి

మాధవధార, అక్టోబర్25, ప్రభాతవార్త

సామాజిక సేవే పరమావధిగా భావించి ఆధునిక సమాజంలో నిరాదరణకు గురి అవుతున్న అనేక నిరుపేద వృద్ధులకు తమవంతు సహకార మందించి వారిని ఆదుకోవాలని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 101 ఉప్పలపాటి శుభ పిలుపు నిచ్చారు. వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవ స్థాపకులు స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్ 94వ జయంతి వారోత్సవాలలో భాగంగా ఆమె నేతృత్వంలో బుధవారం మురళీనగర్ లోగల వృద్ధ దంపతులకు వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రాజు, కార్యదర్శి సిహెచ్.ప్రవీణ, యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపాటి వంశీ కృష్ణ వర్మ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కార్యదర్శి సిహెచ్. జ్యోతి పాల్గొని నిత్యావసర సరుకులను అందజేశారు.

పీఎం జీవనజ్యోతి ఇన్సూరెన్స్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కూనవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కూనవరం ఏపీజీవీ బ్యాంకు నందు బుధవారం ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ పథకం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది పీఎం జీవనజ్యోతి పథకం ఇన్సూరెన్స్ పథకం కింద మండలంలోని పోలిపాక గ్రామానికి పుట్టి సారయ్య, పోచవరం గ్రామానికి చెందిన పల్లంటి సుందరమ్మ, పంద్రాజు పల్లి గ్రామానికి చెందిన సోడి రమణ, టేకుల బోరు గ్రామానికి చెందిన తుర్రం జోగయ్యలు రూ.436 చెల్లించడం జరిగింది. ఈ నలుగురు కూడా చనిపోవడంతో ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సొమ్ము రావడంతో వారి కుటుంబ సభ్యులైన నామినీలకు ఈ చెక్కులను బ్యాంక్ మేనేజర్ శోభ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరిక్స్ జిల్లా మేనేజర్ రవికుమార్, బ్యాంక్ క్యాషియర్, బ్యాంక్ మిత్రులు పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ లేనివారు ఈ పథకంలో చేరాలని బ్యాంక్ మేనేజర్ కోరారు.

సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలి

ములగాడ, అక్టోబర్ 25,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం ములగాడ మండల పరిధిలోహెచ్పీసీఎల్ సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని 58వ వార్డు కార్పొరేటర్ గులిగిం దల లావణ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. ములగాడ మండలానికి సంబంధించి మల్కాపురంలో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. హెచ్పిసిఎల్ గేట్లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం ముంపుకు గురవుతందని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో 58వ వార్డ్ వైకాపా అధ్యక్షులు గులిగిందాల క్రిష్ణ, తోనంగి రమణి తదితరులు ఉన్నారు.

హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

గాజువాక, అక్టోబర్ 25,ప్రభాతవార్త

హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని బిజెపి నాయకుడు రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అన్నారు. గాజువాక ఆటోనగర్ స్కూల్ స్టేల్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన పాడేరు మెయిన్ రోడ్డు విజయదశమి మహోత్సవాలు

పాడేరు,అక్టోబర్25,ప్రభాతవార్త

జిల్లా కేంద్రం పాడేరు పట్టణం మెయిన్ రోడ్డులో నిర్వహించిన విజయదశమి మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. దసరా రోజు మెయిన్ రోడ్డులో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి విగ్రహాన్ని ఉత్సవ విగ్రహానికి నిర్వాహకులు బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన ఊరేగింపు నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో శ్రీ దుర్గాదేవి విగ్రహాన్ని పెట్టి పాడేరు పట్టణంలో భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ నెలవేశాలతో దప్పువాయిద్యాలతో వందలాదిమంది భక్తుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు మెయిన్ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్, సినిమా హాలు సెంటర్ మీదుగా హుకుంపేట బ్రిడ్జి వరకూ ఊరెగింపుగా దుర్గాదేవి విగ్రహాన్ని తీసుకు వెళ్లి గెడ్డలో నిమజ్జం చేసారు. ఈ నిమజ్జనంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఉండేలా పోలీసులు బందో బస్తు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వర రావు, కార్యదర్శి బొజ్జనాగు, నిర్వాహకులు కె.ప్రతాప్ కుమార్, వైస్ ఎంపిపి గంగాపుజారి శివ కుమార్, పాడేరు వైస్ సర్పంచ్ బురెడ్డి రామునాయుడు, కమిటీ నిర్వాహకులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

పాడేరులో బుధవారం ఉదయం తొమ్మిది గంటలైనా కురుస్తున్న మంచు కారణంగా లైట్లు వేసుకుని వాహనాలు నడుపుతున్న దృశ్యం.. మంచుతో పాటు చలి త్రీవత ఎక్కువ కావడంతో ఏజెన్సీ ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. పాడేరు,ప్రభాతవార్త

74వ వార్డు టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష

గాజువాక,అక్టోబర్ 25,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 74వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి ఆధ్వర్యంలో 74వ వార్డు పరిధి టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్యశ్రీ కేంద్రాల ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలవద్దకే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చిన వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలందించడంతోపాటు అవసరమైన వారికీ మందులను ఇవ్వడం అలాగే అవసరం మేరకు కంటి పరీక్షలు, ఈసీజీ, రక్తపరీక్షలు వంటి అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 6 జోనల్ కమిషనర్ పి.సింహాచలం, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింపాత్రుడు, ఏఎంఓహెచ్ఎస్ కిరణ్, డిఈఎంఆర్ఎస్ అప్పారావు, డిఈమని కుమార్, ఏఈ శివ, ఏఈఎస్ వెంకటరావు, ఎన్‌వై నాయుడు, బొడ్డు గోవింద్, డాక్టర్లు సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

బొంతు వలస ఘాటీలో ఘోర రోడ్డు ప్రమాదం

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

బొంతువలస ఘాటీ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారి ఇద్దరినీ బలికొంది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన రెండు కుటుంబాల బృందం విహారయాత్రకు బయలుదేరి పలు పర్యటక కేంద్రాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల ప్రకృతి అందాలను తలకించిన ఆ కుటుంబాలు సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు. ఇంతలోనే ప్రమదం వారిని విషాదంలో ముంచింది. వాహనం అదుపుతప్పి చెల్లా చెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో సాయి తేజ (22) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మిగిలిన ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన గాయాలు తగిలిన వారికి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంతలో వ్యాన్‌లో ఉన్న మరో వ్యక్తి కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించిన తర్వాత పారిపోయి ఉండవచ్చని అందరూ భావించారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కొందరి దాతల సహాయంతో ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని వెతికే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదం జరిగిన స్థలానికి 50 మీటర్ల దూరంలో మద్దేసు నానిబాబు (38) విగత జీవిగా పడి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి కన్నీరు మున్నీరుగా విలపించారు. అన్ని తానై తమకు మానుకునే కుమారుడు ప్రాణాలు కోల్పోవడాన్ని ముసలి వాళ్లయిన ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వారు భావోద్వేగానికి లోనవుతున్న తీరు అందరిని కలిచి వేసింది. తమకు దిక్కైన కుమారుడు మరణించడం తమకు తీరని లోటని ఆ కుటుంబ సభ్యులు ఆదేవన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద ఘటనపై దర్యాపు చేపడుతున్నామని జీకే వీధి ఎస్ఐ అప్పల సూరి తెలిపారు.

స్విస్ గడియారాల తయారీ సంస్థ రాడో ప్రచారకర్తగా కత్రీనాకైఫ్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కాలాతీత డిజైన్లను రూపొందించేందుకు ఉపయోగించే మెటీరియల్స్‌లో వినూత్నతకు పేరొందిన ప్రముఖ స్విస్ వాచీల తయారీ సంస్థ రాడో అంతర్జాతీయ ప్రచారకర్తగా బాలీవుడ్ సూపర్ స్టార్ కత్రీనాకైఫ్ ను ప్రకటించింది. ఈ ఉద్దేగభరిత భాగస్వామ్యం జీవితపర్యంతం కొనసాగే అనుభూతులను సృష్టించడం రాడో కు కట్టుబాటును మరింత పటిష్టం చేస్తుంది. ఈసందర్భంగా రాడో సీఈవో అడ్రియన్ బాస్ హార్డ్ కలిసి పని చేయడం పట్ల తన ఆనందం వ్యక్తం చేశారు. కత్రీనాకైఫ్ ను మా రాడో కుటుంబంలోకి ఆహ్వానిస్తునందుకు ఈ భాగస్వామ్యం పట్ల కత్రినా కైఫ్ కూడా తన ఆనందాన్ని వంచుకున్నారు. రాడోతో ఆమె మొదటి క్యాంపెయిన్ స్టయిల్ ను చాటిచెప్పే విధంగా కాలాతీత మెటీరియల్ వినియోగంతో గడియారాలను తయారుచేసేందుకు ఈ బ్రాండు కు గల కట్టుబాటును చాటిచెబుతుంది. మూవ్‌మెంట్ రాడో కాలిబర్ ఆర్ 582 ఆటోమేటిక్, 3 హ్యాండ్స్ డేట్ ఎట్ 6ఒ క్లాక్ 48-గంటల పవర్ రిజర్వ్ యాంటీ మాగ్నటిక్ నివాక్షాన్ హెయిర్ స్ప్రింగ్ 3 నుంచి 5పోజిషన్ల దాకా అవసరమైన అధిక ప్రామాణిక పరీక్ష ప్రమాణాలు కేస్ పాలిష్డ రోజ్ గోల్డ్ కలర్డ్ పివిడి కోటాడ్ వంటి వి దొరకు తాయని కోరారు.

ఈకామర్స్ వెబ్‌సైట్ సెలెవిడా వెల్‌నెస్‌ని ప్రారంభించిన డాక్టర్ రెడ్డీస్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

డాక్టర్ రెడ్డీస్ పూర్తి యాజమాన్యంలో అనుబంధ సంస్థ స్పాస్ వెల్నెస్ లిమిటెడ్ ప్రారంభించనట్టు డైరెక్ట్ టు కన్స్యూమర్ వెబ్‌సైట్ మధుమేహ రోగులకు జాగ్రత్తగా ఎంపిక చేసిన సైన్స్ ఆధారిత ఉత్పత్తులఉ సమాచారం వ్యక్తిగతీకరించిన ఆహార సిఫార్సులను అందించడం లక్ష్యంగా వుంది దాని ఫ్లాగ్‌షిప్ దయాబెటిస్ న్యూట్రిషన్ బ్రాండ్ సెలెవెడా ద్వారా 2019లో ప్రారంభమైన న్యూట్రా స్యూటికల్స్‌లో ఆటను బలపరుస్తుంది. మధుమేహ రోగల కొసం తన మొదటి డైరెక్ట్ టు కన్స్యూమర్ సెలెవిడ్ ప్రారంభించినట్లు ప్రకటించింది. అలాగే ఇతర మూడవ పక్ష బ్రాండ్‌లను హోస్ట్ చేస్తుంది. వెబ్‌సైట్ ప్రస్తుతం భారతదేశం అంతటా 18వేలు కంటే ఎక్కువ పిన్ కోడ్‌లను అందిస్తుంది. సెలెవిడా ఆహార నిర్వహణా కోసం ప్రధాన పోషకాహార బ్రాండ్‌గా ఉంది డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. సెల్‌విడా వెల్‌నెస్.కమ్ నేరుగా వినియోగదారులకు చేరేలా చేస్తుంది. ఎంవి బ్రాండెడ్ మార్కెట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణ ఇలా మాట్లాడుతూ మా అనుబంధ సంస్థ స్పాస్ వెల్‌నెస్ ద్వారా డైరెక్ట్ టు కన్స్యూమర్ ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు.2030నాటికి 1.5బిలియన్ల కంటే ఎక్కువ మంది రోగులను చేరుకోవాలేని లక్ష్యంగా పెట్టుకున్నందున అభివృద్ధి చెందుతున్న ఫార్మా వ్యాపార నామానా లకు అనుగుణంగా డిటూసి రంగంలోకి మా ముందడుగు వేస్తుందన్నారు.భారతదేశంలో సుమారు 101మిలియన్ల మంది మధుమేహంతో, 136 మిలియన్ల మంది ప్రీడయాబెటిస్ ఉన్నారని ఆంచానా వేయబడింది.

వీవైబీని అందుబాటులోకి తీసుకొచ్చిన ఫాస్ట్రాక్

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భారతదేశపు ఐకానిక్ యూత్ బ్రాండ్ ఫాస్ట్రాక్ ఇటీవల యువతుల కోసం ప్రత్యేకంగా ఒక సబ్ బ్రాండ్ అయినవీవైబీ ని ప్రారంభించింది. చిక్ స్టైలిష్ వినూత్నమైన వీవైబీ ట్రెండ్‌లు తాజా డిజైన్ ల ప్రపంచాన్ని ఆస్వాదించే ఫ్యాషన్‌వాదులకు అంకితం చేయబడింది ఫాస్ట్రాక్ ఫ్యాషన్ ప్రాధాన్యతలపై దృష్టి సారించి వీవైబీ బై ఫాస్ట్రాక్ అన్ని రకాల పార్టీల కోసం అందాన్ని మెరుగుపరిచే అద్భుతమైన విలువైన పీస్‌ల కోసం వెతుకుతున్న వారికి అందిస్తుంది. 71ఉత్కంఠభరితమైన డిజైన్‌లు మరియు అలంకరించబడిన పట్టీలు, కొత్త ప్లేటింగ్ రంగులు, ఆసక్తికరమైన డయల్ ఆకారాల శ్రేణితో బ్రాండ్ ప్రతి మూడ్ క్షణానికి వాచ్ ఉండేలా చేస్తుంది. ఫాస్ట్రాక్ తన పోర్టుఫోలియోను కొత్త డిజైన్లతో విస్తరింపజేస్తుంది. ఇది ఫ్యాషన్ ఫార్వర్డ్ యువతుల కోసం బ్లింగ్ టచ్ కలిగి ఉంది వారి స్వేచ్ఛా స్ఫూర్తితో కూడిన పార్టీ వెబ్‌ను అత్యంత విశ్వాసంతో ప్రదర్శించేలా వారికి ప్రోత్సహిస్తుంది.

లేబర్ ఆఫీసర్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ, ట్రాఫిక్ విభాగం కార్గో హ్యాండ్లింగ్ డివిజన్‌లో లేబర్ ఆఫీసర్, విజిలెన్స్ఇన్‌స్పెక్టర్ పోస్టులకు కార్గో హ్యాండి ్లంగ్ డివిజన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ పోస్టుల కోసం గతంలో నోటిఫికేషన్ విడుదల చేసారు. అయితే కాలపరిమితి అయిపోవడంతో తిరిగి నోటిఫికేషన్ విడుదల చేయడానికి పోర్టు అధికారులు రంగం చేస్తున్నట్టు తెల్సింది. సిహెచ్‌డి విభాగంలో దాదాపు 700 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. లేబర్ ఆఫీసర్ పోస్టు ఖాళీ అయి దాదాపు ఐదేళ్ళు కావస్తుంది. వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

నేడు త్రీస్టార్ సుస్వరాలు సినీ సంగీత విభావరి

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పల్లా వెంకటేష్‌మాష్టార్ జన్మదిన వేడుకల సందర్భంగా ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో త్రీస్టార్ సుస్వరాలు (సంగీత ప్రవంతి, విశాఖ సంగీత సాగర్, సుస్వర శంఖారావం సంస్థలు సంయుక్తంగా సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యుల జగదీష్‌కుమార్, బొమ్మిడి సత్యనారాయణ కృష్ణంరాజు,నాగులాపల్లి వెంకటేశ్వరరావు, కందర్పరాధ, పల్లా మను, శశికళ,అంజలి తదితర గాయనీమణుల స్వరసహగానంతో పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించను న్నారు. ఈ కార్యక్రమానికి సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ....

జగదాంబ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న వాసవిదేవీ శరన్నవరాత్రులు బుధ వారంతో ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం ఉదయం దేవాలయంలో ఏర్పాటు చేసిన వాసవి కనకదుర్గాదేవి విగ్రహానికి ఉద్వాసన పలికి మధ్యాహ్నం సుమారు 200 మందికి నారాయణసేవ జరిపి సాయంత్రం దుర్గాదేవి విగ్రహం భారీ ఎత్తున ఊరేగింపుతో మేళ తాళాలతో దుర్గాదేవి అమ్మవారిని సముద్రంలో నిమజ్జనం చేసారు. కార్యక్రమంలో ఆలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టిదినకర్, గ్రంధిరామకృష్ణారావు, కోశాధికారి సుగ్గుశివకుమార్ ఉత్సవ కమిటి చైర్మన్లు పూసర్ల సురేష్‌కుమార్, సుగ్గు అరుణ్‌కుమార్, దోమా వెంకటసతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గీతా సారాంశాన్ని తెలుసుకోవాలి

జగదాంబ,అక్టోబర్ 25, ప్రభాతవార్త

కంచికామకోటి శంకరమఠం, శ్రీగీతా ప్రచారసమతి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమద్‌భగవద్గీతా సారంపై శంకరమఠం ప్రాంగణంలో ప్రవచనం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆచార్య వేదుల సుబ్రమణ్య శాస్త్రి, ఆచార్య మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి పాల్గొని భగవద్గీత సారం పై ప్రవచనం చేసి గీతాసారం విశిష్టతను తెలియచేసారు. ఇరు ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెన్సోడైన్ భారత దంత వైద్య సంఘంతో భాగస్వామ్యం

విశాఖపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

హేలియన్ నుంచి ఒక అగ్రగామి నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్ ఈనెల 3తేదీన ప్రపంచ దంత వైద్యులు దినాచరణ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా తమ రోగుల మంచి నోటి సంరక్షణను చూసుకోవడంలో దంత వైద్యుల పాత్రను గుర్తించి సంబరం జరుపుకోవడానికి గాను భారత దంతవ్యై సంఘము (ఐడిఏ) తో భాగస్వామ్యం కుదుర్చుకుంది సెన్సోడైన్ రోగి ఫలితాల దిశగా పనిచేయడానికి వీలు కలిగించేలా దంతవైద్యలు కొరకు తనదైన శైలి లోని ఒకవేదికను సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ చొరవలో భాగంగా అనేక నగరాలలో వ్యాప్తంగా పలు సమావేశాలకు ఆతిధ్యవ్వడం జరుగుతోంది ఈ మహాసభ లో పాల్గొన్నప్పుడువినూత్నమైన పరిష్కారాలను అన్వేషించడానికి ఇది సహాయపడింది. ఈకార్యక్రమంలో డాక్టర్ కె రాజా వి.మూర్తి, ఎండిఎస్ సన్మానించడం జరిగింది డాక్టర మూర్తి గీతం డెంటల్ కాలేజీలో పెరియాడోంటిక్స్ డిపార్ట్‌మెంట్ శాఖాధిపతులు గా ఉద్యోగ విరమణ చేశారు. ఈ భాగస్వామ్యం పై తన ఆలోచనల్ని వ్యక్తీకరిస్తూ హేలియాన్, భారత ఉపఖండం హెడ్ ఆఫ్ మార్కెటింగ్ అనురితా చోప్రా ఇలా అన్నారు. సమగ్ర ఆరోగ్యానికి నోటి ఆరోగ్యాన్ని కీలకమైన భాగంగా చేస్తూ మన మొత్తం శరీరానికి మన నోరు ముఖ ద్వారంగా ఉంది అన్నారు. అగ్రశ్రేణి సున్నితత్వ టూత్‌ఫెస్ట్ బ్రాండుగా సెన్సోడైన్ డా.ఆఫ్‌జాయ్ అని పిలవబడే నాలుగు సంక్షిప్త డిజిటల్ చిత్రాలను ఆవిష్కరించడం ద్వారా ప్రపంచ దంత వైద్యుల దినోత్సవం రోజున ప్రాముఖ్యతా సంబరాలను జరుపుకొంది.

పోలీసు అమరవీరుల వారోత్సవాలు

7వ పేజీ తరువాయి..

ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్య క్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం పోలీసు వ్యవస్థ చట్టాలపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. తద్వారా బాధ్యతమైన పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో సమసామాజానికి స్థాపిస్తారన్నారు. అంతేకా కుండా పోలీసులు పట్ల సమాజం పట్ల ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటారని ఎస్పీ మురళికృష్ణ అన్నారు.

పవిత్ర పుణ్యస్థలం.... సింహాచలం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పవిత్ర పుణ్యస్థలం... సింహాచలం... ఇది ఎంతో పవిత్ర స్థలం... భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం అనే గ్రామంలో విశాఖపట్నంనకు 11 కి.మీ దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపై ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రమున విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీ నృసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయము సముద్ర మట్టానికి 244మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయము. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియనాడు మే నెలలో వస్తుంది.

స్థల పురాణం

సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్ధం వరకు కనిపిస్తుంది. కానీ భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం యొక్క పర్వతము అని అర్థం. ఇక్కడ మ

27న అమినాబాద్ పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమినాబాద్ పంచాయితీలో 27న గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామ కృష్ణ తెలిపారు. అమినాబాద్, ఏ.బి. కాలనీ, వణకరాయి గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని రామకృష్ణ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

జగనన్న తోడు పొందేందుకు 319 మందికి అవకాశం : ఏ.పి.ఎం. ఆదినారాయణ

రాజవొమ్మంగి, అక్టోబరు 25, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య పరిధిలో జగనన్న తోడు పథకంలో చిరు వ్యాపారులకు రూ.10వేలు రుణాసౌకర్యం పొందేందుకు 319 మంది అవకాశం ఉన్నదని వెలుగు ఏ.పి.ఎం ఆదినారాయణ తెలిపారు. ఈనెల 31 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. శ్రీనిధి ఋణం లో భాగంగా 400 మందికి రూ.2 కోట్లు ఇవ్వనున్నట్లు ఆదినారాయణ వెల్లడించారు.

కొత్తపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

యలమంచిలి, అక్టోబర్ 25,ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్ అన్న సురక్ష ద్వారా నిరు పేదల ఇంటి వద్దకు వైద్యులు వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మందులు అందించడంతోపాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. పేదవాడికి అవసరమైన విద్య ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టిన అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అందరు సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదేపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, తహశీల్దార్ రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసిపి నాయకులు శేఖర్, బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నా మట్టి నా దేశం కార్యక్రమం

యలమంచిలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో బుధవారం నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్‌పర్సన్ రామాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్రం కోసం పోరాడిన సమరయోధుల గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, డిఈ వీరయ్య, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వివిధ శాఖల చెందిన అధికారులు సచివాలయ సిబ్బంది ప్రజలు, పాల్గొన్నారు.

ఆదివాసీ రైతుల వ్యవసాయ సహజ ఉత్పత్తుల కంపెనీ ప్రారంభం

చోడవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ముక్కా రమేష్ నేతృత్వంలో ఆదివాసీ రైతుల వ్యవసాయ సహజ ఉత్పత్తుల కంపెనీ చోడవరంలో కేంద్ర నిర్వహణ (ప్యాకింగ్, మార్కెటింగ్) కార్యాలయాన్ని లక్ష్మిపురం రోడ్‌లో ముఖ్య అతిధి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బిర్లంగి రామ్ నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. మరో విశిష్ట అతిధి రవీంద్రనాథ్ ఏడి వ్యవసాయ శాఖ అతిథులు రిటైర్డ్ ఆర్జేడి తిరుపతి రావు, దేముడు మాస్టర్, ఈనాడు రాంబాబు, దివ్యాంగుల జిల్లా సంఘం సమాఖ్య అధ్యక్షులు డి.రవికుమార్, టీవీ రమణ మాస్టర్, డిఫెన్స్ అకాడమీ గణేష్, కన్నయ్య శెట్టి, కాంట్రాక్టర్ సత్తిబాబు, లైన్‌మెన్ సత్యన్నారాయణ, బాబు ప్రింటింగ్ ప్రెస్సు, కంపెనీలో ఉన్న టీమ్ సభ్యులు, ఆదివాసీ వ్యవసాయ ఉత్పత్తులు నుండి తినుబండారం ఐటమ్స్ తయారీ చేసే ఆదివాసీ బృందం, ఆర్మ్ ప్రసాద్ పాల్గొన్నారు. రుచి కర వంటకాలు అద్భుతంగా అందరి మన్ననలు పొందారు. చోడవరం మాడుగుల ప్రాంతాల్లో మిల్లెట్ ఫుడ్ కోర్టు (చోడవరం, వడ్డాది రోడ్‌లో) 250 మంది వాకర్స్‌కు వందలాది కుటుంబాల రెసిడెన్షియల్ ప్రాంతంలో నేరుగా మిల్లెట్స్ ప్యాకింగ్ రూపంలో వంటకాల రూపంలో ఒక నిస్సైబ్ధ విప్లవం అని స్వయం భూ ఈశ్వరుని దేవాలయంలో పార్క్ పుష్కరిణీ అభివృద్ధి కమిటీ సమావేశంలో బిర్లంగి రామ్‌నరేష్ ఎఫ్ఆర్ఓ ముఖ్య అతిథిగా పాల్గొని ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమం ఇంకా చేపట్ట బోయే కార్యక్రమం భవిష్యత్ కార్యాచరణ, వనరుల సమీకరణ గూర్చి మాటలాడు కోవడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గునూరు సత్యన్నారాయణ, ప్రధాన ఆచార్యులు కొడమంచిలి,ప్రకాశ రావు, మల్లిక్, టీవీ రమణ మాస్టారు, గణేష్, బలరాం పాల్గొన్నారు. విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలతో విజయవంతంగా నడవాలని కోరుకున్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోట్ల ఆస్తితో సమానం : విప్ ధర్మశ్రీ

చోడవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్యం కోట్ల రూపాయల ఆస్తితో సమానమని, దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. అందుకే ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నామని ఆ దిశగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.దానిలో భాగమే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. బుధవారం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల చోడవరం మండలం వెంకన్నపాలెం, బుచ్చయ్యపేట మండలం కోమళ్ళపూడి, రావికమతం మండలం కొత్తకోట 2, రోలుగుంట మండలం కొండపాలెం సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్‌ను సందర్శించి మాట్లాడుతూ ఆరోగ్యం కోట్ల సంపదలకు కూడా సరి తూగదని అదే మహాభాగ్యమని అన్నారు. అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటినీ జల్లెడ పడుతూ ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా..మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసి పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అన్నారు. ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటున్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయిగా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ, సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులకు సత్కారం

మాడుగుల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

దసరా ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో మాడుగుల ఉత్సవ కమిటీ ప్రముఖులను మంగళవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఈనెల 15 నుంచి 24 తేదీ వరకు దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో కీలకపాత్ర వహించిన ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావును, ప్రోత్సాహకులు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావును, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్వీ కొండలరావును, ఏఎన్‌వి ప్రసాద్‌ను, రాము తదితర ప్రతినిధులను ఆలయ కమిటీ వారు సాలువులతో ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే ఉత్సవాలు సహకరించిన ప్రజలందరికీ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్ర రాష్ట్రంలో శ్రామిక మహిళలకు పని ప్రదేశాలలో కూర్చునే హక్కు కల్పించాలి

ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు

మాధవధార, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో శ్రామిక మహిళలకు పని ప్రదేశాలలో కూర్చునే హక్కు కల్పించాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు డిమాండ్ చేశారు. షాపింగ్ మాల్‌లలో పనిచేసే మహిళలకు కూర్చునే హక్కులకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం తేవాలని అన్నారు.ఇప్పటికే కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఆ చట్టం తెచ్చాయని అన్నారు. చిరునవ్వుతో నమస్కారం చేస్తూ ఆహ్వానం పలికే మహిళలు మనకి కనిపిస్తూ ఉంటారు. ఆ రంగు, ఆ రంగు దీపకాంతుల వెనుక, ఆ నవ్వుల వెనుక ఎంతటి విషాదం ఉందో తెలిస్తే మనసున్న వారు ఎవరికైనా హృదయాలు బరువెక్కక మానవని ఊరంతా పండుగే గాని ఆ మహిళలకు పండుగ ఉండదని ఆ మహిళలకు షాపింగ్ మాల్‌లో కూర్చోవడానికి స్టూల్‌లు గాని కుర్చీలుగాని కనబడవని ఇవేమీ మనకు పట్టవని మహిళలకు నిలబడి ఉండటం కారణంగా మూత్రశయం వ్యాధులు, కాళ్లపై వెరికోస్, వేయిస్స్ వ్యాధి, వెన్నుపూస సమస్య, నడుము నొప్పి వంటి అనేక సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఎనిమిది గంటలు పని విధానం అమలు కావడం లేదు. పది నుంచి పన్నెండు గంటలు కనీసంగా పని చేయాల్సి వస్తుంది. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న శ్రామిక మహిళలు పనిచేస్తున్న ఇంతటి పెద్ద వ్యవస్థలో చట్టాలు అమలవుతున్నాయా లేదా అని ప్రాథమిక పరిశీలన కూడా జరగడం లేదు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులు సమస్యలు కూడా ఎక్కువగా ఉంది. మన రాష్ట్రంలో పని ప్రదేశాల్లో కూర్చోవడానికి సౌకర్యం కల్పించాలని హక్కుగా చట్టం లేకపోవడం విచారకరం. మహిళలకు ఎంతో చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా చట్టం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ తరపున ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు.

ఘనంగా కేసి గుప్త వర్ధంతి వేడుకలు

చోడవరం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వర్ధంతి వేడుకలు బుధవారం చోడవరం వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. చోడవరం వాసవి క్లబ్, వనితా క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కేసి గుప్తా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కేసి గుప్తా పోరాటాలు సేవలు గురించి,ఆయన స్థాపించిన ఆర్యవైశ్య సంఘాల గురించి, కేసి గుప్తా స్వాతంత్ర పోరాటంలో పోషించిన పాత్రను ఆయన జీవిత విశేషాలను స్మరించుకున్నారు. కెసి గుప్తా వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్, వనితా క్లబ్ వారు ఎనిమిది మంది పేదలకు, పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ డైరెక్టర్ కలగర్లశేషగిరి రావు హాజరయ్యారు. క్లబ్బు ప్రతినిధులు పూసర్ల రమణమూర్తి, పూసర్ల సతీష్, వాసవి క్లబ్ ట్రెజరర్ బోగవిల్లి గణేష్, వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరి మణికుమార్, సెక్రెటరీ కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు, వాసవి క్లబ్ డైరెక్టర్లు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఉత్సవాలకు పివిజి విరాళం

మాడుగుల, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండలం, కేజే పురం గ్రామంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారిని మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి పివిజి కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవాలకు గాను రూ.10 వేలు కమిటీ ప్రతినిధులకు విరాళంగా అందజేశారు.

రైతుల పక్షాన నిలిచే ప్రభుత్వం మాది

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర -ముంచంగిపుట్టులో రైతు ఉత్పత్తిదారుల కేంద్రం ప్రారంభం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

తమ ప్రభుత్వం రైతుల పక్షాన ఈ నాలుగున్నరేళ్ళుగా నిలుస్తూనే ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగి పుట్టు మండల కేంద్రంలో రూ.15 లక్షల వ్యయంతో ఐటిడిఏ, వైఎస్ఆర్ కాంతి పథకం సంయుక్తంగా ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో నిర్మించనున్న రైతు ఉత్పత్తి దారుల సంస్థ కలెక్షన్ సెంటర్ గోదము)కు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ ఎఫ్‌పిఓ కలెక్షన్ సెంటర్‌లో రైతులు పండించే పంటలు ఆ గోదాంలో నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని ఉత్పత్తులు పాడైపోతాయనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మార్కెట్ ధరల్లో వ్యత్యాసం ఏర్పడినప్పుడు ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతుల ఉత్పత్తుల కు ధరలు పెరిగినప్పుడు అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందని ఆమె తెలిపారు. రైతుల కోసం ప్రభుత్వం నిరంతరం తపన పడుతూనే ఉంటుందన్నారు. అది రైతు భరోసా కేంద్రమై ఉండొచ్చు. ఆర్థిక సాయం అందించే వైఎస్సార్ రైతు భరోసా కావచ్చు ఈరోజు ప్రారంభించిన ఎఫ్‌ఈఒ సెంటర్ కావచ్చు ఏదైనా అన్నదాతల పక్షాన్ని నిలబడేందుకు నిరంతరం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తూనే ఉంటుం దన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులు పడుతున్న కష్టాన్ని ఆయన ప్రజా సంకల్ప యాత్రలో స్వయంగా చూసి వీరికి పంటసాయంగా వైఎస్ఆర్ రైతు భరోసా కింద ఏటా 13,500 ఇవ్వాలని ఆలోచన చేసినటువంటి ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో రైతులకు గిట్టుబాటు ధర లేక సరైన పంటలు లేక ఇబ్బందులు పడుతున్నటువంటి తరుణంలో రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్తును ప్రవేశపెట్టి వారి పక్షాన నిలిచారని జగన్మోహన్ రెడ్డి కూడా రైతుల పక్షాన నిలిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గిరిజన ప్రాంత రైతుల కోసం ప్రత్యేకంగా కసరత్తు జరుగుతుందని భవిష్యత్తులో మరింత మేలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, స్థానిక సర్పంచ్ సుభాష్, జర్రెల సర్పంచ్ భాగ్యవతి, కారిమిక పుట్టు సర్పంచ్ అర్జున్, పనస పుట్టు సర్పంచ్ తిరుపతిరావు, సృజన కోట సర్పంచ్ రమేష్, జిల్లా ప్రధాన కార్య దర్శి జగబందు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తిరుపతిరావు, సన్యాసిరావు, రాజారావు, కామేశ్వ రావు, గ్రామ పెద్దలు ప్రసాద్ పడాలు, మాజీ జెడ్పిటిసి మత్స్యలింగం, వెలుగు ఏపీఎం దేవమంగ, ఎఫ్‌పిఓసిసి దామోదర్, వెలుగు సీసీలు, వివో ఏలు, ఎంఎంఎస్ ఓబీలు, ఎఫ్‌పిఓబీలు, పాల్గొన్నారు.

మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో మౌళిక వస్తువుల కల్పనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం కించాయి పుట్టు పంచాయితీ మర్రిపుట్టు గ్రామంలో పర్యటించి స్థానికులతో సుభద్ర బుధవారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లపై ఆరా తీశారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ రోడ్డుకు సంబంధించిన సమస్యలను సుభద్రకి వివరిం చారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సుభద్ర హామీ ఇచ్చారు. తొలత చేతిబోరు ఇదివరకే మంజూరు చేసినట్లుగా తెలిపారు. వర్షాలు కారణంగా ఆ బోరు ఇంకా వేయలేకపోయామని వర్షాలు తగ్గిన వెంటనే ఆ బోరు వేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జడ్పిటిసిగా అభ్యర్థిగా పోటీ చేస్తున్న సమయంలో ఏయే గ్రామానికి ఏ హామీలు ఇచ్చామన్న విషయాన్ని వివరిస్తూ మర్రిపుట్టు గ్రామం లో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణానికి డ్రైనేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి మూర్తి, గృహసారథులు సన్యాసిరావు, తిరుపతి వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా చౌదరి జన్మదిన వేడుకలు

మాధవధార, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రముఖ రంగస్థలం నటులు హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు జన్మదిన వేడుకలు మాధవ ధారలో గల ఆయన ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ఆర్ గ్రాండ్ అధినేత, మాధవధార జీవీఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సనపల బంగారు రాజు కేక్ కట్ చేసి ఘనంగా చౌదరి అప్పారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సనపల మాధవరావు, వెంకటరావు, రమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి అరకు ఎంపీ గొట్టేటి మాధవి దంపతుల ఆర్థిక సహాయం

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో దామనపల్లిలో నూతనంగా నిర్మించనున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి అరకు పార్లమెంట్ సభ్యు రాలు గొట్టేటి మాధవి, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు శివప్రసాద్ దంపతులు ఆర్థిక సహాయం అందిం చారు. దామనపల్లి గ్రామాన్ని సందర్శించిన నేను సైతం ట్రస్ట్ చైర్మన్ అక్కడ నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణా నికి సహాయాన్ని అందించాలని గ్రామస్తులు కోరడంతో ఎంపి మాధవి భర్త నేను సైతం ట్రస్ట్ చైర్మన్ శివప్రసాద్ తమ సహాయంగా పది వేల నూటపదహారు రూపాయలను అందించారు. అలాగే ఈ గ్రామం లో యువతకు తన సూచనగా తెలుపుతూ గ్రామంలో చదువుకున్న వారంతా ఖాళీగా ఉండరాదని చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని పిలుపు నిచ్చారు. నేను సైతం ట్రస్ట్ చైర్మన్ శివప్రసాద్ వారికీ వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ గ్రామంలో ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపి మాధవి శివప్రసాద్ దంపతులకు స్థానిక సర్పంచ్ కుందెరి రామకృష్ణ,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత గొడ్డేటి కుమార్, నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పన్ను మదింపు సక్రమంగా చేపట్టి నోటీసులు జారీ చేయండి : జిల్లా కలెక్టర్

పాడేరు,అక్టోబర్25,ప్రభాతవార్త

జిల్లాలో ఇటీవల కాలంలో అనేక నిర్మాణాలు జరిగాయని, వాటిని పన్ను పరిధిలోకి తీసుకొని పన్ను మదింపు చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతి పరిధిలో సర్వే నిర్వహించి పన్ను మదింపు చేయని ఆస్తులు, తక్కువగా మదింపు చేసిన ఆస్తుల వివరాలు సేకరించి సరైన రీతిలో పన్ను మదింపు చేసి నోటీసులు జారీ చేయాలని, వాటిపై వచ్చిన ఫిర్యాదులను తగు రీతిలో పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా పూరి గుడిసెలలో ఉన్న వారికి పన్ను మినహాయింపు ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేసారు. అదేవిధంగా నిర్మాణాలు కట్టబడిన సంవత్సరం ఆధారంగా పన్ను మదింపు చేయాలన్నారు. పంచాయతి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది రెండు పూటలా ముఖ హాజరు తప్పనిసరిగా వేసి నివేదించాలని ఆదేశించారు. పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, ప్రతి పక్షానికి ఒక సారి ట్యాంకులు శుభ్రపరచాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జనన మరణ ఆలస్య నమోదులను గుర్తించి త్వరితగతిన ద్రువపత్రాలు జారీ చేయాలన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద అవసరమైన వారికి పని కల్పించాలని ఆదేశించారు. 150 పనిదినాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వారికి బ్యాంకు ఖాతాలు తెరవటంలో అడ్డంకులను పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు బ్యాంకర్లతో చర్చించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. జాబ్ కార్డుల జారీ సక్రమంగా చేపట్టాలని, జాబ్ కార్డులు ఉన్నా, వారికి తెలియటం లేదని, అటువంటి వారికి జాబా కార్డుల గూర్చి చెప్పాలని సూచించారు. తొలగించిన జాబ్ కార్డులపై ప్రత్యేక డ్రుష్టి సారించాలని ఆదేశించారు. ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేయించాలని, అందుకు ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి డిఎంహెచ్ఓ డా. జమాల్ బాషా, జిల్లా పంచాయతి అధికారి కొండల రావు, డివిజినల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, డిబిటి మేనేజర్ నరేశ్, ఐటిడిఎల నుండి ప్రాజెక్ట్ అధికారులు, వి.అభిషేక్, చైతన్య, మండలాల నుండి ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఒలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం

సచివాలయాలు హెల్త్ క్లినిక్ నిర్మాణాలు టివిటిజిల సర్వే వేగవంతం చేయండి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు హెల్త్ క్లినిక్ నిర్మాణాలు పివిటిజిల సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వర రావు అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ జేఈ జ్యోతిబాబు, హౌసింగ్ ఇంచార్జి ఏఈ వినయ్ ఆధ్వర్యంలో కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. అన్ని పంచాయితీ కేంద్రాలలో పీవీటిజిల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఆరోగ్యశ్రీ యాప్ తమ పరిధిలో ప్రతి లబ్ధిదారుడు డౌన్లోడ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఏ మేరకు జరిగాయో పరిశీలించి తమకు నివేదిక ఇవ్వాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని లేనిచో చర్యలు తీసుకుంటామని ఆయనన్నారు. పంచాయితీల కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యండపల్లివలసలో ఘనంగా దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమం

అరకులోయ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని ఎండపల్లి వలస గ్రామంలో బుధవారం దుర్గాదేవి నిమజ్జనం కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా జరిగింది. దేవి నవరాత్ర

పార్వతీపురం మన్యం విజయనగరం 25 Glorious years వార్త

నేటి నుంచి పైడితల్లి అమ్మవారి దర్శనానికి రూ.3300 టిక్కెట్ల విక్రయం

విజయనగరం అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనానికి 300 రూపాయల టిక్కెట్లను గురువారం నుంచి విక్రయిస్తున్నట్లు సహాయ కమిషనర్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టిక్కెట్లను న్యూపూర్ణ వద్ద ఉన్న కెనరాబ్యాంకు మెయిన్ బ్రాంచ్ ఆలయం వెనుక ఉన్న కెనరా బ్యాంకు బ్రాంచ్‌తో పాటు గుడి వద్ద కూడా విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రెండు వేల టిక్కెట్లను విక్రయించడానికి సిద్ధం చేశామని ఈ టిక్కెట్లతో అమ్మవారి తొలేళ్ళ,. సిరిమానోత్సవం జరిగే 30,31 తేదీల్లో దర్శనానికి అనుమతిస్తారని తెలిపారు.

నూతన తహశీల్దార్‌గా సులోచనరాణి బాధ్యతలు

రామభద్రపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండల రెవెన్యూ తహశీల్దార్‌గా ఆకుల సులోచన రాణి నూతనంగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న నవరత్నాలను మండల ప్రజలకు అందించడమే, భూ రీసర్వే ద్వారా పట్టాలిప్పించడం 17 సచివాయాలను పరిశీలించడం ఓటు హక్కు కల్పించడం వంటి పనులు చేయిస్తానన్నారు.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు జయప్రదం చేయాలి

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతరలో భాగంగా ఈ నెల 29,30,31 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాలను అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించి జయప్రదం అయ్యేలా చూడాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అందుకోసం ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అనుమతితో వేదికల వారీగా కార్యక్రమాలను నిర్వహించానలి మంత్రి సూచించారు. కలెక్టరేట్ ఆడటోరియంలో బుధవారం ఉత్సవాల టీజర్‌ను కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను, ప్లెక్స్ డిజైన్లను మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మేయర్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తదితరులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పండుగ మూడు రోజుల నగరం అతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ లక్ష్మణరావుకు సూచించారు. పండుగ కోసం బందువులు కూడా అధికంగా వస్తారని, నీటి ఎద్దడి తలెత్తకుండా సరఫరా ప్రతి రోజు ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషర్ శ్రీరాములునాయుడుకు సూచించారు. సిరిమాను తిరుగుతున్నప్పుడు శానిటేషన్ సిబ్బంది వెంటనే వెళ్ళి పరిశుభ్రం చేసేలా చూడాలని ఆదేశించారు. నగర వీధుల్లో కూడా పారిశుద్ధ్య కార్యకలాపాలు చేపట్టాలని, బ్లీచింగ్ చల్లి క్లీన్‌గా ఉండేలా చూడాలన్నారు. తాత్కాలి టాయిలెట్లను, లైటింగ్‌ను పారిశుద్ధ్యంను మున్సిపల్ కమిషనర్ చూడాలని అన్నారు. మూడు రోజులకు సిబ్బంది డెప్యూటేషన్‌పై నియమించాలన్నారు. సిరిమాను అనంతరం భక్తులు తరలి వెళ్ళడానికి అవసరమగు బస్సులను సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అత్యవసర మందులతో మెడికల్ క్యాంపు, అత్యవసర వాహనాలను ఏర్పాటు చేయాని డిఎఅండ్‌హెచ్ఒ డాక్టర్ బాస్కరరావుకు ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ గత ఏడాది కన్నా ఈ ఏడాది ఎక్కువగా భక్తులు వస్తారని ఊహిస్తున్నామని, మంగళవారం కేవలం బయట నుంచి వచ్చే భక్తులు దర్శనం కోసం విఐపిలంతా సోమవారం నాడే దర్శనాలు చేసుకోవానలి తెలిపారు. సిరిమానును సమయానికి ప్రారంభం అయ్యేలా అటవీశాఖ, దేవాలయ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆహ్వాన పత్రాలను విఐపిలకు, జిల్లా అంతటా ప్రజాప్రతినిధులకు, అన్ని వర్గాల వారికి ముందుగానే అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవాలను 29,30,31తేదీలలో మూడు రోజుల పాటు 13 వేదికలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవ ప్రారంభోత్సవ ర్యాలీ 29వ తేదీన పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి గురజాడ కళాభారతి వరకు సుమారు ఎనిమిది వేల మంది వివిధ వర్గాల ప్రజలు, పట్టణ ప్రముఖులతో ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయయాదవ్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఇన్‌చార్జి ఎస్పీ అసమాషరీఫ్, డిఆర్ఒ అనిత, ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.రమేష్, అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, జిల్లా పరిషత్ సిఈఒ రాజ్‌కుమార్, పిడిడిఆర్‌డిఎ కల్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములునాయుడు, పలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంచి వ్యక్తికి సముచిత సాథనం

పార్వతీపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ, ప్రేవేన్స్ ఆఫ్ అట్రాసిటీ యాక్ నెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన సవరపు రామారావు ఈయన గతంలో ప్రదాన ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైరయ్యారు. అనంతరం వైసిపి పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. అంతేకాకుండా సీతానగరం, బలిజిపేట మండలాల్లో అందరికీ అండగా తన ఆనుకునే వారికి ఏ కష్టం వచ్చినా ఏ సమయంలోనైనా అండగా నిల్చునే వ్యక్తిని ప్రజలలో మంచిపేరును సంపాదించారు. మాస్టారుగా పనిచేస్తున్న కాలంలో అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ అందరితో రామారావు మాస్టారు ఇన్ ద బెస్ట్ చాయిస్ అనిపించుకున్న సందర్భాలు కోకొల్లలు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, విధి నిర్వహణలో తను ఎప్పుడు న్యాయం వైపు ఉంటానన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలు పరిశీలన

గరుగుబిల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని లఖనాపురం గ్రామంలో ముదిలి రాంబాబు, ముదిలి శంకరరావు వరి పొలంలో తెగుళ్ళు, పురుగులను పరిశీలించడం జరిగింది. కొంతమంది రైతుల పొలాల్లో సుడిదోమ, కొన్ని పొలాల్లో వెన్ను కంకిగా రావడం గమనించడం జరిగింది. గింజ పాలు పోసుకుని దశలో ఉన్న పంటలకు సప్త దాన్యంకుర కాషాయం పిచికారి చేసుకోవాలని పొట్టదశలో ఉన్న పంటలకు జిల్లేడు ద్రావణం పిచికారి చేసుకోవాలని వరి దబ్బులు తడిచే విధంగా సర్వరోగ నివారణి అయిన పేడమూత్రం ఇంగువ ద్రావణం పిచికారి చేయాలని పురుగులు ఉధృత్తి ఎక్కువగా ఉంటే అగ్ని అస్త్రం పిచికారి చేసుకోవాలని ఎన్ఎఫ్ఎ జి.అన్నపూర్ణ రైతులకు వివరించడం జరిగింది. రైతులకు ఐసిఆర్స్‌లు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆమె తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటల కాల వ్యవధిలో నాలుగు నుంచి ఆరు సార్లు ఎకరాకు 200 లీటర్ల ద్రవ జీవామృతం చొప్పున ఉపయోగించాలని అప్పుడు దిగుబడులు బాగా వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రైతులు ముదులి సత్యనారాయణ, గౌరునాయుడు పాల్గొన్నారు.

ఆర్టీఓ మనోహర్‌కు డిప్యూటీ సీఎం అభినందనలు

సాలూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సాలూరు పట్టణానికి చెందిన గోపిశెట్టి మనోహర్ ఇటీవలే గ్రూప్ 1 ఫలితాలలో విజయం సాధించి తొలి పోస్టింగ్‌గా అనకాపల్లి జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే. బుధవారం సాలూరు వచ్చిన ఆయన డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర నివాసం వద్దకు వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మనోహర్‌కు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా దుశ్శాలువతో సత్కరించి స్వీట్ తినిపించి శభాష్ మనోహర్ అని అబినంధనలు తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధారించుకుని ప్రణాళిక బద్ధంగా శ్రమించాలని అందులో నూటికి నూరు శాతం శ్రమించి సాదన చేసిన మనోహర్ జిల్లా రవాణా అధికారి అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు రోల్‌మోడల్‌గా నిలిచిన మనోహర్ మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కొనియాడారు. ప్రభుత్వ రంగంలో ఉన్నత అధికారిగా ఉంటే మనవంతుగా సమాజసేవ చేయడానికి వీలుంటుందని అలాగే డబ్బులు కోసం భావన ఉండకుండా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని విదులు నిరన్వహించి మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకుంటామనని ఈ సందర్భంగా ఆర్టీవో మనోహర్ తెలిపారు.

కేసర రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిశిఖర గ్రామాలైన కేసర, కీసరగూడ బిటి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శంకుస్థాపన చేశారు. ఈ బీటీ రోడ్డుకు ఉపాధిహామీ నిధుల నుంచి ఒక కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి కె.దీనమయ్య, వైస్ ఎంపిపి ఎస్.శేఖర్, జడ్పీటీసీ ఎం.రాధిక, గ్రామ సర్పంచ్ ముసురు, ఏపీ బీసీ కార్పొరేషన్ రక సంఘం డైరెక్టర జి.గిరిబాబు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే వైసిపిని గెలిపించండి

దత్తిరాజేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి జరగాలంటే వైసిపి ప్రభుత్వానికి మరోసారి మీ ఆశీస్సులు అందించాలని ఎంపిపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కోరారు. కె.కృష్ణాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. నాలుగున్నర కాలంలో ఒక్కొక్క కుటుంబానికి ఎంత వచ్చిందో చదివి వినిపించారు. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను వెంటనే తీర్చే విధంగా పరిష్కారం చూపించారు. సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం గడపగడప కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రవేశ పెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని వారికి సంక్షేమ పథకాలు ఇంటికే అందించాలని సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి వారి కింద వాలంటీర్ నియమించి సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హత ఉంది పార్టీలకతీతంగా ఏ సంక్షేమ పథకం అందకపోయినా మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపూఇ సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు మిత్తిరెడ్డిర మేష్‌నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల ముత్యాలనాయుడు, బీసీ సెల్ అధ్యక్ష ఉడు మంత్రి అప్పలనాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, సర్పంచ్ కర్రి మంగ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా వ్యాధులన్నీ నయం

దత్తిరాజేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యులతో ప్రజలకు వ్యాధులన్నీ నయమవుతాయని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. పెదకాదలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలందరూ వాళ్లకున్నటువంటి సమస్యలను డాక్టర్లు చూపించుకుని మెరుగైన వైద్యం చేయించుకున్నారు. అత్యవసర పరిస్థితిలో ఉన్న రోగులను కార్పొరేట్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరిగిందన్నారు. వైద్యుల ఆరోగ్య తనిఖీలు చేసే వారికి ఉచితంగా మందులను అందజేశారు. దేశంలో ఏ రాష్ట్రలో లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప పరిణామం ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జీసెస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర, మండల పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, సచివాలయ కన్వీనర్ సామిరెడ్డి ఈశ్వరరావు, కుమార్‌నాయుడు, ఎంపిటిసి సత్యం సరపంచ్, మంగ ఎంపిడివో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవం

గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం గ్రామంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు ముగిసిన సందర్భంగా బుధవారం దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత ప్రతిమను గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగిస్తూ గుమ్మలక్ష్మీపురం నుంచి ఎల్వీన్‌పేట వరకు మెయిన్ రోడ్డు మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో దుర్గామాతకు జేజేలు పలుకుతూ నృత్యాలను ప్రదర్శిస్తూ భక్తులు అమ్మవారికి ఘనంగా సాగనంపారు. ఈ ఊరేగింపులో గ్రామ సర్పంచ్ బి.గౌరి శంకరరావు, గ్రామ ఉప సర్పంచ్ కిశోర్, వైస్ ఎంపిపి ఎస్.శేఖర్, స్థానిక వర్తక సంఘం అద వ్యక్షులు కె.విష్ణుప్రసాద, స్థానిక మోటారు యూనియన్ నాయకులు, వ్యాపారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

గరుగుబిల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలో నాగూరు సమీపంలో మంగళవారం టెక్నాలజీస్ సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గొట్టివలసకు చెందిన బోను రవికుమార్ (38) కొత్తూరుకు చెందిన కొప్పర గౌరీశంకరరావు, అడ్డాపుశీలకు చెందిన గడసి గౌరమ్మ (45) కలిసి వివాహ కార్యక్రమానికి వంట చేసేందుకు నాగూరు వెళుతున్నారు. నాగూరు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ వీరిని పక్క నుంచి ఢీ కొంది. దీంతో ముగ్గురు కిందపడిపోయారు. వీరిలో మద్యన ఉన్న రవికుమార్ తలమీదుగా లారీ వెనుక చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గౌరమ్మ, గౌరీశంకరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. గౌరమ్మ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం విశాఖ కెజిహెచ్‌కు తరలి ంచారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఆమె మృతి చెందింది. రవికుమార్ భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ మహేష్ తెలిపారు.

జగనన్న సురక్ష కార్యక్రమం విజయంతం చేయాలి

గరుగుబిల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య సేవలో కొత్త ఆద్యాయణం ప్రారంభమైందని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల ఎంపిపి ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో బుధవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలను పరిశీలించి వైద్య సమయం నిమిత్తం వచ్చే అధ్యక్షులు ఉరిటి రామారావు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తలపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖాధికారి బాస్కరరావు, స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యుఎస్ ఈఏఒ ప్రభాకరరావు పాల్గొన్నారు. ఎంపిడిఒ పైడితల్లి, పిఏపిఆర్‌డి గోపాలరావు, డిప్యూటీ తహశీల్దార్ పి.ఎస్.ఎల్.ఎం కుమార్, పంచాయతీ సెక్రటరీ పి.కోటేశ్వరరావు పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

మక్కువ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని దబ్బగడ్డ పంచాయతీ అనసభద్ర గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జియ్యమ్మవలస మండలం దంగభద్ర గ్రామానికి చెందిన ఈదల నారాయణరావు (41) మంగళవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్.ఐ జి.పైడిరాజు తెలిపారు. ఎస్.ఐ తెలిపిన వివరాలు ప్రకారం జియ్యమ్మవలస మండలం దంగభద్రగ్రామానికి చెందిన నారాయణరావు పెదపూటగడ్డ గ్రామం అత్తవారింట్లో ఎలక్ట్రిషన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పార్వతీపురం మండలలో టోంకి గ్రామంకు పని నిమిత్తం వెళుతుండగా ఎదురుగా వస్తున్న సాలూరు మండలం తోనాం గ్రామానికి చెందిన వెంకటరావు బైకుతో ఢీ కొట్టడంతో నారాయణరావు తలకు తీవ్ర గాయమైంది. దీంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి విజయనగరం నుంచి విశాఖ కేజీహెచ్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్.ఐ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ తెలిపారు.

పేద కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలన్నదే వైఎస్సార్ ప్రభుత్వ లక్ష్యం

గుర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త



ఈ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వై.ఎస్.నజగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ అప్పలనాయుడు అన్నారు. బుధవారం నాగళ్లవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్‌డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్‌షీట్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. డిఎల్‌డిఎ చైర్మన్ బి.బంగారునాయుడు, వైసిపి నాయకులు, ఎంపిడిఒ కల్యాణి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరువు పరిస్థితులపై ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లాలో వర్షభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుత ఖరీఫ్‌లో సాగుచేస్తున్న పంటల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ,అధికారులతో చర్చించామని ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు చర్యలు చేపడతామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. జిల్లాలో తుపాన్ కారణంగా వర్షాలు కురుస్తాయని ఆశించామని, మరికొన్ని రోజుల పాటు వర్షాలు లేనట్లయితే 30 శాతం మేరకు పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు వివరించారని చెప్పారు. ఈ విషయమై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు.

గత ఏడాది జరిగిన పొరపాట్లు పునరావృతం కానివ్వం ..

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా గత ఏడాది సిరిమాను ఊరేగింపులో జాప్యం జరిగిందని, ఈ ఏడాది అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు ఆదేశించామని మంత్రి చెప్పారు. ఈ ఏడాది పెద్ద సంఖ్యలో అమ్మవారి పండుగకు తరలివస్తారని ఆశిస్తున్నామని, అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ ఏడాది విజయనగరం ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన ఈ ఏడాది ఉత్సవాలకు ప్రత్యే ఆకర్షణంగా నిలుస్తోందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో 29, 30 తేదీల్లో కనకల ఎర్రయ్య స్మారక ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలు

వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ కనకల కృష్ణ వెల్లడి

విజయనగరం అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త

విజయనగరం పైడితల్లమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని తన తండ్రి స్వర్గీయ కనకల ఎర్రయ్య పేరిట ఈ నెల 29 నుంచి రెండు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయి ఫ్లడ్‌లైట్స్ ఆహ్వానపు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ కనకల కృష్ణ వెల్లడించారు. నగరంలోని రాజీవ్ స్టేడియంలోని వాలీబాల్ కోర్టులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివి భగవాన్ దాస్ తో కలిసి విలేకర్లకు కృష్ణ వివరాలను వెల్లడించారు. ఈ పోటీలు రాజీవ్ స్టేడియంలోని వాలీబాల్ కోర్టులో ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి , ఎంఎల్ఎ కోలగట్ల వీరభద్రస్వామి పోటీలను లాంఛనంగా ప్రారంబోత్సవం చేస్తారని ఆయన వెల్లడించారు. సుమారు 2 లక్షల రూపాయిలను ఖర్చు చేసి తన తండ్రి ఎర్రయ్య స్మారకంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నాననికృష్ణ వివరించారు. ఈ పోటీల్లో విజయనగరం జట్టుతో పాటు శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, భోగాపురం, కొత్తవలస జట్ల క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. పోటీల ప్రధమ ద్వితీయ, తృతీయ ,చతుర్థ విజేతలకు వరుసగా 20 వేలు, 15వేలు, 10 వేలు, 5 వేలు రూపాయిలును నగదు బహుమతులుగా అందజేయనున్నట్లు వివరించారు.అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతి జట్టుకు జట్టుకు ఆరువేల రూపాయిల విలువ గల యూనిఫారంను అందజేయనున్నట్లు కృష్ణ చెప్పారు.ఈ పోటీలను క్రీడాకారులు, క్రీడాభిమానులు విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివిభగవాన్‌దాస్‌తో పాటు రఘు ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసు, సీనియర్ క్రీడాకారుల, పోటీల నిర్వహణ కమిటి ప్రతినిధులు ఈశ్వర్, భాస్కర్, సురేష్, మహేష్, రామ్‌చరణ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు కోసం సూర్యనారాయణమూర్తి రాజు పూజలు

బేషరతుగా, ఆరోగ్యంగా బయటకు రావాలని ఆకాంక్ష

విజయనగరం అర

26–10Pg 9cheli :Layout 1 1/1/02 6:10 AM Page 1

సృజనాత్మకంగా...

చిన్నారుల్లో బాల్యం నుంచి సృజనాత్మకత పెంచడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. ఇదే వారిని వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచుకునేలా చేస్తుందని చెబుతున్నారు.

పిల్లల గది గోడలకు అంతరిక్షం, రకరకాల జంతువుల బొమ్మల పోస్టర్లు వంటివి ఉండేలా ఏర్పాటు చేయాలి. ఇవి వారిలో అన్వేషణ తరహా ఆలోచన మొదలయ్యేలా చేస్తాయి. తెలియని విషయాలను తెలుసుకోవాలనే ఆత్రుత పెరుగుతుంది. కొత్త విషయాలపట్ల ఆసక్తిని పెరిగేలా చేస్తాయి. క్రమేపీ సృజనాత్మకంగా ఆలోచించడం మొదలు పెడతారు. పిల్లల సందేహాలను తీర్చడానికి పెద్దవాళ్లూ కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలి. అప్పుడే చిన్నారుల మెదడుకు కావాల్సిన మేతను అందించగలుగుతారు.

విశ్లేషణ.... హోంవర్క్ చేసే బల్లపై భూగోళం బొమ్మను అమర్చాలి. గది గోడకు అట్లాస్ ఉండాలి. దీంతో భౌగోళికపరంగా వారిలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వస్తుంది. మనం నివసించే భూమి గురించి అది తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరగడం వింతగా అనిపిస్తుంది. అట్లాస్‌లో ప్రపంచదేశాలు, ఆయా భాషలు, ప్రాంతాల విశేషాలు వంటివన్నీ రోజుకొకటి చెప్పాలి. అవన్నీ వారికి భూగోళం గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచుతాయి. ప్రతి చిన్న విషయంపై విశ్లేషణ ఇవ్వగలిగితే చాలు. వారి మెదడు చురుకుగా, సృజనాత్మకంగా మారుతుంది.

కానుకలు... ప్రత్యేక సందర్భాల్లో చిన్నారులకిచ్చే కానుకలు వారిని ఆలోచింపచేసేలా ఉండాలి. తోటిపిల్లలకు ఇచ్చే కానుకలను పిల్లలతోనే తయారు చేయించాలి. అలా వారి మెదడులో కొత్త డిజైన్ల ఆలోచనలొస్తాయి. దుకాణంలో కొన్న బొమ్మలకన్నా తమ చేత్తో తయారు చేసే వాటిపై పిల్లలకు ఎక్కువ ఆసక్తి పెరుగుతుంది. కాగితం అట్ట, క్లే వంటి వాటితో రకరకాల బొమ్మల ఆలోచనలు అందిస్తే చాలు. ఉత్సాహంగా నేర్చుకుంటారు. అలాగే క్విజ్ పూర్తి చేయడం నేర్పాలి చెస్, క్యారమ్స్ వంటివి వారి మెదడును మరింత చురుకుగా పని చేసేలా సృజనాత్మకతను పెంచుతాయి. ❑

కెమెరాతో పల్లె నుంచి అంతర్జాతీయ స్థాయికి ..

నటి అవ్వాలని కోరిక ! దానికోసం ప్రభుత్వోద్యోగాన్నీ కాదనుకుని ముంబయి రైలెక్కేసింది. అక్కడకు వెళ్లాక కానీ ఒక్క అవకాశం కోసం ఎన్ని పాట్లు పడాలో అర్థం కాలేదామెకు. కలలన్నీ కళ్లముందే కుప్పకూలి పోతోంటే.. భరించలేక తీవ్ర కంగుబాటుకు లోనైంది. అలాంటి రిమాదాస్.. ఆస్కార్ సహా అంతర్జాతీయ వేదికలెన్నింటిపైనో ఎలా మెరిసింది?

ఆరేళ్ల వయసులో సరదాగా వేదికనెక్కింది రిమా. ఆమెతోపాటే నటనపై ప్రేమా పెరుగుతూ వచ్చింది. సోషియాలజీలో పిజి అయ్యాక ప్రభుత్వ సంస్థల్లో కొలువుకు ఎంపికైంది. కానీ ఆమె మనసు సినిమాలవైపే మళ్లింది. అసోంలోని చిన్న పల్లెటూరి అమ్మాయి. భవిష్యతును వెతుక్కుంటూ ముంబయి వెళతానంటే ఇంట్లో వాళ్లు భయపడ్డారు. ఆమేమో వినలేదు. స్కూలు కాలేజీల్లో సరదాగా నటించిన అనుభవమే! శిక్షణా తీసుకోలేదు. అయినా ఓ థియేటర్‌లో చేరి, కొన్ని నాటకాల్లోనూ నటించింది. ఎప్పుడో తప్ప రాని అవకాశాలు. ఇక తనను తాను నిరూపించుకునేదెలా? సినిమా అవకాశాలు పొందేదెలా? ఇలా ఆలోచిస్తున్న రిమాని ఒత్తిడి, కంగుబాటు కమ్మేశాయి. జీవితమే వ్యర్థమన్న ఆలోచనలొచ్చాయి. వాటి నుంచి బయటపడటానికి మళ్లీ సినిమాలపైనే ఆధారపడింది రిమా. ఈ సారి నటన కాదు. ఒక కథను ఎలా చెప్పొచ్చన్న ఆలోచన మెదిలింది. దానికి అక్షరరూపమిచ్చి చిన్న హ్యాండ్ కెమెరాతో 'పార్థా' తీసింది. బాగుందన్న ప్రశంసలొచ్చాయి. ఆ ప్రోత్సాహంతో ఫీచర్ ఫిల్మ్ 'అంతర్‌దృష్టి మ్యాన్ విత్ ద బైనాక్యులర్స్' తీసింది.

2013లో తన గ్రామంలోనే చిత్రించిన ఈ సినిమా ముంబయి సహా పలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమయింది. తన కజిన్ చిత్రించిన విలేజ్ రాక్‌స్టార్స్‌తో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలెన్నో అందుకుంది. అకాడమీ అవార్డులకు స్థానం సంపాదించిన తొలి భారతీయ చిత్రం కూడా, ఆస్కార్ నామినేషన్స్‌లోనూ స్థానం సంపాదించింది. తన బుల్‌బుల్ కెన్ సింగ్, ఫర్ ఈచ్ అదర్ వంటివి టొరంటో, ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమయ్యాయి. లాక్‌డౌన్‌లో మధ్యతరగతి కుటుంబ పరిస్థితులపై రిమా తీసిన 'తోరాస్ హజ్బెండ్ కూడా టొరంటో, బూసాన్ వంటి అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శితమైంది. తాజాగా ఇదే చిత్రానికి ఆసియా పసిఫిక్ స్క్రీన్ అవార్డుల్లో బెస్ట్ డైరెక్టర్ కేటగిరీలో ఎంపికైంది. చూస్తున్నంతసేపూ సినిమా అన్న సంగతే మర్చిపోతాం. ప్రకృతిలో మమేకమైపోతాం. జీవితాలను తొంటిచూసిన అనుభూతిని పొందుతాం' అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ వేదికపై రిమా అందుకున్న ప్రశంస ఇది. తన చిత్రాలకు కథ దగ్గర్నుంచి ఎడిటింగ్ వరకూ అన్నీ తనే చూసుకుంటుంది. ఎక్కడా నేర్చుకున్నదీ లేదు. తన గ్రామమే ప్రధాన లొకేషన్ తనకు తెలిసిన వారే నటులు. తోరాస్‌లో నటించిందీ తన అన్నావదినలే !శిక్షణ తీసుకోలేదు కనుకే కథను నాకు నచ్చిన కోణంలో చెప్పగలుగుతున్నా. బయటకు చెప్పలేని నా భావాలెన్నింటినో ఇక్కడ చూపిస్తా. అదే నన్ను ప్రత్యేకంగా నిలబెడుతోందనే రిమా 2018లో 50 మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ యంగ్ ఇండియన్స్ జాబితాలో స్థానాన్నీ సంపాదించింది.

కళ్లకీ యోగా !

ఇప్పుడు ప్రతిదీ ఒక్క క్లిన్ దూరంలోనే. దీంతో బయటికి వెళ్లడం కంటే ఫక్షన్‌పై ఆధారపడేవాళ్ల ఎక్కువ మరి కళు అతసి పోకుండా ఉంటాయా? ఫలితమే పొడిబారడం, నొప్పి , ఇతరత్రా సమస్యలు దీనికితోడు మనం ఆలస్యంగా పడుకొని నిద్రలేస్తుంటాం. ఇదీ కళ్లపై ప్రభావం చూపుతుంది. ఉపశమనం కలగాలంటే 'ఏ యోగా ' ప్రయత్నించమటున్నాడు నిపుణులు.

- రెండు అరచేతుల్నీ వేడెక్కే వరకూ రుద్ది మూసిన రెప్పల మీద ఉంచండి. రాత్రి నిద్రపోయే ముందు, ఉదయం లేచిన తర్వాత ఇలా మూడుసార్లు తప్పక చేయండి.
- కళ్ల అలసిపోయినా ఇలా చేయొచ్చు.
- ఎక్కువసేపు ఫోన్ చూసినా, కంప్యూటర్ మాద పనిచేసినా రెప్ప వాల్చడం మర్చిపోతుంటాం. ఫలితమే పొడిబారడం, నొప్పి వగైరా. అందుకే గుర్తొచ్చినప్పుడు కనురెప్పల్ని 10 నుంచి 15 సార్లు వెంటవెంటనేకొట్టండి కాస్త విరామం తీసుకొని మళ్లీ చేయండి. ఇలా నాలుగుసార్లు చేయాలి.
- కళ్లను సవ్య అపసవ్య దిశల్లో వీలైనన్నిసార్లు తిప్పాలి. కొద్దిసేపు విరామం తీసుకొని ఈసారి పైకి, కిందకి కొన్నిసార్లు చేయాలి. కాస్త విరామమిచ్చి మళ్లీ మదట్నుంచీ చేయాలి. ఇలా నాలుగు తడవలు చేయాలి.
- ఒక వేలిని కళ్లకు కొద్ది దూరంలో ఉంచి, కొద్దిసేపు దాన్నే ఊడండి. తర్వాత వేలిని కుడి, ఎడమ దిశల్లో తిప్పాలి. అప్పుడూ చూపు మాత్రం వేలిమీదే ఉండాలి. కొద్దిసేపు పక్కకు చూసి మళ్లీ కొనసాగించాలి. వీటిని రోజుకు రెండు సార్లు చేస్తే కళ్ల సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. ❑

ఆరోగ్యానికి వాటర్ థెరపీ

అందం..

నిండైన ఆరోగ్యం మన సొంతంకావాలంటే పోషకాహారంతోపాటు రోజుకి ఆరేడుగ్లాసుల నీటిని తాగాలని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఆ నీటికి పలు రకాల పోషకాలను కలిపి తాగితే అందానికి సంబంధించి మరిన్ని ప్రయోజనాలు మన సొంతమవుతాయట

జీలకర్ర.. ఆరు గ్లాసు నీటికి రెండు చెంచాల జీలకర్ర వేసి పదినిమిషాలు మరిగించి చల్లార్చి తాగితే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి, అధికబరువుకు దూరంగా ఉంచరుతుంది. చర్మాని ఆరోగ్యంగా మెరిసేలా మారుస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో కావాల్సిన ఐరన్‌ను అందిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను దూరం చేస్తుంది.

పుదీనా... లీటరు నీటిలో 15-20 పుదీనా ఆకులను వేసి రాత్రంతా నానినిచ్చి మరుసటి రోజు తాగితే చాలు ముఖంపై పిగ్మంటేషన్, నల్లని మచ్చలు కంటి చుట్టూ ఏర్పడే నల్లని వలయాలను దూరం చేస్తుంది. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధిక బరువు సమస్యను దరిచేరనివ్వదు. చర్మం పనొడారంకుండా పరిరక్షిస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. ఆందోళన, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచొచ్చు. జీర్ణశక్తిని పెంచుతుంది.

అల్లం.. అయిదారు గ్లాసుల నీటిలో 10 గ్రాముల అల్లాన్ని మెత్తగా చేసి వేసి పావుగంట మరిగించి చల్లార్చి రోజంతా తాగాలి. దీనివల్ల జలుబు, దగ్గు, తలనొప్పి, నెలసరినొప్పి వంటివి దరిచేరవు. అధికబరువు సమస్యను రానివ్వదు. రక్తపోటును సమన్వయం చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా చూస్తుంది.

తేనె.... గోరువెచ్చని గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆర్గానిక్ తేనె కలిపి తాగితే గొంతుకు సంబంధించిన అనారోగ్యాలు దరిచేరవు. పొత్తికడుపుతో కొవ్వును తగ్గిస్తుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనెలోని ప్రీరాడికల్స్ వృద్ధాప్యఛాయలను త్వరగా దరిచేరనివ్వవు.

సొంపు.. రెండు చెంచాల సోంపును కప్పు వేడినీటిలో పది నిమిషాలు నానినిచ్చి చల్లార్చి తాగాలి. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం అందుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరిచి, రక్తాన్ని శుభ్రపరుస్తుంది. నేత్ర సమస్యలను దరిచేరనివ్వదు. ❑

మోనోక్రోమ్ మేకప్..

వేడుకలొచ్చాయంటే హంగామా అంతా మనదే! మరి ప్రత్యేకంగా కనిపించాలనుకోవం సహజమే కదా. చాలామందికి కొట్టొచ్చినట్టుగా కనిపించే మేకప్ నచ్చదు. అలాంటి వాళ్ల కోసమే వచ్చిందీ మోనోక్రోమ్ మేకప్. తారలూ అనుసరిస్తున్న దీని గురించి మీరూ తెలుసుకోండి. .

సాధారణంగా దుస్తులు, మేకప్‌ఆధారంగా ఐ,లిప్ మేకప్ ఆధారపడి ఉంటుంది కదా! మోనోక్రోమ్ విధానంలో ముఖం, కళ్లు, పెదాలకు ఒకే రంగు ఉపయోగిస్తారు. ఒకరకంగా చేసినా సహజ లుక్ ఇవ్వడం దీని ప్రత్యేకత దీనిలోనూ రకాలున్నాయి.

పింక్.. ఫౌండేషన్, కన్సీలర్ రాశాక లేత గులాబీ రంగు లిప్‌స్టిక్ వేసేయండి. బుగ్గలకు లేత గులాబీ బ్లష్ అద్ది, అదే రంగులో ఐ మేకప్‌నీ వేస్తే సరి. క్యూట్ లుక్ వచ్చేస్తుంది.

న్యూడ్: మేడుక, సీజన్‌లతో సంబంధం లేకుండా అన్ని సందర్భాలకూ, వేళలకీ సరిపోతుంది. ఏ దుస్తులకైనా నప్పుతాయి. బేసిక్ ఐషాడోకి బ్రౌన్ షిమ్మర్ కలపండి. దీన్ని కనురెప్పలపై అద్ది, ఐలైనర్, మస్కారా వేస్తే సరి. ముఖానికి క్రీమీ పౌండేషన్‌ను మాయిశ్చరైజర్‌తో కలిపి రాయొచ్చు బిబి క్రీమ్ రాసినా సరిపోతుంది. న్యూడ్ కలర్ లిప్‌స్టిక్. దాన్నే బుగ్గలపై బ్లష్‌లా రాస్తే చాలు పూర్తవుతుంది.

కోరల్... కాస్త ప్రత్యేకంగా కనిపించాలనుకున్నప్పుడు దీన్ని ఎంచుకోవచ్చు. పౌండేషన్, కన్సీలర్ రాశాక కోరల్ రంగు ఐషాడోని కళ్లకు రాయాలి. లేదనిపిస్తే ఆ రంగు బ్లష్‌నైనా పూయొచ్చు. పైన కాస్త లిప్‌గ్లాస్‌ను అద్దితే కళ్లకు ప్రత్యేక మెరుపు వస్తుంది. పెదాలకు నారింజ రంగు క్రీమీ మ్యాటే లిప్‌స్టిక్ రాస్తే లుక్ పూర్తయినట్లే. ❑

చెలిచిట్కా

నేలపై కోడిగుడ్డు పడి పగిలిపోయిందా! వెంటనే అక్కడ గుప్పెడు ఉప్పు చల్లండి. ఐదునిమిషాలయ్యాక పొడి వస్త్రంతో తుడిచేయండి. నేల పరిశుభ్రంగా ఉంటుంది. దుర్వాసన సమస్యా ఉండదు.

చీజ్ పరోటా

కావలసినవి :
గోధుమపిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం)

తయారీ విధానం : ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్‌గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

నాస్తికునికి వైద్యం ..

ఈ విషయాన్ని వింటే **మనకు** చాలా ఆశ్చర్యం కల్గుతుంది. ఆపదలో నున్న ఎవరినైనా ఆదుకోవటమే మానవత్వం కదా అలాంటిది మహర్షుల నుంచి వచ్చిన ఆయుర్వేదం నాస్తికులకు వైద్యం చేయరాదంటుందా? వారేమి మహర్షులబ్బా అని అంటాం. చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు వివరిస్తారు. ఇలా 'ఆయుర్వేదంలో ఒక మాటస్పష్టంగా ఉంది. అది నాస్తికునకు వైద్యం చేయవద్దనే ఘాటైన మాట వింటే ఇది చాలా క్రూరంగా అనిపిస్తుంది. దయ అణుమాత్రం వారిలో లేదా అని ప్రశ్నిస్తారు కానీ నిజమాలోచిస్తే ఇది దయతో కూడిన మాటయే. నాస్తికుడు రోగం వల్ల బాధవడుతున్నాడు. బాధ నుండి విముక్తికై ఆరాటపడుతున్నాడు. అసలు భగవంతుడనే వాడు ఉంటే, వేద శాస్త్రాలు నిజమైతే అతడు నన్ను రక్షించాలి. అపుడు శాస్త్ర ప్రకారం నడుస్తానని అనుకొంటాడు కదా. అట్టి వానికి వైద్యుడు మందీయకపోతే నాస్తికుడు భగవంతుని వైపు మళ్లుతాడు. విశ్వాసం బాగా కుదిరినప్పుడు అట్టి నాస్తికుణ్ణి భగవానుడే రక్షించవచ్చు. అప్పర్ వంటివారి జీవిత చరిత్ర చదివితే ఈ విషయం తెలుస్తుంది. వారు ముందు నాస్తికులుగా ఉండడం, ఈశ్వర సంకల్పానుగుణంగా వారికి రోగాలు రావడం, తర్వాత ఆస్తికులుగా మారడం, ఈశ్వర శక్తివల్ల రోగ విముక్తులు కావడం జరిగింది. ఇట్టివి పూర్వకాలంలోనేకాదు, ఈ నాటికి కొందరు నాస్తికులు వెంకటాచలపతినో, గురువయ్యారప్పనో లేదా ఒక మహాత్ముని అనుగ్రహం వల్లనో బాధలనుండి విముకులై పరమ ఆస్తికులైన సంఘటనలెన్నో ఉన్నాయి. ఒక నాసికునికి వైద్యం చేయవద్దని ఆయుర్వేదం చెప్పింది వారి జీవితాన్ని పొడిగించిన కొద్దో ఇంకా నాస్తిక భావాలను వ్యాప్తి చేస్తాడనేకదా. దీర్ఘ జీవనం వల్ల వాడికి లాభం లేదు. ఇతరులకూ లాభం లేదు.

ఆధ్యాత్మికం

- రాచమడుగు శ్రీనివాసులు.

వజ్రాల నగలు.. జర భద్రం

సాధారణంగా ఆభరణాలంటే ఎంతో మనసుపడి కొనుక్కుంటాం. మరి వజ్రాభరణాలైతే మరీ అపురూపం కదా! అందుకే వీటి పరిరక్షణ, శుభ్రతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.

అతి ఘాటైన రసాయనాలతో చేసిన పరిమళద్రవ్యాలు, సన్‌స్క్రీన్ లోషన్, హెయిర్‌స్ప్రే వంటివి వినియోగించినప్పుడు వీటి ప్రభావం వజ్రాల నగలపై పడి అవి కాంతిని కోల్పోయే ప్రమాదం ఉంది. బయటికి వెళ్లేటప్పుడు డ్రెస్సింగ్, మేకప్, పెర్‌ఫ్యూమ్, హెయిర్‌స్ప్రే వంటివి పూర్తయిన తర్వాత మాత్రమే వజ్రాల నగలను ధరించాలి. దాంతో రసాయనాల ప్రభావం వీటిపై తక్కువగా ఉంటుంది. ఈ నగలను ధరించాలను కున్నప్పుడు గాఢత తక్కువగా ఉండే క్రీంలు, పరిమళద్రవ్యాలు వినియోగిస్తే మరీ మంచిది. నగల మెరుపు తగ్గదు. వజ్రాల నగలను వేసుకొనేటప్పుడు వేరే బంగారం, రాళ్లు పొదిగిన ఆభరణాలను కలపకుండా ఉండాలి. లేదంటే వాటి రాపిడి వజ్రాలపై పడుతుంది. వీలైనంతగా ఈ హారాన్ని సింగిల్‌గా ధరిస్తేనే ఆ వజ్రాల మెరుపు మరింత కాంతులీనుతుంది.

శుభ్రం చేస్తే..... వజ్రపుటుంగరాన్ని వేలి నుంచి మృదువుగా తీయాలి. అప్పుడే వజ్రం ఉన్న వైపు ఒత్తిడి తగ్గుతుంది. బయటకు వెళ్లి వచ్చిన వెంటనే హారాన్ని తీసి విడిగా ఓ పొడివస్త్రపై ఉంచి గాలికి

గోరువెచ్చని సబ్బు నీటిలో ముంచిన టూత్‌బ్రష్‌తో మృదువుగా రుద్దాలి. ఆ తర్వాత సాధారణ నీటిలో ముంచి మృదుమైన వస్త్రంతో ఒత్తితే చాలు. మురికి దూరమై మెరుపులీనుతాయి. అంతేకాదు. ఆరు నెలలకొకసారి నగను కొనుగోలు చేసిన దుకాణదారుడి వద్ద క్లీనింగ్‌కు ఇవ్వడం మంచిది. నగలో పొదిగిన వజ్రాలు బిగుతుగా ఉన్నాయా లేదా అన్నదీ పరిశీలించుకోవాలి.

భద్రపరిచి.... వజ్రాల నగలను వేరే రాళ్లు పొదిగిన లేదా మెటల్‌తో తయారైన నగలతో కలిపి భద్రపరచకూడదు. ఎటువంటి నగలతోనూ కలపకుండా, ప్రత్యేక బాక్సులో ఉంచాలి. అలాగే మృదువైన వస్త్రంతో తయారుచేసిన పౌచ్‌లోనూ ఈ ఆభరణాలనుభద్రపరచొచ్చు. వీటిని ఉంచిన బాక్సు లేదా ఫౌచ్‌ను పొడిగా, చల్లగా ఉండే ప్రాంతంలో ఉంచడం మంచిది. ❑

సర్కారీ వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం

ఆసుపత్రి భవన నిర్మాణ పనులు నిర్ధిష్ట సమయంలో పూర్తి చేయాలి

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలం జొన్నవలసలో గల సిహెచ్సి ఆరోగ్య కేంద్రాన్ని ఆముదాలవలస ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇందు కోసం వంశధార ప్రాజెక్టు పూర్వపు కార్యాలయ ఆవరణలోకి సిహెచ్సిని తరలించేందుకు భవనాల సుందరీకరణ, ఆధునీకరణ పనులకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. జరుగుతున్న పనులపై స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం స్పీకర్ క్యాంపు కార్యాలయంలో వైద్య అధికారులు, గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాడివలస, దూసి, బూర్జ, తొగరాం, పొందూరు ఆసుపత్రి భవనాల నిర్మాణాలు పనులు స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న తీరును స్పీకర్ తమ్మినేని అసహనం వ్యక్తం చేశారు. ఈ విధంగా పనులు చేస్తే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నవంబర్ నెల ఆఖరి కల్లా భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పజెప్పాలని గుత్తేదారులకు ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పూర్తయిన భవనాలను ప్రారంభోత్సవాలకు అందించాలని తద్వారా ప్రజలకు సేవలు అక్కడి నుంచి అందించాలని ఆయన కోరారు. సామాన్య ప్రజానీకానికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధృడ సంకల్పమని పేర్కొన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే తన సంకల్పం అన్నారు. ఇప్పటికి దాదాపుగా ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసేందుకు వీలుగా భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. పనులు వేగవంతం చేసి రోగులకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా చొరవ చూపాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఆమదాలవలస నిర్మాణమే తన అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారిణి బొడ్డేపల్లి మీనాక్షి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి బస్సుయాత్రను జయప్రదం చేయండి : సిర్ల ప్రసాద్

కొత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం కొత్తూరులో సిపిఎం ప్రజారక్షణ భేరి పోస్టర్లను, ప్రజా ప్రణాళికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 2న మందసలో సిపిఎం అఖిల భారత నాయకులు విజూ కృష్ణన్ ప్రారంభించే ఈ యాత్రను జయప్రదం చేయాలని ఆయన ప్రజలను కోరారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతల్లేని అభివృద్ధి కోసం సిపిఎం అధ్వర్యంలో మూడు బస్సు యాత్రలు ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తూ నవంబర్ 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి అత్యధిక ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో దేశం అస్తవ్యస్తంగా తయారైంద న్నారు. మత విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదనంతా ఆధానీ, అంబానీలకు దోచి పెడుతుందని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు అంటకాగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రధానమైన కృష్ణపట్నం, గంగవరం పోర్టులతో పాటు రాష్ట్ర సంపద అంతా ఒక్కొక్కటిగా అదానీకి కట్టబెడుతున్నా వైసీపీ, టీడీపీ పల్లెత్తి మాట్లాడడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటు, రైల్వేజోన వంటి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన బిజెపి, అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ వంటి విశాఖ పరిశ్రమను తెగ నమ్ముడానికి తయారైందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

బాలభాస్కర శర్మ దంపతులకు ఘన సన్మానం

శ్రీకాకుళం/రేగిడి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేటలో గల శ్రీరాజరాజేశ్వరి పీఠం, జ్యోతిషాలయం వ్యవస్థాపకులు ఆరవెల్లి బాలభాస్కర శర్మ లలిత దంపతులకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం పురేనా భిలాయి డాక్ బంగ్లాలో దేవీ నవరాత్రులు సందర్భంగా సార్వజనిక్ నవయుగ దుర్గా ఉత్సవ సేవా సమితి సభ్యులు చేతుల మీదుగా సువర్ణ ఘంటా కంకణంతో దుశ్శాలువతో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల భాస్కరశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు పురానే డాక్ బంగ్లాలో నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది 25 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా 15 మంది రుత్వికులతో చండి యాగం కార్యక్రమం తలపెట్టి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ చండియాగం కార్యక్రమంలో భాగంగా శ్రీగణపతి ఆవరణ అర్చన, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహా రుద్రాభిషేకం, మహిళలచే ఉదయం, సాయంత్రం నిత్య కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా సొంత రాష్ట్రం నుంచి వెళ్లి ఇతర రాష్ట్రంలో దేవీ నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఈ ఏడాదికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మరింత ఆనందాన్నిచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక ప్రసంగాలతో భక్తుల మనసులు మార్చి భక్తి మార్గంలో నడిపించే దిశగా గత 25 సంవత్సరాలుగా పేరు ప్రఖ్యాతలు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బాల భాస్కర శర్మ సంపాదించుకున్నారని శ్రీవిద్య ఉపాసకులు బంకుపల్లి జగదీష్ శర్మ అన్నారు. సార్వజనిక్ నవయుగ దుర్గ ఉత్సవ సేవ సమితి కమిటీ సభ్యులు అలాగే భక్తులు మాట్లాడుతూ ఆధ్యాత్మికం, భక్తిభావన, తెలియని స్థితి నుంచి ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికం అంటే ఏమిటో తెలియపర్చి ఈ 25 సంవత్సరాల్లో కొన్ని వేల మందికి ఆధ్యాత్మిక దిశగా అడుగులు వేయించారని భక్తి మార్గంలో నడిపించారని ఆయనకు ఎప్పుడు రుణపడి ఉంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో బంకుపల్లి జగదీష్‌శర్మ, రుత్వికులు, వందల సంఖ్యలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వర్షం కోసం గంగమ్మతల్లికి పూజలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వర్షం పడాలని గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ డి.మర్రువాడ సముద్రతీరంలో వర్షం కోసం గీత యజ్ఞం చేశారు. ఎంపీటీసీ సూరాడ రాజారావు మాజీ సర్పంచ్ సూరాడ కొర్లయ్య వేలుమమ్ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరాధా సమేత వేణుగోపాలస్వామి అర్చకులు చక్కర గణపతిరావు స్వామి అడ్ల తేజారావుస్వామి, చొక్కారి ఆనందరావు పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వరుడు పూజ, గాయత్రి పూజ, గంగపూజ, శ్రీకృష్ణ పరమాత్మ పూజ, గీతపూజ జరిపి సముద్రానికి హారతులు ఇచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గీతలో 701 శ్లోకం ప్రతిరోజు సమర్పించడం గంగమ్మకి హారతి ఇవ్వడం జరుగుతుంది. మానవులు సాత్వికం అనుసరించి గట్టి మనోసంకల్పం కలిగి పరమాత్మను ప్రార్థిస్తే వర్షాలు తానంతటనే కరుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం మూడు రోజులు జరుగుతుంది. మాజీ సర్పంచ్ మైలిపిల్లి శ్రీరాములు, గంట లోకేశ్వరరావు అడ్డ సింహాచలం సోడిపల్లి ముసలయ్య, జగన నాయకులు సూరాడ ముసలయ్య పాల్గొన్నారు. వ్యాపారవేత్తలు లక్ష్మీ నరసింహ రాజు శ్రీనురాజు, సీతారామరాజు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దల్లి సీతయ్య, సూరాడ ధనుంజయ్, సూరాడ శ్రీదేవి, గంట గోవింద, మేఘవరం ఈ కార్యక్రమానికి సహాయం అందించారు. సూరాడ అప్పలస్వామి రాయితీ వైకుంఠ, తై.వెంకటేశ్వరరావు, రామిరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా భవానీ, సంతోషిమాత మాలలు విసర్జన

వీరఘట్టం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి ఆధ్వర్యంలో భవాని, సంతోషిమాత భక్తులు ధరించిన మాలలను బుధవారం దీక్ష విరమింపజేయడంతో వారి మాలలు విసర్జనను యాజీ బృందం చేపట్టారు. నవరాత్రులు సందర్భంగా ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచిన ప్రత్యేక భక్తులకు మాల విసర్జన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని తిలకించారు. యాజీ ఆధ్వర్యంలో నియమ నిబంధనలు పాటిస్తూ కఠోర దీక్షతో దైవ సన్నిధిలో గడిపి నేటితో దీక్షను పూర్తి చేయడంతో వారి కుటుంబ సభ్యుల్లో సంతోషాలకు అవధుల్లేకుండా పోయింది. మండలంలో కొట్టుగుమడ, గడగమ్మ కిమ్మి, గోపాలపురం, వీరఘట్టం, చలివేంద్రి తదితర గ్రామాల్లో మాలలు ధరించిన భక్తులందరికీ మాల విసర్జన కార్యక్రమాన్ని చేపట్టారు.

సాధికార యాత్ర ఏర్పాట్లు పరిశీలనలో కాయల వెంకటరెడ్డి

శ్రీకాకుళం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సామాజిక సాధికార యాత్ర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నిర్మించిన పైలాన్ వద్ద గురువారం జరగబోయే సామాజిక సాధికార యాత్ర ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్

చైర్మన్ నారాయణమూర్తి, వివిధ కార్పోరేషన్‌ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నీటి సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కొత్తవలస పంపుహౌస్‌లో ఉన్న నీటి సరఫరా చేయు మోటార్లు బుధవారం కాలిపోయినందున 26వ తేదీ గురువారం నీటి సరఫరా చేయుటకు అంతరాయం ఏర్పడిందని ఆమదాలవలస పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు. దీనివలన కుదిరాం, లక్ష్మడుపేట, వెంకయ్యపేట, రావికంటిపేట గ్రామాల ప్రజలకు గురువారం నీటి సరఫరా చేయబడదని తెలిపారు. అవసరమైన ఏరియాలలో వాటర్ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేయబడుతుందని అన్నారు.

ప్రతిభా పురస్కారాలతో విద్యార్థుల్లో ఉత్తేజం

సోంపేట/కవిటి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక ఆధ్వర్యంలో బుధవారం విజయదశమి ప్రతిభా పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. దీంతో ఆయా విద్యార్థుల్లో ఉత్తేజం ఉప్పొంగింది. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస, పలాస మండలాల పరిధిలో శ్రీశయన సామాజికవర్గ విద్యార్థులకు గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు చైతన్య దీపిక ఒక్కొక్కరికి 3000 రూపాయల నగదు ప్రోత్సాహకంతో పాటు మెమోంటోలను అందజేసి అభినందించారు. అలాగే ఇదే మండలాల పరిధిలో ఎంబిబిఎస్ ఫ్రీ సీట్లు సాధించిన శ్రీశయన విద్యార్థులకు దుశ్శాలువలు కప్పి మెమోంటోలు అందించి సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు దేవాడ మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ తుంగన వెంకటేశం మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మంచి పట్టుదల, కృషితో ప్రణాళికబద్ధంగా చదివితే భవిష్యత్తులో విజయాలు వరిస్తాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గేదెల వాసుదేవు, దుద్ది కృష్ణమూర్తి విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సంస్థ కార్యదర్శి దుద్ది వీర్రాజు, బీన ఆనంద్, పొడుగు కామేష్, బల్ల జానకిరావు, బల్ల బాబూరావు మాస్టారు, బంజు లోకనాధం, దూగాన లోకనాధం, జాక కేశవరావు, బల్ల కాంతారావు, తడక మాధవరావు, ఆనింగి గంగరాజు, బాలరాజు, పొందూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

మాతలలో మూడు మండలాల క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌ల ప్రత్యేక సమావేశం

కొత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మాతలలోని కలమట క్యాంప్ కార్యాలయంలో ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జ్‌లతో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమంలో పాల్గొంటున్న తరుణంలో పాతపట్నం నియోజకవర్గ పరిధిలో కూడా నవంబర్ 1వ తేదీ ఉంచి డిసెంబర్ 15వ తేదీ వరకు 45 రోజులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటన చేసి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ మరియు రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయాలని కలమట దిశా నిర్దేశం చేశారు. అక్టోబర్ 27వ తేదీన విడుదల కానున్న ఓటర్ లిస్టులను ప్రతి ఒక్క బూత్ ఇన్‌చార్జ్ సమగ్రంగా పరిశీలించి లిస్టులలో చేర్పులు, మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగించే ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అలాగే ఈ నెల 28వ తేదీన నియోజకవర్గస్థాయిలో చేయనున్న తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గస్థాయి నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యేలా ప్రతి ఒక్కరికీ సమాచారం అందించాలని కలమట సూచించారు. కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పలువురు ముఖ్య నాయకులు, నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా బహిరంగ సభ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వైఎస్సార్ సీపీ బహిరంగ సభ నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్రకు ఉత్తరాంధ్ర మంత్రులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, సామాజిక పదవుల సమన్యాయం వంటి అంశాలను ప్రజలకు వివరించడమే ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాట్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బస్సుయాత్ర పరిశీలకులు ఎంఎల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, దువ్వాడ శ్రీనివాస్, ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, నవరత్నాలు వైస్‌చైర్మన్ నారాయణమూర్తి, సీడాప్ చైర్మన్ సాది శ్యాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, నియోజకవర్గ పరిశీలకులు, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, డాక్టర్ ఉలాల కోదండరాం, తడక జోగారావు, నిమ్మన దాసు, కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ బల్లెడ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

విజయదశమి సందర్భంగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు కూచిపూడి, జానపద గీతాలు, అయ్యప్పస్వామి గీతాలు, ఒరియా, సంబల్‌పురి నృత్యాలు తదితర పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం హారతులు అందించారు. డాన్స్ మాస్టర్ తులసీ పట్నాయక్ ఆధ్వర్యంలో 30 మంది చిన్నారులు నృత్యాలు చేశారు. అకాడమీ చైర్మన్ వెంకటేశ్వరపట్నాయక్ తదితరులను కమిటీ సభ్యులు సన్మానించారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా వైకుంఠరావు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌కు ఎట్టకేలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా దుంపల వైకుంఠరావును నియమించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన గెద్దాడ శివప్రసాద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ అశోక్‌కుమార్, మోహనరావు, గుణవతి, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

సాధికారిక బస్సుయాత్ర విజయవంతం చేయండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ సామాజిక న్యాయ సాధికారిక బస్సుయాత్ర విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్ కోరారు. ఈదుపురం, ధర్మపురం, తులసిగాంలలో సన్నాహక సభలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ నర్తు వరప్రసాద్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, తులసీరాం, బాలరాజు, వలసయ్య, తదితరులు పాల్గొన్నారు.

జమ్మిచెట్టుకు పూజలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

స్థానిక జగన్నాధస్వామి ఆలయంలో గల జమ్మిచెట్టుకు విజయదశమి సందర్భంగా పూజలు నిర్వహించారు. లక్ష్మిదేవి సన్నిధిలో గల రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి శరన్నవరాత్రి ఉత్సవాలు పూర్తయిన సందర్భంగా జమ్మిచెట్టుకు ప్రదక్షిణలు నిర్వహించి పూజలు నిర్వహించారు. ద్వాపరయుగంలో పాండవులు ఆయుధాలను అజ్ఞాతవాస సమయంలో జమ్మిచెట్టుపై ఉంచి విజయదశమిరోజు పూజలు నిర్వహించారు. ఇదే రోజు పాలపిట్ట దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం. అలాగే స్వేచ్ఛావతి ఆలయంలో నవరాత్రులు ముగిసిన అనంతరం విగ్రహానికి బాహుదానదిలో ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. మహిళాలు పూర్ణకలశాలతో వెళ్లి తిరువీధిలో పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వరి అవతారంలో అమ్మవారు దర్శనం

పాతపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు మంగళవారం విజయదశమి సందర్భంగా శ్రీరాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మూలమంత్ర హోమములు, జయాది హోమములు, ఆవరణ దేవతలకు విశేష హోమములు, లోక సంరక్షణార్థం మహా పూర్ణాహుతి, బలిహరణలు జరిగాయి. సాయంత్రం కలశోద్వాసనము అవభృధ స్నానం, మహదాశీర్వచనము, వేద స్వస్తి, దీక్షా విరమణ, తిరువీధి మహోత్సవంతో ఉత్సవాలు ముగిసాయి.

రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రొంపివలస, రోమదల గ్రామ సచివాలయ రైతు భరోసా కేంద్రాలను పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రైతు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని అందుకు నిదర్శనం గ్రామాల్లో గల సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, గ్రామ సర్పంచ్ ఎం.అప్పలనాయుడు, పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఎఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్, కొండాల అర్జునరావు, ఎం.తాతయ్య, జెఎన్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, ఎంపిటిసి నడిమింటి అర్జునరావు, ఎజిపి గేదెల సూర్యం, సర్పంచ్‌లు పనుకు మోహనరావు, ఇప్పిలి ధనుంజయరావు, కర్రి లక్ష్మీనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, గ్రామస్తులు, రైతులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందివ్వాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై రైతాంగానికి వంశధార కాలువలు మరియు ఎత్తిపోతల పథకాల ద్వారా పంటలకు సాగునీరు అందివ్వాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. సాగునీటి సమస్యపై నందిగాం మండలం నాయకులు ఆయన దృష్టికి తీసుకు రాగా కలెక్టర్‌తో పాటు విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడారు. అలాగే నవంబర్ 1 నుంచి గ్రామపంచాయతీ స్థాయిలో జరగబోవు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం కరపత్రాలు, స్టిక్కర్లు పలువురు నాయకులకు అందజేశారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. కలుసుకున్నవారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, నందిగాం, కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్‌కుమార్, మామిడి రాము, చింతల సింహాచలం, బోయిన సత్యశ్రీనివాస్, కోరాడ పెద్ద గోవిందరావు, చిన్నగోవిందరావు, రాంకుమార్, లక్ష్మణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నరిస్గరావు, తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

కోటబొమ్మాళి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పోరేషన్

26-10Pg10:Layout 1 1/1/02 6:31 AM Page 1

90 పరుగులకే కుప్పకూలిన నెదర్లాండ్స్

309 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం

ప్రపంచకప్ చరిత్రలో ఆసిస్ అతిపెద్ద విజయం నమోదు

ధిల్లీ: ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా భారీ విజయం సాధించింది. నెదర్లాండ్స్‌ను కంగారూల జట్టు 309 పరుగుల తేడాతో ఓడించి ఘనవిజయం సొంతం చేసుకుంది. బుధవారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ప్రపంచకప్ చరిత్రలో పరుగుల పరంగా అతిపెద్దవిజయం నమోదు చేసింది.ఆసీస్ నిర్దేశించిన 400 పరులు లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన డచ్ జట్టు..ఆసీస్ బౌలర్ల దాటికి 21ఓవర్లలో 90పరుగులకే కుప్పకూలి ఘోర ఓటమిని చవిచూసింది. ఓపెనర్ విక్రంజిత్ సింగ్ (25బంతుల్లో 25) టాప్ స్కోరర్ కాగా..మాక్స్ ఔడౌడ్ (6), అకెర్మాన (10), బాస్‌డీ లీడే (4), తేజ నిడమనూరు (14), వాన్‌బీక్ (0), వాన్‌డెర్ మెర్వే (0), ఆర్యన్ దత్ (1), వాన్ మీకెరెన్ (0) వరుసగా పెలివియన్ క్యూ కట్టారు. వికెట్ కీపర్ ఎడ్వర్డ్ (12) నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్‌బౌలర్లలో అడమ్ జంపా 4, మిఎల్ మార్ష్ 2, స్టార్క్, హెజిల్‌వుడ్ ,కమిన్స్ ఒక్కో వికెట్ తీశారు.

లక్ష్య చేధనలో దిగిన నెదర్లాండ్స్‌మొదట నాలుగు ఓవర్లలో నిలకడగానే ఆడింది. విక్రమ్‌జిత్ సింగ్ నిలకడగా బౌండరీలు బాదడంతో నాలుగు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ వేసిన ఐదో ఓవర్‌లో ఐదోబంతిని మాక్స్ ఔడౌడ్ వికెట్ల మీదికి ఆడుకున్నాడు. హేజిల్‌వుడ్ వేసిన తర్వాతి ఓవర్‌లో విక్రమ్‌జిత్ రనౌటయ్యాడు. కొద్దిసేపటికే వరుస ఓవర్లలో అకెర్మాన్, హేజిల్‌వుడ్, డీలీడేను కమిన్స్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపించాడు. సిబ్రాండ్, మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో బౌటయ్యాడు. డిప్ మిడ్‌వికెట్‌లో సిక్సర్ వెళ్లే బంతిని డేవిడ్ వార్నర్ గాల్లోకి ఎగిరి అద్భుతంగా ఒడిసిపట్టాడు. తేజ నిడమనూరు కూడా మార్ష్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. జంపా వేసిన 19వ ఓవర్లో వాన్‌బీక్, వాన్‌డెర్ మార్వ్ వరుస బంతుల్లో అవుటయ్యారు. వాన్‌బిక్ ఇంగ్లిస్‌కు చిక్కగా..మెర్వే వికెట్ల ముందు దొరికిపోయాడు. జంపా తన తర్వాత ఓవర్‌లో ఆర్యన్‌దత్‌ను ఎల్బీడబ్యూలగా ,వాన్ మీకెరెన్‌ను స్టంపౌట్‌గా వెనక్కి పంపడంతో నెదర్లాండ్స్ కథ ముగిసింది.

డేవిడ్ వార్నర్, మ్యాక్స్‌వెల్ సూపర్ ఇన్నింగ్..

తొలుత టాస్‌గెలిచిన ఆసీస్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 300పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (104: 93బంతుల్లో 11ఫోర్లు, 3సిక్సులు)లతో వరుసగా రెండో సెంచరీ చేశాడు. స్టీవ్ స్మిత్ (71), మార్నస్ లబూషేన్ (62), ఆఫ్‌సెంచరీలతో అలరించారు. చివర్లో మ్యాక్స్‌వెల్ (106: 44బంతుల్లో 9ఫోర్లు, 8సిక్సులు)మైదానాన్ని హోరెత్తించాడు. 40బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడంటే అతడి విధ్వంసం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచకప్ చరిత్రలో ఇదే వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. నెదర్లాండ్ బౌలర్లలో వాన్‌బీక్ 4, బాస్‌ఢిలీడే 2, ఆర్యన్‌దత్ ఒక వికెట్ పడగొట్టారు.

గోవాలో నేటి నుంచి జాతీయ క్రీడలు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

గోవా: జాతీయ క్రీడల సంబరం నేటి నుంచి మొదలుకానుంది. గురువారం గోవా రాజధాని పనాజీలో క్రీడలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈజాతీయ క్రీడలు నవంబర్ 9న ముగియనున్నాయి. గోవాలోని మొత్తం 10ప్రాంతాల్లో జరుగుతున్న ఈపోటీల్లో 10వేలమంది క్రీడాకారులు వివిధ క్రీడావిభాగాల్లో పాల్గొననున్నారు. దీంతో గోవాలోని మపుసా, మార్గవ్, పంజిమ్, పోండా, వాస్కో నగరాలు ఈజాతీయ క్రీడల కోసం క్రీడా గ్రామాలుగా మారిపోయాయి. గోవా సిఎం ప్రమోద్ సావంత్ బుధవారం ఈక్రీడా గ్రామాల్లో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా గోవా రాష్ట్రం జాతీయ క్రీడలకు అతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి.

డిజిటల్ చెల్లింపులపై ఇసి నజర్

బ్యాంకుల నుండి రోజువారీ లావాదేవీల సేకరణ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో డబ్బు పంపిణీకి బ్రేక్

హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపధ్యంలో అక్రమ డబ్బును కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని రకాల మార్గాలపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా బ్యాంకు డిజిటల్ పేమెంట్లపై దృష్టిసారించింది. నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమేంట్‌పై పక్కాగా నిఘా పెట్టింది. అలాగే వ్యక్తిగత ఖాతాలతో అన్ని రాజకీయ పార్టీల ఖాతాలపై నజర్ పెట్టింది. బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల సంఘం అనుమానిత ఖాతాలపై కన్నేసి పెట్టింది. అనుమానిత ఖాతాలతో పాటు, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌ను వాడుతూ డబ్బుల పంపిణీకి బ్రేక్ వేస్తోంది. ఒక వైపు రెగ్యులర్ చెకప్‌లతో వందల కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకుంటూనే మరో వైపు డిజిటల్ లావాదేవీలను మానిటరింగ్ చేస్తోంది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ సహకారాన్ని తీసుకుంటోంది. ఇదే సమయంలో ఆయా బ్యాంకులతో ఎన్నికల స:గం వరుస భేటీలు నిర్వహిస్తోంది. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల జాబితాను సేకరిస్తోంది. ఈ జాబితాలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారితో పాటు, ఎన్నికల సంఘానికి ఇప్పటికే బ్యాంకులను ఆదేశించింది. మరోపక్క ఒకే ఖాతా నుండి అత్యధిక లావాదేవీలపై ఎన్నికలక సంఘం ఓ కన్నేసి పెట్టింది. గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటితో ఓటర్లకు డబ్బులు పంపుతున్న విషయమై సీరియస్‌గా దృష్టి సారించింది. ఫోకస్ చేసిన ప్రతీ బ్యాంకులో రోజువారీ విత్ డ్రాల ద్వారా జరిగిన లావాదేవీలు, ఆన్‌లైన్ లావాదేవీలు, నెట్ బ్యాకింగ్ లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ఒక వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా మెయిన్ బ్రాంచ్ నుండి బ్యాంకులకు రోజూ వెళుతున్న డబ్బు వివరాలను కూడా పర్యవేక్షిస్తోంది. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థల లావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం లాంటి డిజిటల్ చెల్లింపులపై నేషనల పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిఘా పెట్టింది.

రిజిస్ట్రేషన్ల ద్వారా ఖజానాకు రూ.7,104 కోట్ల రాబడి

ఆర్థిక శాఖ నివేదిక వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల అమ్మకం ద్వారా ఇప్పటి వరకూ 7,103.80 కోట్ల రూపాయల మేర ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18,500 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఇందులో ఇంత వరకూ 10.66 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగి తద్వారా 38 % మేర 7,103.80 కోట్ల రూపాయలు సమకూరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. నెలల వారీగా చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెల ఏప్రిల్‌లో వ్యవసాయ రిజిస్ట్రేషన్ల ద్వారా 149 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 851 కోట్ల రూపాయలు, మేలో 160.44 కోట్ల రూపాయలు, 963.13 కోట్ల రూపాయలు, జూన్‌లో 162 కోట్ల రూపాయలు, 942.15 కోట్ల రూపాయలు, జూలైలో 145.13 కోట్ల రూపాయలు, 851.58 కోట్లరూపాయలు, అగస్టులో వ్యవసాయాతేర రిజిస్ట్రేషన్ల ద్వారా 966.07 కోట్ల రూపాయలు, సెప్టెంబరులో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా 158 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 958.31కోట్ల రూపాయలు రాబడి వచ్చింది. అలాగే ఈ నెలలో 20వరకూ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లపై 1,009.36 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేష్ణ ద్వారా 6,123.73 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం లభించినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

బుధవారం హైదరాబాద్‌లో హెసిఎ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జగన్మోహన్‌రావు

హెచ్‌సిఎ అంతా ఒకే కుటుంబం

ఒక్కతాటిపై కలిసి పనిచేస్తాం

కొత్త అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

బాధ్యతలు స్వీకరించిన అపెక్స్ కౌన్సిల్ సభ్యులు

హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో హోరాహోరీగా తలపడిన తాము ఇక నుంచి ఒకేకుటుంబంలా పనిచేస్తామని ఆసంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అన్నారు. బుధవారం అధ్యక్షుడితో సహా అపెక్స్ కౌన్సిల్ సభ్యులైన ఉపాధ్యక్షులు దల్జీత్ సింగ్, కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయకార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సురేస్ అగర్వాల్‌లు ఉప్పల్ స్టేడియంలోని వారి ఛాంబర్లలో పదవి బాధ్యతలు స్వీరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన శివలాల్, అర్షద్, జాన్ మనోజ్‌వంటి సీనియర్ల అభిప్రాయాలు తీసుకుని, ప్రతి ఒక్కక్లబ్ సెక్రటరీ ఆలోచనలను తెలుసుకుని సమిష్టిగా క్రికెట్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. యువ క్రికెటర్ల అభ్యున్నతి కోసం 226మంది క్లబ్ సెక్రటరీలు, జిల్లా అనుబంధ సంఘాంతా కలిసి ఒకే కుటుంబంలా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హెచ్‌సిఏలో ఇకవర్గాలు పార్టీలు లేవని, అసోసియేషన్‌ను పూర్వవైభవం తీసుకురావాలనే ఏకైక ఎజెండాతో పనిచేయనున్నామని చెప్పారు. లీజు పద్ధతిలో ఉన్న ఉప్పల్ స్టేడియంను హెచ్‌సిఏ సొంతం చేసుకునేందుకు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్నారు.

అనంతరం కార్యదర్శి దేవరాజ్ మాట్లాడుతూ తమ అధ్యక్షుడు చెప్పినట్లు అంతా ఒకేతాటిపై కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గెలిచిన సభ్యులందరికీ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వాహణలో విశేష అనుభవం ఉందని, కచ్చితంగా ఒక మార్పు తీసుకువస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు హెచ్‌సిఏ కన్లబ్ సెక్రటరీలు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

వాణిజ్యం

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 25: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే అమ్మకాల ఒత్తిడితో ఊగిసలాటలో చలించాయి. మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను చేరుకున్నాయి. ఆక్కడి నుంచి ఏమాత్రం తేరుకోలేకపోయాయి. ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతల వల్ల పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితుల కారణంగానే సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 522.82 పాయింట్లు క్షీణించి 64,049.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 159.60 పాయింట్లు క్షీణించి 19,122.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18 వద్ద నిలిచింది. టాటా స్టీల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి, నెస్లే ఇండియా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఇటీవల వెలువడ్డ ఐటిసి లిమిటెడ్ త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశ పర్చాయి. దీంతో గత మూడు సెషన్లలో కంపెనీ షేరు ఐదు శాతానికిపైగా క్షీణించి యేడాది కనిష్టానికి చేరింది. బుధవారం కంపెనీ షేరు 0.83 శాతం నష్టపోయి రూ.432 వద్ద నిలిచింది. చెన్నై ప్రాజెక్ట్‌కు తమిళనాడు ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వండర్‌లా హాలిడేస్ షేరు విలువ 5.91 శాతం పెరిగి రూ.855 వద్ద నిలిచింది. వెల్‌స్పన్ ఇండియా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఆదాయం 18.71 శాతం పెరిగి రూ.2,509 కోట్లకు చేరింది. ఎబిటా 178.55 శాతం పెరిగి రూ.358 కోట్లుగా నమోదైంది. ఇంట్రాడేలో 6శాతం మేర నష్టపోయిన షేరు ఫలితాల ప్రకటన తర్వాత కొంత పుంజుకున్నాయి. చివరికి 9.82 శాతం పెరిగి 140.40 రూపాయల వద్ద నిలిచింది.

వాషింగ్టన్, అక్టోబరు 25: తమ ముందస్తు అనుమతి లేకుండా చైనాకు అడ్వాన్స్‌డ్ కృత్రిమ మేధ ఎలక్ట్రానిక్ చిప్‌లను సరఫరా చేయడం వెంటనే నిలిపివేయాలని ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియాను అమెరికా ప్రభుత్వం ఆదేశించింది. గతంలో దీనికి కొంత గడువు ఇచ్చినప్పటికీ, దాన్ని వెంటనే అమలు చేయాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. చైనాతో పాటు రష్యా, ఇరాన్ సహా మొత్తం 40 దేశాలకు ఎఐ చిప్‌లను ఎగుమతి చేయొద్దని అమెరికా అక్టోబరు 17న ఎన్విడియాను ఆదేశించింది. ఈ ప్రభుత్వం ఆంక్షల వల్ల తమ కంపెనీ ఆదాయంపై స్వల్పకాలంలో పెద్ద ప్రభావమేమీ ఉండబోదని ఎన్విడియా వెల్లడించింది. 2022 అక్టోబర్‌లోనే ఏఐ చిప్‌ల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో చైనాకు మాత్రమే ప్రత్యేకమైన ఏ800, హెచ్800ను తయారు చేసి విక్రయిస్తోంది. తాజాగా వీటిని కూడా ఎగుమతి చేయడం నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఆంక్షల వల్ల చైనా కంపెనీలు ఎన్‌విడియా ఎ800, హెచ్800 చిప్‌లకు ప్రత్యామ్నాయంగా ఎన్‌విడియా ఎల్40ఎస్ చిప్‌ను అభివృద్ధి చేశాయి. వీటితో పాటు జనరేటివ్ ఏఐలో ఉపయోగించే ఎల్4ఎస్ సెమికండక్టర్ల సరఫరాకు కూడా ఆపేయాల్సి ఉంటుంది. మరికొన్ని ప్రముఖ చిప్ తయారీ సంస్థలు ఎఎండి, ఇంటెల్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈకంపెనీలకు కూడా ప్రభుత్వం నుంచి ఆదేశాలుఅందాయా, లేదా అనేది ఇంకా తెలియరాలేదు.



చైనాకు ఎఐ చిప్‌లు ఇవ్వొద్దు: యుఎస్ ఆదేశం

ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్లకు అలర్ట్..

ముంబై, అక్టోబరు 25: దేశీయ ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ గత వారం తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ క్రమంలో ఈక్విటీ పెట్టుబడిదారులకు డివిడెండ్ గురించి ప్రకటన చేసింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న రెండవ అతిపెద్ద ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ ఒకే షేరుపై రూ.18 మధ్యంతర డివిడెండ్ ప్రకటించిన విషయం విదితమే. అయితే దీనిని పొందాలనుకునే వారు ముందుగా తెలుసుకోవాల్సింది ఎక్స్ డివిడెండ్ తేదీ గురించే. అక్టోబరు 25, 2023 ఇన్ఫోసిస్ షేర్లకు ఎక్స్ డివిడెండ్ తేదీగా కంపెనీ ప్రకటించింది. అంటే కంపెనీ బుక్ ప్రకారం బుధవారం షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులకు మాత్రమే డివిడెండ్ చెల్లించబడుతుందని గమనించాలి. అంటే కంపెనీ పుస్తకాల్లో బుధవారం షేర్లను కలిగి ఉంటేనే నవంబరు 11న కంపెనీ చెల్లించే డివిడెండ్ పొందడానికి అర్హత ఉంటుంది. దీనికి ముందు ఏప్రిల్ మాసంలో షేర్ హోల్డర్లకు కంపెనీ రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందించింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తంగా ఒక్కో షేరుపై రూ.34 డివిడెండ్ రూపంలో చెల్లించింది. దీని కోసం కంపెనీ రూ.6,844.20 కోట్లను చెల్లించింది. బుధవారం ఇన్ఫోసిస్ షేరు ఎన్ఎస్ఇలో 2.76 శాతం పడిపోయిన రూ.1,369.80 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఐటి పరిశ్రమ తమ వ్యాపారంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీంతో కంపెనీ ఈ నెల ప్రారంభంలో 2024 కోసం తన ఆదాయ మార్గదర్శకత్వాన్ని తగ్గించుకుంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అత్యధికంగా 7.7 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ ఆదాయాల మార్జిన్లు మెరుగుపడుతున్నట్లు కూడా ప్రకటించింది.

మార్కెట్లోకి బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ

న్యూఢిల్లీ, అక్టోబరు 25: రూ.840 కోట్ల సమీకరణ లక్ష్యంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. ఆసక్తిగల ఇన్వెస్టర్లు అక్టోబరు 27 వరకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఈ కంపెనీ ఔషధ తయారీ సంస్థలు ఉపయోగించే వివిధ రకాల పదార్థలను ఉత్పత్తి చేస్తుంటుంది. ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.329-346గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపిఒలో కంపెనీ ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.42 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. యాంకర్ ఇన్వెస్టర్లకు అక్టోబరు 23నుంచే షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ప్రారంభమైంది. వారి నుంచి ఇప్పటికే రూ.252 కోట్లు సమీకరించింది. ఐపిఒ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో వచ్చే నిధులు కంపెనీకి చెందబోవు. ఇన్వెస్టర్లు కనీసం 43 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద ఒక్కో ఇన్వెస్టర్ రూ.14,878 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ గత ఐదు దశాబ్దాల 100కుపైగా ఉత్పత్తులను రూపొందించింది. వీటిలో 40 ఉత్పత్తులను కమర్షలైజ్ చేసింది. 2023 జూన్ 30 నాటికి మహారాష్ట్రలో కంపెనీకి మూడు తయారీ కేంద్రాలున్నాయి. మరో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ ఫెసిలిటీని లీజ్ కింద నడుపుతోంది. 2021-22లో కంపెనీ ఆదాయంలో 76 శాతం ఐరోపా నుంచి 17.14శాతం భారత్, 4.18 శాతం అమెరికా నుంచి వచ్చింది. కోటక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెపి మోర్గాన్ ఇండియా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ సూచీల్లో లిస్ట్ కానున్నాయి.

ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలకు జిఎస్‌టి నోటీసులు!

న్యూఢిల్లీ, అక్టోబరు 25: పన్ను ఎగవేతలకు పాల్పడిన ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు జిఎస్‌టి అధికారులు రూ.లక్షకోట్ల విలువైన షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఓసీనియర్ అధికారిద్రువీకరించారు. ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి చట్టం ప్రకారం, అక్టోబరు 1 నుంచి విదేశీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు భారతదేశంలో నమోదు చేసుకోవడం తప్పనిసరి. అయితే అప్పటి నుంచి ఎలాంటి సంస్థలు రిజిస్టర్ అవ్వలేదని సమాచారం. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా పెట్టే బెట్టింగ్‌ల పూర్తి విలువపై 28శాతం జిఎస్‌టి చెల్లించాలని ఆగస్టులోసవరించారు. కానీ ఇప్పటివరకు పన్ను చెల్లించని గేమింగ్ సంస్థలపై ప్రభుత్వంచర్యలు తీసుకుంటుంది. పన్ను చెల్లించని కంపెనీలపై ఇప్పటి వరకు సుమారు రూ.లక్ష కోట్ల విలువైన నోటీసులు పంపింది. ఆన్‌లైన్ గేమ్‌లు, గుర్రపు పందేలు, క్యాసినోలు ఆడేందుకు డిపాజిట్‌చేసిన మొత్తంనిధులపై 28శాతం జిఎస్‌టి విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి దేశంలోని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మొబైల్ ప్రీమియర్ లీగ్ వంటి కొన్ని సంస్థలు ఉద్యోగులను కూడా వదులుకోవడానికి దారితీసింది. జిఎస్‌టి స్లాబ్‌ను తగ్గించాలని, ఇది విదేశీఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని కోల్పోతుందని గేమింగ్‌సంస్థలు ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించడానికి ప్రభుత్వం అధిక పన్నులతో ముందుకు సాగుతోంది.

భారత్‌లోకి 2వేల కిలోల బంగారం స్మగ్లింగ్

న్యూఢిల్లీ, అక్టోబరు 25: ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించిన దాదాపు 2వేలకిలోల బంగారాన్ని పట్టుకున్నట్లు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి)' వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన ఇది 423 శాతం పెరిగినట్లు పేర్కొంది. క్రితం ఆర్థిక సంవత్సరం మొత్తంలో 3,800 కిలోల అక్రమ బంగారం పట్టుబడ్డట్లు సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. అత్యధికంగా మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి భారత్‌లోకి బంగారాన్ని దుండగులు స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. బంగారం స్మగ్లింగ్ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని సంజయ్ కుమార్ తెలిపారు.

కేవలంకస్టమ్స్ సుంకం అధికంగా ఉండడం వల్లే కాదని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లోని ధరలను బట్టి కూడా స్మగ్లింగ్ పెరుగుతుంటుందని తెలిపారు. విమానయానం, సరిహద్దులు ఇలా ఏ మార్గం నుంచి అక్రమబంగారం వచ్చినా అడ్డు కునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 'డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్' 2021-22నివేదిక ప్రకారం భారత్‌లో భారీ గిరాకీతో పాటు అధిక దిగుమతి సుంకం బంగారం స్మగ్లింగ్‌కు దారి తీసింది. బంగారంపై 12.5శాతం కస్టమ్స్ డ్యూటీతో పాటు 2.5శాతం ఎఐడిసి, మూడు శాతం ఐజిఎస్‌టి వర్తిస్తోంది. మొత్తం 18.45 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. భారత్ బంగారం అవసరాల్లో అత్యధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూరుతోంది.

అరవింద్ అండ్ కంపెనీ లిస్టింగ్ ర్యాలీ

ముంబై, అక్టోబరు 25: ఈ వారం మార్కెట్లోకి వచ్చిన ఐపిఒ మార్కెట్లు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ఊహించని పనితీరుతో లాభాలను తెచ్చిపెట్టింది. మొదటి రోజే ఇన్వెస్టర్లను సంతోషంలో ముంచేసింది. అరవింద్ అండ్ కంపెనీ షిప్పింగ్ ఏజెన్సీస్ లిమిటెడ్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ షేర్లు స్టాక్ ఎక్ఛేంజీలో దాదాపు 78 శాతం ప్రీమియం రేటు అయిన రూ.80 వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ వాస్తవానికి ఐపిఒలో షేర్లను ఒక్కోటి రూ.45 రేటుకు విక్రయించింది. ఈ ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు తొలిరోజే షేరుకూ రూ.35 చొప్పున లాభాన్ని పొందారు. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో స్టాక్ జాబితా చేయబడింది. ఈ ఐపిఒ మార్కెట్లో ప్రారంభమైనప్పటి నుంచి పెట్టుబడిదారుల నుంచి మంచిస్పందనను పొందింది. ఈ క్రమంలో ఐపిఒ 385సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ రిటైల్ కోటా 321.97 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఇతర కేటగిరీల్లో సబ్‌స్క్రిప్షన్ 436.05 రెట్లుగా నమోదైంది. ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73శాతానికి తగ్గింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.14.74 కోట్లను సమీకరించింది. దీని క